

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI




గురువారం | 27-3-2025 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 341 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, ఫాల్గుణమాసం, బహుళపక్షం, తిథి: త్రయోదశి రా.11.04 తదుపరి చతుర్దశి, నక్షత్రం: శతభిషం రా.12.34 తదుపరి పూర్వాభాద్ర, వర్జ్యం: ఉ.9.07-10.35, తె.6.19 మొదలు, అమృతఘడియలు: సా.5.56-7.25, దుర్ముహూర్తం: ఉ.10.19-11.07, మ.3.10-3.58, రాహుకాలం: మ. 1.30-3.00, సూర్యోదయం: 6.17, సూర్యాస్తమయం: 6.23 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru







బి న్యూ
MOBILES & ELECTRONICS STORE

ట్రెండ్ సెట్ పక్కన, MG రోడ్, విజయవాడ. | రామ మందిరం ఎదురుగా, ఏలూరు రోడ్, విజయవాడ.
మసీద్ స్ట్రీట్, ఏలూరు రోడ్, విజయవాడ. | పార్క్ రోడ్డు, మార్కెట్ సెంటర్ దగ్గర, గుడివాడ.
రవి స్వీట్స్ & బేకరీ పక్కన, జంట హోల్ సెంటర్, మెయిన్ రోడ్, తిరువూరు.

HELPLINE NO:
040 48491111
www.bnewmobiles.com

బ్యాంకు ఖాతాలకు
ఇక నలుగురు నామినీలు

న్యూఢిల్లీ: బ్యాంకు ఖాతాదారులకు ప్రభుత్వం శుభ వార్త చెప్పింది. ఖాతాదారులు ఇక తమ ఖాతాలకు నలుగురు వరకు నామినీలుగా నామినేట్ చేయవచ్చు. దీనికి సంబంధించి బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లుకు రాజ్యసభ బుధవారం మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. లోక్‌సభ గత ఏడాది డిసెంబరులోనే ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేసింది. ఒక వ్యక్తి బ్యాంకులో ఉంచుకునేందుకు అనుమతించే 'చెప్పుకోదగ్గ మొత్తం' నిర్వచనాన్నీ ఈ బిల్లు ప్రస్తుత రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్లకు పెంచింది.

ఏడు రోజుల లాభాలకు బ్రేక్

» సెన్సెక్స్ 729 పాయింట్ల నష్టం

ముంబై: గత వారం రోజులుగా స్టాక్ మార్కెట్‌లో కొనసాగుతున్న రిలీఫ్ ర్యాలీకి బుధవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ 728.69 పాయింట్ల నష్టంతో 77,288.50 వద్ద ముగియగా నిఫ్టీ 181.80 పాయింట్ల నష్టంతో 23,486.85 వద్ద ముగిశాయి. దీంతో సెన్సెక్స్‌లోని 30 కంపెనీల షేర్లలో 25 కంపెనీల షేర్లు నష్టాలతో క్లోజయ్యాయి. ఉదయం స్వల్ప లాభాలతోనే ప్రారంభమైనా ఐటీ, బ్యాంకింగ్, ఫార్మా కంపెనీల షేర్లలో లాభాల స్వీకరణ అమ్మకాలు బుధవారం సూచీలను కుంగదీశాయి. గురువారం ముగిసే డెరివేటివ్ కాంట్రాక్టుల సెటిల్‌మెంట్, ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి వచ్చే డోనాల్డ్ ట్రంప్ సుంకాల భయాలు కూడా మార్కెట్‌ను వెంటాడాయి. అమ్మకాల ఒత్తిడి ఇలానే కొనసాగితే గురువారం నిఫ్టీకి 23,300 పాయింట్లు కీలక మద్దతు స్థాయి అవుతుందని భావిస్తున్నారు.

2,000 నగరాల్లో ఐపీటీవీ సేవలు

» ఎయిర్‌టెల్

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 2,000 నగరాల్లో ఇంటర్నెట్ ప్రొటోకాల్ టీవీ (ఐపీటీవీ) సేవలు ప్రారంభించినట్టు ఎయిర్‌టెల్ ప్రకటించింది. దీంతో ఖాతాదారులు ఇక సింగిల్ ప్లాన్‌తో హైస్పీడ్ ఇంటర్నెట్, 350కి పైగా టీవీ ఛానల్స్, వైఫై, అమెజాన్ ప్రైమ్, ఆహా, నెట్‌ఫ్లిక్స్ వంటి ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ కూడా పొందవచ్చు. రూ.699 కనీస సబ్‌స్క్రిప్షన్‌తో ఎయిర్‌టెల్ ఈ ఐపీటీవీ సేవలు అందిస్తోంది. ఎయిర్‌టెల్ థ్యాంక్స్ యాప్ ద్వారా ఈ సేవలు బుక్ చేసుకుంటే నెల రోజుల పాటు ఉచితంగానే ఈ సేవలను ఆస్వాదించవచ్చని తెలిపింది. ప్రస్తుతం ఢిల్లీ, రాజస్థాన్, ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రం ఈ సేవలు లభించవు. ఈ ప్రాంతాల్లో కూడా వచ్చే కొద్ది వారాల్లోనే తమ సేవలు ప్రారంభమవుతాయని తెలిపింది. దీంతో కేబుల్ టీవీ, డీటీహెచ్ కంపెనీలకు దెబ్బతగిలే అవకాశం ఉందని భావిస్తున్నారు. జియో కూడా త్వరలో ఇదే బాట పడుతుందని సమాచారం.

భారత్‌కు కుబేరులు బై బై!

22% మంది వలస యోచన
కోటక్ ప్రైవేట్-ఈవై సర్వే నివేదిక



ముంబై: భారత కుబేరుల్లో కనీసం 22 శాతం మంది దేశం వీడాలనుకుంటున్నారట. అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), ఆస్ట్రేలియా, కెనడా దేశాల్లో స్థిరపడాలనుకుంటున్నారు. గోల్డెన్ వీసా స్కీమ్ ఆఫర్ చేస్తున్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు (యూఏఈ) వలస పోయేందుకు కూడా మొగ్గు చూపుతున్నారు. దేశీయంగా జీవన స్థితిగతులు అంత అనుకూలంగా లేకపోవడంతో పాటు ఇతర దేశాల్లో మెరుగైన జీవన ప్రమాణాలు, సులభతర వ్యాపార వాతావరణం వంటి అంశాలు ఇందుకు ప్రధాన కారణమని ప్రముఖ వెల్త్ మేనేజ్‌మెంట్ సేవల కంపెనీ కోటక్ ప్రైవేట్.. అంతర్జాతీయ కన్సల్టింగ్ సేవల కంపెనీ 'ఈవై'తో కలిసి చేపట్టిన సర్వేలో వెల్లడైంది. 150 మంది అత్యంత సంపన్నుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం.. ఏటా 25 లక్షల మంది భారతీయులు ఇతర దేశాలకు వలసపోతున్నారని ఆ నివేదికలో తెలిపారు. సర్వే ఇతర ప్రధానాంశాలు...

- ప్రతి ఐదుగురు అల్ట్రా హై నెట్‌వర్త్ ఇండివిజువల్స్‌లో (యూహెచ్ఎన్ఐ) ఒకరు దేశం వీడే ఆలోచనలో ఉన్నారు. అయితే, భారత పౌరసత్వం కొనసాగిస్తూనే తమకు నచ్చిన దేశంలో ఉండిపోవాలనుకుంటున్నారు.
- మెరుగైన జీవన, విద్యా ప్రమాణాలు, ఆరోగ్య సేవల కారణంగా మన శ్రీమంతులు ఇతర దేశాల వైపు ఆకర్షితులవుతున్నారు. సాఫీగా వ్యాపారం చేసుకోగలిగే వాతావరణం మరో ప్రధాన కారణమని సర్వేలో పాల్గొన్న మూడింట రెండొంతుల మంది తెలిపారు.
- తమ వలస నిర్ణయాన్ని భవిష్యత్‌పై పెట్టుబడిగా వారు భావిస్తున్నారు. తమ పిల్లలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న కారణంగానూ వారు వలస పోవాలనుకుంటున్నారు.
- పారిశ్రామికవేత్తలు, వారసత్వంగా సంపద లభించిన వారితో పోలిస్తే వృత్తి నిపుణులు ఇతర దేశాల్లో స్థిరపడేందుకు అధికంగా మొగ్గు చూపుతున్నారు. వయసు పరంగా చూస్తే, 36-40 ఏళ్ల వారితోపాటు 61 ఏళ్లకు పైబడిన శ్రీమంతులు ఇందుకు అధిక ఆసక్తి కనబరిచారు.
- శ్రీమంతుల వలసలను మూలధన తరలింపుగా చూడవద్దని కోటక్ మహీంద్రా బ్యాంక్ ప్రెసిడెంట్ గౌతమి గవాంకర్ అన్నారు. దేశంలోనే నివసిస్తున్న భారత పౌరులు ఏటా 2.50 లక్షల డాలర్ల (రూ.2.15 కోట్లు) వరకే బయటి దేశాలకు తరలించగలరు. ప్రవాస భారతీయులు మాత్రం గరిష్ఠంగా 10 లక్షల డాలర్లు (రూ.8.57 కోట్లు) వరకు తీసుకెళ్లవచ్చున్నారు.

నిస్సాన్ నుంచి 2 కొత్త కార్లు

వచ్చే ఆర్థిక సంవత్సరంలో మార్కెట్లోకి



గురుగ్రామ్: జపాన్ కార్ల కంపెనీ నిస్సాన్.. భారత మార్కెట్లోకి 2 కొత్త కార్లను ప్రవేశపెట్టబోతోంది. అందులో 7 సీట్ల సామర్థ్యంతో కూడిన బీ-ఎంపీవీని (మల్టీ పర్పస్ వెహికిల్) కొత్త ఆర్థిక సంవత్సరం (2025-26) తొలినాళ్లలో అందుబాటులోకి తేనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఆ తర్వాత 5 సీట్ల సామర్థ్యంతో కూడిన కాంపాక్ట్ ఎస్‌యూవీని విడుదల చేస్తామని పేర్కొంది. దేశీయ మార్కెట్లో విడుదల చేయనున్న ఈ రెండు కొత్త కార్లను కంపెనీ జపాన్‌లోని యోకోహామాలో ఈ మధ్యనే నిర్వహించిన గ్లోబల్ ప్రొడక్ట్ షోకాజ్ ఈవెంట్‌లో ప్రదర్శించింది. నిస్సాన్ ప్రస్తుతం మాగ్నైట్, ఎక్స్-ట్రయల్ మోడళ్లను మన మార్కెట్లో విక్రయిస్తోంది.

కియా ఈవీ6 సరికొత్తగా..
ధర రూ. 65.9 లక్షలు



న్యూఢిల్లీ: కియా ఇండియా సరికొత్త హంగులతో కూడిన ఈవీ6 ఆధునిక వెర్షన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధర రూ.65.9 లక్షలు. 27 అత్యాధునిక భద్రత, 5 కొత్త అటానమస్ ఫీచర్లతో మరింత ఆధునీకరించిన అడాస్ 2.0 ప్యాకేజ్‌తో ఈ కారు అందుబాటులోకి వచ్చింది. పూర్తి చార్జింగ్‌తో 663 కి.మీ వరకు ప్రయాణించగలిగేందుకు 84 కిలోవాట్ బ్యాటరీని కంపెనీ ఆఫర్ ఆఫర్ చేస్తోంది. కారు ఎక్స్‌టీరియర్, ఇంటీరియర్ డిజైన్‌ను మరింత ఆకర్షణీయంగా మలచడంతో పాటు ఆధునిక, స్మార్ట్ ఫీచర్లను జోడించినట్లు కంపెనీ వెల్లడించింది.

'జేఏఎల్'పై అదానీ గ్రూప్ ఆసక్తి

న్యూఢిల్లీ: అదానీ గ్రూప్ మరో కొనుగోలుకు సిద్ధమవుతోంది. దివాలా ప్రక్రియలో ఉన్న జైపీ గ్రూప్ కంపెనీ జైప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్ (జేఏఎల్) కొనుగోలు కోసం ఆసక్తి వ్యక్తీకరణ బిడ్ సమర్పించింది. అయితే అదానీ గ్రూప్ ఎంత మొత్తానికి ఈ బిడ్ సమర్పించిందీ వెల్లడి కాలేదు. జేఏఎల్ కంపెనీకి సిమెంట్, విద్యుత్, హోటల్స్, నిర్మాణ, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఉన్నాయి. జేఏఎల్ కొనుగోలు ఈ రంగాల్లో పట్టు మరింత పెంచుకునేందుకు ఉపయోగపడుతుందని అదానీ గ్రూపు భావిస్తోంది. తమ రుణాలు చెల్లించలేక పోవడంతో రుణదాతలు జేఏఎల్‌పై గత ఏడాది జూన్‌లో ఎన్‌సీఎల్‌టీ, అలహాబాద్ బెంచ్‌లో దివాలా పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 20 నాటికి జేఏఎల్ రుణదాతలకు దాదాపు రూ.55,493 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది.

ఖర్ఖోడాలో మారుతి మూడో ప్లాంట్

రూ.7,410 కోట్ల పెట్టుబడికి బోర్డు ఆమోదం

న్యూఢిల్లీ: హర్యానాలోని ఖర్ఖోడాలో మారుతి సుజుకీ మూడో ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఏడాదికి 2.5 లక్షల కార్ల తయారీ సామర్థ్యం గల ఈ ప్లాంట్‌పై రూ.7410 కోట్ల పెట్టుబడికి కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపినట్టు రెగ్యులేటరీ సంస్థలకు పంపిన సందేశంలో తెలియచేసింది. 2.5 లక్షల ఉత్పత్తి సామర్థ్యం గల మరో ప్లాంట్ ఇప్పటికే నిర్మాణంలో ఉన్నట్టు తెలిపింది. ఖర్ఖోడా ప్లాంట్ ఏర్పాటుతో కంపెనీ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 7.5 లక్షలకు చేరుతుంది. 2029 నాటికి ఈ సామర్థ్యం సాధించగలుగుతామని కంపెనీ వెల్లడించింది. అంతర్గత సమీకరణల ద్వారానే ఈ పెట్టుబడులు సమకూర్చుకుంటామని కంపెనీ తెలిపింది. ఎగుమతి మార్కెట్ సహా దేశీయ డిమాండును తీర్చడానికి ఈ ప్లాంట్ దోహదపడుతుందని పేర్కొంది.

టేక్ మి 2 స్పేస్‌తో హైలెనర్ ఎంఓయూ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ హై లెనర్ టెక్నాలజీస్ అంతరిక్ష టెక్నాలజీలో అగ్రగామి అయిన టేక్ మి2స్పేస్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంలో అంతరిక్ష ప్రయోగాలకు అవసరం అయిన లెనర్ టెక్నాలజీతో పని చేసే కంప్యూట్ మాడ్యూల్స్ అభివృద్ధి చేసి, పరీక్షిస్తారు. ఇందుకు అనుగుణంగా హైలెనర్‌కు చెందిన లెనర్ ఆధారిత థర్మో ఎలక్ట్రిక్ జెనరేటర్‌ను పరీక్షించేందుకు అవసరం అయిన ఉపగ్రహ వ్యవస్థలను టేక్ మి2స్పేస్ తయారుచేస్తుందని ఆ కంపెనీలు ఒక ప్రకటనలో తెలిపాయి.

2025-26లో ఎంపీసీ షెడ్యూల్ ఇదే

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్న 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్య విధాన కమిటీ ద్వైమాసిక సమావేశాల షెడ్యూల్‌ను ప్రకటించింది. దీని ప్రకారం తదుపరి ఎంపీసీ సమావేశం ఏప్రిల్ 7-9 తేదీల మధ్యన జరుగనుంది. సమావేశాల షెడ్యూల్ ఇలా ఉంది...

సమావేశాలు	తేదీలు
తొలి సమావేశం	ఏప్రిల్ 7-9
రెండో సమావేశం	జూన్ 4-6
మూడో సమావేశం	ఆగస్టు 5-7
నాలుగో సమావేశం	సెప్టెంబరు 29-అక్టోబరు 1
ఐదో సమావేశం	డిసెంబరు 3-5
ఆరో సమావేశం	2026 ఫిబ్రవరి 4-6



(సమావేశాల ముగింపు రోజున ఆర్‌బీఐ గవర్నర్ ద్రవ్య విధానంపై ఎంపీసీ నిర్ణయాలు ప్రకటిస్తారు)

తెలుగు రాష్ట్రాల్లో 20 కొత్త శాఖలు

» 2025-26లో రూ.4,000 కోట్ల రుణాలు
» ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్

IIFL FINANCE

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రముఖ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ తెలుగు రాష్ట్రాల్లో తన వ్యాపారాన్ని మరింత విస్తరిస్తోంది. ఇందులో భాగంగా వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) తెలంగాణలో 10, ఆంధ్ర ప్రదేశ్‌లో 10 కొత్త శాఖలు ఏర్పాటు చేయనుంది. ఈ శాఖలన్నీ రెండు రాష్ట్రాల్లోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనే ఏర్పాటు చేస్తామని కంపెనీ జోనల్ సేల్స్ హెడ్ రేకపల్లి శ్రీనివాస్ చెప్పారు. కంపెనీకి ఇప్పటికే తెలంగాణలో 42, ఆంధ్ర ప్రదేశ్‌లో 50 శాఖలున్నాయి. వర్తమాన ఆర్థిక సంవత్సరం రెండు రాష్ట్రాల్లోని శాఖల ద్వారా స్థిరాస్తి రంగానికి గృహ, మార్టిగేజ్, ప్రాజెక్టు రుణాల రూపంలో రూ.2,400 కోట్లు మంజూరు చేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం ఈ మొత్తాన్ని రూ.4,000 కోట్లకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు శ్రీనివాస్ చెప్పారు. రుణ దరఖాస్తులను పూర్తిగా డిజిటల్ పద్ధతిలో ప్రాసెస్ చేసి అర్హులైన వారికి అర గంటలోనే సూత్రప్రాయ ఆమోదం తెలపడం తమ సంస్థ ప్రత్యేకత అన్నారు. రుణాల విడుదల కూడా వారం రోజుల్లోనే పూర్తవుతుందన్నారు. దరఖాస్తుదారుల పరపతి స్కోరును బట్టి తమ రుణాలపై 8.25-13 శాతం వడ్డీరేటు ఉంటుందని శ్రీనివాస్ చెప్పారు.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



27వ తేదీ			
హైదరాబాద్	405	విజయవాడ	415
వరంగల్	407	గోదావరి	407
చిత్తూరు	470	విశాఖపట్నం	410
		డజను గుడ్లు రూ. 60	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	104	విజయవాడ	110
వరంగల్	104	గుంటూరు	113
కరీంనగర్	104	ఒంగోలు	113
మహబూబ్‌నగర్	104	చిత్తూరు	95
కర్నూలు	104	నెల్లూరు	100
విశాఖపట్నం	99	అనంతపురం	100
గోదావరి	110		

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)



	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	89,400 ▲	81,950 ▲	1,11,000 ▲
విజయవాడ	90,500 ▲	85,000 ▲	1,00,200 ▲
విశాఖపట్నం	88,200 ▲	80,850 ▲	1,02,000 ▲
రాజమండ్రి	89,400 ▲	81,950 ▲	1,01,500 ▲
ప్రొద్దుటూరు	89,950 ▲	83,290 ▲	1,00,500 ▲
ముంబై	87,790 ▲	80,420 ▲	98,790 ▲

ఐపీఎల్‌లో నేడు	వేదిక హైదరాబాద్
హైదరాబాద్ x లఖ్‌నవూ	రా.7.30

స్పోర్ట్స్

క్వింటన్.. మెరిసెన్!



కోల్‌కతా బోణీ
8 వికెట్లతో రాజస్థాన్ చిత్తు

గువాహటి: క్లిష్టమైన వికెట్‌పై క్వింటన్ డికాక్ (61 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 97 నాటౌట్) సత్తాచాటడంతో.. డిఫెండింగ్ చాంప్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ఖాతా తెరిచింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా 8 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. తొలుత రాజస్థాన్ 20 ఓవర్లలో 151/9 స్కోరు చేసింది. ధ్రువ్ జురెల్ (33), యశస్వీ జైస్వాల్ (29), రియాన్ పరాగ్ (25) టాప్ స్కోరర్లు. వరుణ్ చక్రవర్తి, మొయిన్ అలీ, హర్షిత్ రాణా, వైభవ్ అరోరా తలో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం ఛేదనలో కోల్‌కతా 17.3 ఓవర్లలో 2 వికెట్లకు 153 పరుగులు చేసి గెలిచింది. అంగ్‌క్రిష్ రఘువంశీ (22 నాటౌట్) రాణించాడు. డికాక్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

సునాయాసంగా..

ఓపెనర్ డికాక్ తుదికంటా క్రీజులో నిలవడంతో.. మ్యాచ్ పూర్తిగా ఏకపక్షమైంది. రఘువంశీతో కలసి డికాక్ మూడో వికెట్‌కు 83 పరుగులు అజేయ భాగస్వామ్యం నెలకొల్పడంతో.. మరో 15 బంతులు మిగిలుండగానే నైట్‌రైడర్స్ గెలుపు గీత దాటింది. ఛేదనలో డికాక్, మొయిన్ అలీ (5) శుభారంభం అందించారు. ముఖ్యంగా డికాక్ పసలేని రాజస్థాన్ బౌలింగ్‌ను ఆడేసుకొన్నాడు. అయితే, ఏడో ఓవర్‌లో లేని పరుగు కోసం ప్రయత్నించిన అలీ రనౌట్ కావడంతో.. తొలి వికెట్‌కు 41 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. మధ్య ఓవర్లలో కెప్టెన్ రహానె (18)తో కలసి డికాక్ జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో 10 ఓవర్లకు నైట్‌రైడర్స్ 70/1 స్కోరు చేసింది. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లో హసరంగ బౌలింగ్‌లో రహానె క్యాచవుట్ అయినా.. సిక్స్‌తో అర్ధ శతకం పూర్తి చేసుకొన్న డికాక్ దూకుడు పెంచాడు. మరోవైపు రఘువంశీ చక్కని సహకారం అందించడంతో.. సాధించాల్సిన రన్‌రేట్ తగ్గుతూ వచ్చింది. 18 బంతుల్లో 17 పరుగులు కావల్సి ఉండగా.. ఆర్చర్ బౌలింగ్‌లో డికాక్ ఫోర్, రెండు సిక్సులతో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. కానీ, సెంచరీకి మూడు పరుగుల దూరంలో నిలిచిపోయాడు.

రాణించిన స్పిన్నర్లు

కోల్‌కతా బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టడంతో.. తడబడిన రాజస్థాన్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాయల్స్‌కు ఓపెనర్లు జైస్వాల్, సంజూ శాంసన్ (13) నిలకడైన ఆరంభాన్నిచ్చారు. తొలి ఓవర్‌లోనే వీరిద్దరూ చెరో బౌండ్రీతో ఖాతాలు తెరిచారు. ఆ తర్వాతి ఓవర్‌లో జాన్సన్ బౌలింగ్‌లో జైస్వాల్ 4, 6తో దూకుడు పెంచాడు. కానీ, వేగంగా ఆడే ప్రయత్నం చేస్తున్న శాంసన్‌ను అరోరా అవుట్ చేయడంతో.. తొలి వికెట్‌కు 33 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ పరాగ్, మరో ఓపెనర్ జైస్వాల్‌తో కలసి రెండో వికెట్‌కు 34 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశాడు. పరాగ్ మూడు సిక్సులతో జోరు చూపడంతో పవర్‌ప్లేను రాజస్థాన్ 54/1తో ముగించింది. అయితే, మధ్య ఓవర్లలో స్పిన్నర్లు వరుణ్, మొయిన్ ఎంట్రీతో రాజస్థాన్ టపటపా వికెట్లు చేజార్చుకొంది. రెండు పరుగుల తేడాతో పరాగ్, జైస్వాల్ పెవిలియన్ చేరారు. పరాగ్‌ను వరుణ్ అవుట్ చేయగా.. జైస్వాల్‌ను మొయిన్ పెవిలియన్ చేర్చాడు. హసరంగ (4), నితీష్ రాణా (8) కూడా స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. ఈ దశలో ఆరో వికెట్‌కు 28 పరుగులు జోడించిన జురెల్, శుభమ్ దూబే (9) టీమ్ స్కోరును సెంచరీ మార్క్ దాటించారు. అయితే, దూబేను అరోరా వెనక్కిపంపాడు. డెత్ ఓవర్లలో జురెల్, హెట్‌మయర్ (7)ను హర్షిత్ అవుట్ చేశాడు. కానీ, జోఫ్రా ఆర్చర్ (16) రెండు సిక్సులు బాదడంతో.. టీమ్ స్కోరు కష్టంగా 150 దాటింది.



స్కోరుబోర్డు

రాజస్థాన్ రాయల్స్: జైస్వాల్ (సి) హర్షిత్ (బి) మొయిన్ 29, శాంసన్ (బి) అరోరా 13, పరాగ్ (స్టంప్డ్) డికాక్ (బి) వరుణ్ 25, నితీష్ రాణా (బి) మొయిన్ 8, హసరంగ (సి) రహానె (బి) వరుణ్ 4, జురెల్ (బి) హర్షిత్ 33, శుభమ్ దూబే (సి) రస్సెల్ (బి) అరోరా 9, హెట్‌మయర్ (సి) రఘువంశీ (బి) హర్షిత్ 7, ఆర్చర్ (బి) జాన్సన్ 16, తీక్షణ (నాటౌట్) 1, దేశ్‌పాండే (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు: 4; మొత్తం: 20 ఓవర్లలో 151/9; వికెట్ల పతనం: 1-33, 2-67, 3-69, 4-76, 5-82, 6-110, 7-131, 8-138, 9-149; బౌలింగ్: స్పెన్సర్ జాన్సన్ 4-0-42-1, వైభవ్ అరోరా 4-0-33-2, హర్షిత్ రాణా 4-0-36-2, మొయిన్ అలీ 4-0-23-2, వరుణ్ చక్రవర్తి 4-0-17-2.

కోల్‌కతా నైట్‌రైడర్స్: మొయిన్ అలీ (రనౌట్-తీక్షణ/పరాగ్) 5, డికాక్ నాటౌట్ 97, రహానె (సి) తుషార్ (బి) హసరంగ 18, రఘువంశీ (నాటౌట్) 22, ఎక్స్‌ట్రాలు : 11 ; మొత్తం : 17.3 ఓవర్లలో 153/2 ; వికెట్లపతనం : 1-41, 2-70 ; బౌలింగ్ : ఆర్చర్ 2.3-0-33-0, తీక్షణ 4-0-32-0, రియాన్ పరాగ్ 4-0-25-0, సందీప్ శర్మ 2-0-11-0, హసరంగ 3-0-34-1, నితీశ్ రాణా 1-0-9-0, తుషార్ దేశ్‌పాండే 1-0-7-0.

విజయోత్సాహంలో సన్‌రైజర్స్
పంత్‌పై భారీ అంచనాలు



అభిషేక్-పంత్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తొలి మ్యాచ్‌లో సొంతగడ్డ హైదరాబాద్‌లో ఘన విజయం సాధించి సీజన్‌ను అద్భుతంగా ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో పోరుకు సమరోత్సాహంతో బరిలోకి దిగుతోంది. తొలి మ్యాచ్ సెంచరీ హీరో ఇషాన్ కిషన్, హెడ్, క్లాసెన్, అభిషేక్ శర్మ, నితీశ్‌కుమార్ రెడ్డితో ఎస్ఆర్‌హెచ్ బ్యాటింగ్ లైనప్ అరవీర భయంకరంగా ఉంది. లఖ్‌నవూ విషయానికొస్తే కొత్త కెప్టెన్ రిషబ్ పంత్ సారథ్యంలో ఆ జట్టు తొలి మ్యాచ్‌లో పరాజయాన్ని చవి చూడడం తెలిసిందే. పంత్ కెప్టెన్సీతో పాటు అతడి బ్యాటింగ్ సామర్థ్యానికి కూడా ఉప్పల్‌లో ఎస్ఆర్‌హెచ్ దళపతి కమిన్స్ నుంచి సవాల్ ఎదురు కానుంది. లఖ్‌నవూ బ్యాటర్లలో డేవిడ్ మిల్లర్, వికెట్ కీపర్ పూరన్, మార్‌క్రమ్, మార్ష్ చెలరేగితే ఉప్పల్‌లో బౌండ్రీలు, సిక్సర్ల మోత తప్పదు. ఈ పిచ్‌పై తొలుత బ్యాటింగ్ చేసిన జట్టుకే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

రాణించిన నీషమ్, సీఫెర్ట్
చివరి టీ20లో పాక్ పరాజయం



వెల్లింగ్టన్ : పేసర్ జేమ్స్ నీషమ్ (5/22) ఐదు వికెట్లతో, ఓపెనర్ సీఫెర్ట్ (38 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్సలతో 97 నాటౌట్) ధనాధన్ ఇన్నింగ్స్‌తో మెరవడంతో చివరి టీ20లో న్యూజిలాండ్ 8 వికెట్లతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1తో సొంతం చేసుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో.. నీషమ్ ధాటికి తొలుత పాకిస్థాన్ 20 ఓవర్లలో 128/9 స్కోరుకే పరిమితమైంది. కెప్టెన్ సల్మాన్ ఆఘా (51), షాదాబ్ ఖాన్ (28) మాత్రమే రాణించారు. డఫీ (2/18) రెండు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో సీఫెర్ట్ సునామీ ఇన్నింగ్స్‌తో కేవలం 10 ఓవర్లలోనే 131/2 స్కోరు చేసి న్యూజిలాండ్ నెగ్గింది.

రోహిత్, కోహ్లీ ఆ గ్రేడ్‌లో ఉంటారా ?



న్యూఢిల్లీ : 2024-25 సీజన్‌కు సంబంధించి పురుషుల సెంట్రల్ కాంట్రాక్టుల జాబితాను బీసీసీఐ త్వరలో వెల్లడించనుంది. ఈనేపథ్యంలో ఆ జాబితాలో ఉండే క్రికెటర్లపై ఉత్కంఠ ఏర్పడింది. గత ఏడాది చోటు దక్కించుకోలేకపోయిన శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌లకు ఈసారి అవకాశం లభించవచ్చు. అలాగే అభిషేక్ శర్మకు కూడా ఈ ఏడాది స్థానం కల్పిస్తారని తెలిసింది. టీ20ల నుంచి రిటైరైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జడేజాలకు ఈసారి గ్రేడ్-ఎ+లో చోటు కల్పిస్తారా..అనేది ఆసక్తికరం. బీసీసీఐ నిబంధనల ప్రకారం గ్రేడ్-ఎ+లో ఉండాలంటే టెస్టులు, వన్డేలు, టీ20లలో ఆడుతుండాలి. నిరుడు గ్రేడ్-ఎలో ఆరుగురు క్రికెటర్లు, గ్రేడ్-బిలో ఐదుగురు, గ్రేడ్-సిలో 15 మంది ఆటగాళ్లకు బీసీసీఐ చోటు కల్పించింది.

భారత్‌లో 14 ఏళ్ల తర్వాత అర్జెంటీనా జట్టు పర్యటన



న్యూఢిల్లీ: మెస్సీ అభిమానులకు అదిరిపోయే వార్త. 14 ఏళ్ల తర్వాత తొలిసారి అర్జెంటీనా జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ ఫ్రెండ్లీ మ్యాచ్ అక్టోబరులో కొచ్చిలో జరగనుంది. లియోనెల్ మెస్సీ సహా అర్జెంటీనా జట్టు ఆటగాళ్లందరూ పాల్గొనే అవకాశం ఉంది. 2011 సెప్టెంబరులో కోల్‌కతాలో వెనుజులాతో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో మెస్సీ.. అభిమానులను అలరించాడు. ఆ మ్యాచ్‌లో అర్జెంటీనా 1-0తో విజయం సాధించింది.


సెపక్‌తక్రా జట్టుకు ప్రధాని అభినందన

న్యూఢిల్లీ : సెపక్‌తక్రా వరల్డ్ కప్ రెగూ విభాగంలో స్వర్ణ పతకంతో చరిత్ర సృష్టించిన భారత పురుషుల జట్టును ప్రధాని మోదీ అభినందించారు. పురుషుల జట్టు ఫైనల్లో 2-1తో జపాన్‌ను ఓడించి తొలిసారి పసిడి పతకాన్ని ముద్దాడింది. మొత్తంగా పురుషులు, మహిళల వివిధ విభాగాలలో కలిపి భారత్ ఏడు పతకాలు సొంతం చేసుకుంది.

అంతా పంత్ వల్లే..
లఖ్‌నవూ ఓటమిపై సెహ్వాగ్



న్యూఢిల్లీ : కెప్టెన్ రిషబ్ పంత్ నిర్లక్ష్యంవల్లే ఢిల్లీ క్యాపిటల్స్‌తో విశాఖపట్నంలో జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఓడిపోయిందని టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ విమర్శించాడు. ఇక ఢిల్లీ విజయానికి చివరి ఆరు బంతుల్లో ఆరు పరుగులు కావాల్సిన తరుణంలో.. టెయిలెండర్ మోహిత్ శర్మను సునాయాసంగా స్టంపింగ్ చేసే అవకాశాన్ని పంత్ చేజార్చాడు. లేదంటే ఆ మ్యాచ్‌ను లఖ్‌నవూ గెలిచి ఉండేది. 'మ్యాచ్ ఆడుతున్న ఆటగాళ్ల గురించి పంత్ ఆలోచించాలి. ఏ బౌలర్‌ను ఏ సమయంలో బౌలింగ్‌కు దించాలనే విషయాన్ని పంత్ మరిచాడు. మొత్తంగా మ్యాచ్‌పై పంత్ నియంత్రణ సాధించలేకపోయాడు' అని సెహ్వాగ్ విశ్లేషించాడు.



వరల్డ్‌కప్‌నకు అర్జెంటీనా క్వాలిఫై
బ్రెజిల్‌పై 4-1తో గెలుపు



బ్యూనస్ ఎయిర్స్: డిఫెండింగ్ చాంప్ అర్జెంటీనా.. 2026 ఫిఫా వరల్డ్‌కప్‌నకు అర్హత సాధించింది. బుధవారం జరిగిన దక్షిణ అమెరికా క్వాలిఫయర్స్‌లో మెస్సీ గైర్హాజరీలో అర్జెంటీనా 4-1తో బ్రెజిల్‌ను చిత్తు చేసింది. అయితే, ఈ మ్యాచ్ ఫలితం కంటే ముందే మెస్సీ సేన ప్రపంచకప్‌నకు అర్హత సాధించింది. బొలీవియా-ఉరుగ్వే మ్యాచ్ 0-0తో డ్రాగా ముగియడంతో అర్జెంటీనాకు లైన్ క్లియర్ అయింది. దీంతో బ్రెజిల్‌తో మ్యాచ్‌లో సమరోత్సాహంతో అర్జెంటీనా విరుచుకుపడింది. కాగా, 48 జట్లు పాల్గొననున్న ఫిఫా వరల్డ్‌కప్‌నకు అమెరికా, కెనడా, మెక్సికో ఆతిథ్యదేశాలుగా అర్హత సాధించాయి. జపాన్, ఇరాన్, న్యూజిలాండ్‌తోపాటు తాజాగా అర్జెంటీనా కూడా క్వాలిఫై అయింది.

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

గుండె ఆగిపోతోంది!

దేశంలో పెరుగుతున్న గుండెపోటు మరణాలు
ప్రపంచవ్యాప్తంగా 38 సెకన్లకు ఒకరు మృతి
రాష్ట్రంలోనూ అధికమైన ఆకస్మిక మరణాలు
40 ఏళ్లలోపు వారికీ ఆగుతున్న గుండె
కొవిడ్ తర్వాత పెరిగిన హార్ట్ ఎటాక్‌లు
అధిక స్టెరాయిడ్స్ వాడకంతో గడ్డకడుతున్న రక్తం
సీపీఆర్‌పై శిక్షణ ఇవ్వాలని గుండె వైద్యుల సూచన

10



పాఠశాలల్లో వాటర్ బెల్

10, 11, 12 గంటలకు మోగించాలంటూ ఉత్తర్వులు

12

గురువారం | 27-3-2025 | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | విజయవాడ సిటీ**





కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో సీఎస్ విజయానంద్, మంత్రులు నాదెండ్ల, అచ్చెన్న, లోకేశ్, అనగాని, కొల్లు

ఏం చేశారు.. ఏం చేస్తారు?

మీ కథలు, మీ భావాలతో పనిలేదు

మెదడుకు పదును పెట్టండి
విజ్ఞాన ప్రదర్శన చేయొద్దు
40 ఏళ్లుగా ఉపన్యాసాలు వింటున్నా
కోనసీమ అందాలు సినిమాలో చూస్తున్నాం
కానీ... తలసరి ఆదాయంలో ఎక్కడుంది?
శ్రీకాకుళంలో మంత్రులు ఉన్నారు
కానీ, అభివృద్ధిలో జిల్లా అడుగున ఉంది
నేతలు, అధికారులు కలిసి పనిచేయాలి
కలెక్టర్ల సదస్సులో సీఎం దిశా నిర్దేశం

40 ఏళ్లపాటు ఉపన్యాసాలు విన్నాను. నేను కూడా ప్రసంగాలు చేస్తాను. కోనసీమను సినిమాల్లో చాలా సార్లు చూశాను. కానీ, కోనసీమ జిల్లా ఈ రోజున చాలా వెనుకబడి ఉంది. భవిష్యత్తులో అల్లూరి జిల్లా కంటే వెనక్కు వెళ్లేలా ఉంది. అధికారులకు రోషం రావాలి. అది మీకు రావడం లేదు. మీ దగ్గర 12 శాతం వృద్ధి ఉంటే, అల్లూరి జిల్లాలో అది 21 శాతం. కలెక్టర్ల ఆలోచన, కార్యాచరణ వినూత్నంగా ఉండాలి. - సీఎం చంద్రబాబు

అమరావతి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): "మీరు కలెక్టర్ల సదస్సు కోసం సిద్ధం కాకుండా గౌరవ పౌరుల్లా వస్తున్నారు. కానీ, బాధ్యతగల పౌరులుగా అన్ని విషయాలు తెలుసుకుని రావాలి. ఐఏఎస్ కోసం ఎంత ప్రిపేర్ అయ్యారో అంతకంటే మెరుగ్గా మీ సంసిద్ధత ఉండాలి." అని కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కాగితాలు చదవడానికి

మిగతా 11వ పేజీలో...

మారిపోయారు సార్!

చంద్రబాబు తీరుపై కలెక్టర్లు, అధికారులు షాక్
వారి పనితీరుపై సూటిగా.. ఘాటుగా సీఎం వ్యాఖ్యలు
తనను ఇంప్రెస్ చేయాలని చూస్తున్నారని ఆగ్రహం
పనికిమాలిన ప్రజెంటేషన్లు వద్దని హెచ్చరిక
వారి పెర్ఫార్మెన్స్, ఫలితాలు ముఖ్యమని స్పష్టీకరణ
గతంలో లేని విధంగా వాడీవేడిగా కలెక్టర్ల సదస్సు

సొంతంగా ఆలోచించండి

ప్రజాప్రతినిధులను కలుపుకొని వెళ్లండి
సమస్య పరిష్కారం అయ్యేదాకా వదలొద్దు
కానీ, క్రెడిట్ రాజకీయనాయకులకు ఇవ్వండి
కొంత అప్పు చేసి సూపర్ సిక్స్ అమలు
రాష్ట్రంలో నాలా చట్టం రద్దు చేస్తున్నాం: సీఎం



లులూకు లైన్ క్లియర్

విశాఖలో ఇంటర్నేషనల్ మాల్
తాజాగా ఏపీఐఐసీకి ప్రతిపాదనలు
13.43 ఎకరాలు వెనక్కి ఇవ్వాలని
వీఎంఆర్‌డీఏకు ప్రభుత్వం ఆదేశం
గత టీడీపీ పాలనలోనే ఒప్పందం
తరువాత వైసీపీ హయాంలో రద్దు

విశాఖపట్నం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్ ప్రాజెక్టు చేపట్టేందుకు లులూ గ్రూపు ముందుకు వచ్చింది. దీనిపై ఏపీఐఐసీకి ప్రతిపాదనలు సమర్పించింది. వాటిని పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో వీఎంఆర్‌డీఏ వద్ద ఉన్న 13.43 ఎకరాలను ఏపీఐఐసీకి వెనక్కి ఇవ్వాలంటూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 2018లో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు లులూ గ్రూపునకు కేటాయించిన భూములను వైసీపీ ప్రభుత్వం వచ్చాక

మిగతా 2వ పేజీలో...

పెట్టుబడులు పెట్టండి

అనువైన సదుపాయాలన్నీ కల్పిస్తాం
జపాన్ బృందంతో సీఎం చంద్రబాబు

2

2న అనంత్ అంబానీ రాక

కనిగిరిలో సీబీజీ ప్లాంట్‌కు శంకుస్థాపన

10

పోలవరం నిర్వాసితులకు మరో 6,270 కోట్లు!

నేరుగా ఖాతాల్లో వేసేందుకు కార్యాచరణ
నిర్మాణానికి సమాంతరంగా పునరావాసం
నేడు ప్రాజెక్టు వద్దకు ముఖ్యమంత్రి
ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నిమ్మల



అమరావతి/ఏలూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సహాయ పునరావాస ప్యాకేజీ కింద మరో రూ.6,270 కోట్లు విడుదల చేసేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధమవుతోంది. సాధారణంగా ఏదైనా ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుండగా.. కాంట్రాక్టర్లకు పూర్తిస్థాయి చెల్లింపులు జరపడంపైనే ప్రభుత్వం దృష్టి సారిస్తుంటుంది. ప్రాజెక్టుకు భూములిచ్చినవారిని మాత్రం విస్మరిస్తుంటుంది. సహాయ పునరావాస కార్యక్రమాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వదు. అయితే సీఎం చంద్రబాబు మాత్రం.. పోలవరం నిర్మాణానికి భూములిచ్చినవారిలో అత్యధికులు గిరిజనులే కావడంతో.. ప్రాజెక్టు పూర్తయ్యేలోపు వారికి సమాంతరంగా సహాయ పునరావాసం కల్పించాల్సిందేనని

మిగతా 12వ పేజీలో...

నోట్లకట్టల వీడియోలు డిలీట్ చేయండి!

ఢిల్లీ పోలీసులకు ఉన్నతాధికారుల ఆదేశం?

2

ప్రమాదం జరిగినరోజు నన్ను లోపలికి రానివ్వలేదు
నాడు అక్కడ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ వాంగ్మూలం
జస్టిస్ వర్మ ఇంటికెళ్లి పరిశీలించిన ఢిల్లీ పోలీసులు
ఆయనపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలంటూ వేసిన పిల్‌పై అత్యవసర విచారణకు నో అన్న సుప్రీంకోర్ట్

భూగర్భ క్షిపణి నగరం

భూమికి 500 మీటర్ల అడుగున నిర్మించిన ఇరాన్
వీడియోను విడుదల చేసిన ఐఆర్‌జీసీ
అందులో.. ఖైబర్ షేకాన్స్, ఘద్రహోస్, సెజ్జిల్స్, హాజీ ఖాసేమ్స్, పహేవ్ క్షిపణులు
ఇప్పటికే ఇరాన్‌లో పలు భూగర్భ నగరాలు!



2

రాపై ఆంక్షలు విధించండి

అమెరికా ప్రభుత్వానికి మత స్వేచ్ఛ కమిషన్ సిఫారసు.. భారత్ మండిపాటు





గద్దె దిగు హమాస్.. మాకు శాంతి కావాలి

» గాజా వీధుల్లో మిన్నంటిన ఆందోళనలు

గాజా, మార్చి 26: గాజా వీధులు హమాస్ వ్యతిరేక ఆందోళనలతో విన్నంటాయి. వందలాదిమంది పాలస్తీనియన్లు ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. 'హమాస్ గద్దె దిగు. యుద్ధం విరమించాలి. మేమంతా ప్రశాంతంగా జీవించాలనుకుంటున్నాం. అవుట్ అవుట్ హమాస్ అవుట్. హమాస్ ఉగ్రవాదులు' అంటూ నినాదాలు హోరెత్తించారు. హమాస్ విలిటెంట్లు ముఖాలకు మాస్కులు ధరించి లాఠీలతో ఆందోళనకారులపై విరుచుకుపడి, వారందరినీ అక్కడి నుంచి తరిమేశారు. శాంతియుత ప్రదర్శనలో పాల్గొనాలని టెలిగ్రామ్ యాప్‌లో చేసిన అభ్యర్థనల మేరకు తామంతా ప్రదర్శనలో పాల్గొన్నామని ఆందోళనకారులు తెలిపారు. 'ఈ ప్రదర్శనను ఎవరు నిర్వహించారో తెలియదు. యుద్ధంతో విసిగిపోయాం. ప్రజల తరఫున సందేశం ఇచ్చేందుకే ఈ ప్రదర్శనలో పాల్గొన్నా' అని మొహమ్మద్ అనే వ్యక్తి తెలిపారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు 50 వేలమందికిపైగా పాలస్తీనియన్లు మరణించారు.

హనీట్రాప్‌పై పిల్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

బెంగళూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాజకీయాల్లో కలకలం రేపుతున్న హనీట్రాప్ వివాదంపై దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. ఇటీవల శాసనసభ సమావేశాల్లో మంత్రి రాజణ్ణ హనీట్రాప్ గురించి ప్రస్తావించారు. తనతో పాటు ఎమ్మెల్యేలు, నాయకులు, న్యాయమూర్తులతో కలిపి 48 మందిని టార్గెట్ చేసుకుని హనీట్రాప్ జరిగిందని ఆరోపించారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని జార్ఖండ్‌కు చెందిన వినయ్‌కుమార్ సింగ్ అనే సామాజిక కార్యకర్త దాఖలు చేసిన పిల్‌ను సుప్రీం కోర్టు బుధవారం విచారణకు స్వీకరించింది. 'జార్ఖండ్‌కు చెందిన మీకు కర్ణాటక అంశంతో సంబంధం ఏమిటి?' అని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. సంబంధం లేని అంశంపై పిల్ దాఖలు చేసినందుకు పిటిషనర్‌ను మందలించింది.

కర్ణాటక ఎమ్మెల్యే యత్నాళ్‌పై బీజేపీ వేటు

బెంగళూరు, మార్చి 26(ఆంధ్రజ్యోతి): కర్ణాటక బీజేపీలో గ్రూపు విభేదాలు తారస్థాయికి చేరడంతో పార్టీ అధిష్ఠానం తీవ్రంగా పరిగణించింది. విజయపుర సీనియర్ ఎమ్మెల్యే బసనగౌడపాటిల్ యత్నాళ్‌ను పార్టీ నుంచి ఆరేళ్లపాటు సస్పెండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్రను విమర్శించడం, కొన్నేళ్లుగా యడియూరప్పకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుండటంతో ఈ ఏడాది ఫిబ్రవరి 10న పార్టీ కేంద్ర క్రమశిక్షణ కమిటీ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కానీ యత్నాళ్ తీరులో మార్పు రాకపోవడంతో చర్యలు తీసుకుంది.

భారత్‌ను స్ఫూర్తిగా తీసుకుందాం!

» ఇకపై ఓటరు నమోదుకు పౌరసత్వ రుజువు తప్పనిసరి.. ట్రంప్

వాషింగ్టన్, మార్చి 26: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశ ఎన్నికల వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా మంగళవారం ఆయన కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఎన్నికల నిర్వహణ విషయంలో అమెరికన్లు భారత్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని అందులో ట్రంప్ సూచించారు. భారత్, బ్రెజిల్ దేశాలు ఓటరు గుర్తింపును బయోమెట్రిక్ డేటాబేస్‌తో అనుసంధానం చేశాయని, అమెరికా మాత్రం పౌరసత్వం కోసం స్వీయ ధ్రువీకరణపై ఆధారపడుతూ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేందుకు అవసరమైన ప్రాథమిక రక్షణలు అమలు చేయడంలో విఫలమైందని తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో ఓటరుగా నమోదు చేసుకోవడానికి, ఓటు వేయడానికి పౌరసత్వానికి సంబంధించిన ధ్రువపత్రాన్ని రుజువుగా చూపించడాన్ని తప్పనిసరి చేస్తున్నట్లు ఆ ఉత్తర్వులో స్పష్టం చేశారు.

పాక్ ఆర్మీ చీఫ్‌పై తిరుగుబాటు

» రాజీనామా చేయాలని సైన్యం అల్టిమేటం

ఇస్లామాబాద్, మార్చి 26: తిరుగుబాట్లతో.. ప్రభుత్వాలనే మార్చిన చరిత్ర ఉన్న పాక్ ఆర్మీలో ఇప్పుడు వింత పరిస్థితి నెలకొంది. జవాన్ మొదలు, కెప్టెన్, మేజర్, కల్నల్ ర్యాంకు అధికారులు తమ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. "ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ రాజీనామా చేయాల్సిందే" అంటూ అల్టిమేటం జారీచేశారు. ఆసిమ్ వైఫల్యాలను ఒక్కొక్కటిగా పేర్కొంటూ.. ఓ లేఖ రాశారు. ఆయన రాజీనామా చేయకుంటే.. తామే చర్యలకు ఉపక్రమించాల్సి వస్తుందని, సైన్యాన్ని నియంత్రణలోకి తీసుకుంటామని హెచ్చరించారు.

యూపీఐ సేవల్లో అంతరాయం

» దేశవ్యాప్తంగా కొన్ని గంటలపాటు నిలిచిన లావాదేవీలు

హైదరాబాద్ సిటీ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా బుధవారం సాయంత్రం ఐదు గంటల నుంచి దాదాపు రాత్రి 8.30 గంటల దాకా యూపీఐ సేవల్లో అంతరాయం ఏర్పడింది. సర్వర్ డౌన్ కావడంతో చెల్లింపులు జరగక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డబ్బుల కోసం ఏటీఎంల వద్దకు పరుగులు తీశారు. యూపీఐ సేవలకు అంతరాయం.. అందునా వ్యాపారాలు జోరుగా సాగే సాయంత్రం సమయంలో కలగడంతో.. హోటళ్లు, కిరాణాషాపులు, షాపింగ్ మాల్స్, చిరు వ్యాపారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సమస్యను పరిష్కరించామని, సేవల్లో అంతరాయానికి చింతిస్తున్నామని ఎన్‌పీసీఐ తెలిపింది.

9వ తరగతి విద్యార్థిపై పోక్సో కేసు

» స్నేహితురాళ్ల ఇన్‌స్టాగ్రామ్ హ్యాక్.. ఫొటోలు షేర్ చేస్తూ వేధింపులు

ప్రొద్దుటూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): తోటి విద్యార్థినుల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను హ్యాక్ చేసి, వారిని వేధిస్తున్న 9వ తరగతి విద్యార్థిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. స్కూల్లో తనతో చదువుకొంటున్న ఐదుగురు ఆడపిల్లల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను హ్యాక్ చేశాడు. వారి వ్యక్తిగత ఫొటోలను, మెసేజ్‌లను ఇతర క్లాసుల మగపిల్లల మొబైల్ నంబర్లకు పంపి కొన్ని నెలలుగా వేధిస్తున్నాడు. విషయం తెలుసుకొన్న స్కూల్ టీచర్లు 4 రోజుల క్రితం సదరు విద్యార్థిని తీవ్రంగా మందలించి, కొట్టారు. ఆ విద్యార్థి తల్లిదండ్రులు అసలు విషయం చెప్పకుండా స్కూల్లో టీచర్ దారుణంగా కొట్టాడని రూరల్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో వేధింపులకు గురైన ఆడపిల్లల తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఆ విద్యార్థి, తమ పిల్లలను వేధించిన వైనంపై ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రొద్దుటూరు ఎంఈవో సావిత్రమ్మ, రూరల్ సీఐ బాలమద్దిలేటి.. స్కూల్లో జరిగిన సంఘటనలపై విచారించారు. సదరు విద్యార్థి, విద్యార్థినులను వేధించినది వాస్తవమేనని నిర్ధారించారు. బుధవారం రాత్రి ఆ విద్యార్థితో పాటు అతనికి మద్దతుగా నిలబడిన తల్లిదండ్రులు, కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సురేశ్ తెలిపారు.

తేజస్‌కు అమెరికా ఇంజన్ల డెలివరీ ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 26: తేలికపాటి యుద్ధవిమానం తేజస్ ఎంకే-1ఏలో ఎంతో కీలకమైన ఎఫ్-404 ఇంజన్లు ఎట్టకేలకు అమెరికా నుంచి రావడం మొదలైంది. వీటిలో మొదటి దాన్ని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)కు పంపినట్టు అమెరికా రక్షణ రంగ కంపెనీ జీఈ ఏరోస్పేస్ వెల్లడించింది. భారతీయ వాయుసేన (ఐఏఎఫ్) కోసం 88 తేజస్ మార్క్-1ఏ ఎయిర్‌క్రాఫ్ట్‌లు కొనుగోలుకు 2021 ఫిబ్రవరిలో రక్షణ శాఖ హాల్‌తో రూ.48వేల కోట్లతో ఒప్పందం చేసుకుంది. ఇటీవలే ఈ ఇంజన్ల తయారీని ప్రారంభించిన జీఈ .. తొలి ఇంజన్‌ను హాల్‌కు పంపినట్టు తెలిపింది. అది వచ్చే నెల ప్రారంభంలో అది భారత్‌కు చేరుకునే అవకాశం ఉంది.

స్పీకర్ మాట్లాడనివ్వడం లేదు

అవకాశమివ్వాలని కోరితే వాయిదావేసి పారిపోయారు: రాహుల్‌గాంధీ

» విపక్ష నేత హుందాగా మెలగాలి

» సభానియమాలు పాటించాలి: సభాపతి



న్యూఢిల్లీ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభను అప్రజాస్వామికంగా నడుపుతున్నారని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. స్పీకర్ ఓం బిర్లా సభలో తనను మాట్లాడనివ్వడం లేదన్నారు. ఏడెనిమిది రోజులుగా ఇదే జరుగుతోందని తెలిపారు. బుధవారం సభాపతి సభను వాయిదావేసే ముందు.. సభ్యులు సభలో హుందాతనం పాటించాలని చెప్పారు. సభలో కొందరి ప్రవర్తన ఉన్నత ప్రమాణాలకు అనుగుణంగా లేదంటూ పలు దృష్టాంతాలు తన దృష్టికి వచ్చాయన్నారు. తండ్రి-కుమార్తె, తల్లి-కుమార్తె, భర్త-భార్య సభ్యులుగా ఉండడం ఈ సభ చూసిందని.. ఈ నేపథ్యంలో సభలో సభ్యులు 349 నిబంధనకు అనుగుణంగా నడచుకోవాలని, ముఖ్యంగా ప్రతిపక్ష నేత నియమాల ప్రకారం ప్రవర్తించాలని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. సభాపతి ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి తక్షణ కారణమేంటో తెలియరాలేదు. అనంతరం పార్లమెంటు ప్రాంగణంలో రాహుల్ మీడియాతో మాట్లాడారు. 'సభలో నన్ను మాట్లాడనివ్వాలని విజ్ఞప్తిచేశాను. కానీ ఆయన పారిపోయారు. సభ నడిపే పద్ధతి ఇది కాదు. నా గురించి నిరాధారంగా మాట్లాడారు. నా ప్రస్తావన తెచ్చినందున నాకు మాట్లాడే అవకాశమివ్వాలని అడిగాను. అవసరం లేకపోయినా ఆయన సభను వాయిదావేసి వెళ్లిపోయారు. సభలో ప్రసంగించేందుకు ప్రతిపక్ష నేతకు చాన్సివ్వడం సంప్రదాయం. నేను ఎప్పుడు లేచినా మాట్లాడేందుకు అనుమతించడం లేదు. ఏడెనిమిది రోజులుగా ఇది జరుగుతోంది. ఇదో కొత్త ఎత్తుగడ. ప్రతిపక్షానికి ఇక్కడ తావులేదు' అని ఆరోపించారు. మరోవైపు.. స్పీకర్ నిష్క్రమించగానే.. లోక్‌సభలో కాంగ్రెస్ ఉపనేత గౌరవ్ గొగోయ్, విప్ మాణిక్కం ఠాగూర్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సహా సుమారు 70 మంది కాంగ్రెస్ ఎంపీలు ఆయన చాంబరుకు హడావుడిగా చేరుకున్నారు. తమ నేతకు కొన్ని రోజులుగా అవకాశమివ్వడం లేదని ఆక్షేపించారు. ఆయనపై వ్యాఖ్యలు చేయడానికి కారణాలేంటో తెలుసుకోగోరారు. అయితే తమ ప్రయత్నం ఫలించలేదని కొందరు ఎంపీలు తెలిపారు. కాగా.. మౌలిక పార్లమెంటరీ మర్యాదల గురించి ప్రతిపక్ష నేతకు స్పీకర్ గుర్తుచేయాల్సి రావడం అవమానకరమని బీజేపీ ఐటీ విభాగం ఇన్‌చార్జి అమిత్ మాలవీయ వ్యాఖ్యానించారు. మాణిక్కం ఠాగూర్ సభలో ప్రసంగిస్తుండగా.. రాహుల్ లేచి తన సోదరి ప్రియాంక సీటు వద్దకు వెళ్లి ప్రేమగా ఆమె బుగ్గలు నొక్కుతున్న దృశ్యాన్ని మాలవీయ పోస్టు చేశారు. అన్నాచెల్లెళ్ల ప్రేమాభిమానాలకు ఇది నిదర్శనమైనప్పటికీ.. పార్లమెంటు జరుగుతుండగా రాహుల్ అలా చేయడాన్ని సభాపతి తీవ్రంగా పరిగణించినట్లు కనబడుతోందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

ఇరాన్‌లో భూగర్భ క్షిపణి నగరం

» భూమికి 500 మీటర్ల అడుగున నిర్మించిన ఇరాన్

» వీడియోను విడుదల చేసిన ఐఆర్‌జీసీ

» ఇప్పటికే ఇరాన్‌లో పలు భూగర్భ నగరాలు!

» ఇతర దేశాల నిఘా నుంచి తప్పించుకునేందుకే..



టెహ్రాన్/వాషింగ్టన్, మార్చి 26: పశ్చిమాసియాలో యుద్ధమేఘాలతో ఉద్రిక్త వాతావరణం కొనసాగుతున్న నేపథ్యంలో.. ఇరాన్ తమ దేశంలో క్షిపణులను భద్రపరిచే భారీ భూగర్భ నగరం వివరాలను ప్రపంచానికి తెలియజేసింది. భూమికి 500 మీటర్ల లోతులో ఈ నగరాన్ని నిర్మించినట్లు పేర్కొంటూ.. 85 సెకన్ల నిడివి గల ఓ వీడియోను విడుదల చేసింది. ఆ వీడియోలో ఇరాన్ సాయుధ బలగాల అధిపతి హుస్సేనీ బఘేరీ, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జీసీ) ఏరోస్పేస్ కమాండర్ ఆమిర్ అలీ హాజీజాద్ ఓ వాహనంపై సొరంగ మార్గంలో ప్రయాణిస్తూ.. ఆయుధాలను వీక్షిస్తున్న దృశ్యాలున్నాయి. అక్కడ ఖైబర్ షేకాన్స్, ఘద్రహస్, సెజ్జిల్స్, హజ్ ఖాసీమ్స్, పవేహ్, ఖద్ర్ క్షిపణులు ఉన్నట్లు ఆ వీడియో స్పష్టం చేస్తోంది. ఇరాన్ చెబుతున్న క్షిపణి నిల్వల భూగర్భ నగరం ఆ దేశ నైరుతి ప్రాంతమైన ఖరీద్ ప్రావిన్స్‌లోని పర్వత ప్రాంతాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఖరీద్ ప్రావిన్స్ ఉత్తర భాగంలో ఇరాక్, సౌదీ అరేబియాలోని ఎడారుల నుంచి దుమ్ము తుఫాన్లు వస్తాయి. ఫలితంగా అక్కడ భూగర్భంలో చెలమలకు అవకాశం లేదని భౌగోళిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వీడియోలో దృశ్యాలను బట్టి చూస్తే.. భూగర్భ నగరం, సొరంగ మార్గాలను భారీ బంకర్ల మాదిరిగా నిర్మించారు. అంటే.. అణుయుద్ధాలు వచ్చినా.. వేల మంది పౌరులకు భూగర్భ నగరాల్లో ఆశ్రయం కల్పించే అవకాశాలుంటాయి.

ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో..

అణు ఒప్పందానికి ఇరాన్ అంగీకరించాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల డిమాండ్ చేసిన విషయం తెలిసిందే..! ఇటీవల యెమన్ కేంద్రంగా దాడులు చేస్తున్న హౌతీలపై అమెరికా విరుచుకుపడింది. ఆ సందర్భంలోనూ ఇరాన్‌ను ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అణు ఒప్పందానికి రెండు నెలల గడువు విధించారు. ట్రంప్ హెచ్చరికలతో.. తాము అణు ఒప్పందానికి సిద్ధమేనని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘీ ఇటీవల ప్రకటించారు. అయితే.. ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మాత్రం హౌతీల సొంత కారణాలతో దాడులకు జరిగుతున్నాయని, తమ జోలికి వస్తే ఊరుకునేది లేదని, అమెరికాకు గట్టి దెబ్బ తగులుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే.. తమ శక్తిని అంచనా వేయొద్దంటూ సందేశం ఇచ్చేలా ఇరాన్ ఈ వీడియోను విడుదల చేసినట్లు తెలుస్తోంది.

ఈ దేశాలకు ముప్పు?

ఇరాన్ తాజా వీడియోపై ఇజ్రాయెల్ స్పందించింది. ఇది భయాందోళన కలిగించే విషయమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యాఖ్యానించారు. అమెరికా రక్షణ శాఖ కూడా దీనిపై అత్యవసర సమీక్ష నిర్వహించినట్లు సమాచారం. ఇరాన్ మిసైల్ సిటీ కారణంగా ఇజ్రాయెల్, అమెరికా, గల్ఫ్, ఐరోపా దేశాలకు ముప్పు పొంచి ఉందని రక్షణ రంగ నిపుణులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తాజా వీడియో మరింత ఆజ్యం పోసినట్లవుతుందని అభిప్రాయపడుతున్నారు.

ఇన్‌బిల్ట్ కాలర్ ఐడీతో స్పామ్ కాల్స్‌కు చెక్

న్యూఢిల్లీ, మార్చి 26: స్పామ్ కాల్స్(మోసపూరిత, అవాంఛిత కాల్స్)ను నిరోధించేందుకు రంగం సిద్ధమవుతుంది. ఫోన్ చేసిన వ్యక్తి ఎవరు ? అనే కాలర్ ఐడీ సమాచారాన్ని టెలికామ్ సర్వీసు ప్రొవైడర్ సంస్థలే మొబైల్ స్ర్కీన్‌పై చూపెట్టబోతున్నాయి. ప్రస్తుతం ట్రూకాలర్ వంటి థర్డ్ పార్టీ అప్లికేషన్ల సాయంతో మొబైల్ వినియోగదారులు ఈ కాలర్ ఐడీ సేవలు పొందుతున్నారు. ఇకపై, ఇలాంటి యాప్‌లు అవసరం లేకుండానే కాల్ నేమింగ్ ప్రెజెంటేషన్(సీఎన్‌ఏపీ) సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకోసం జియో, ఎయిర్ టెల్, వోడాఫోన్ ఐడియా కంపెనీలు హెచ్‌పీ, డెల్, ఎరిక్‌సన్, నోకియా తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. దశలవారీగా సీఎన్‌ఏపీ సేవలను దేశ వ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చే పనిలో ఉన్నాయి. అయితే, ఈ సీఎన్‌ఏపీ సేవలు ప్రస్తుతానికి ఏ నెట్‌వర్క్‌కు ఆ నెట్‌వర్క్ పరిధికే పరిమితం కానున్నాయి. ఎయిర్‌టెల్ వినియోగదారుడు.. మరో ఎయిర్‌టెల్ నెంబర్‌కు ఫోన్ చేస్తే.. కాల్ చేసింది ఎవరు ? అనే సమాచారం కనిపిస్తుంది. ఎయిర్‌టెల్ వద్ద ఉన్న రికార్డుల ప్రకారం మొబైల్ స్ర్కీన్‌పై పేరు డిస్‌ప్లే అవుతుంది. అదే, ఎయిర్‌టెల్ వినియోగదారుడు జియో లేదా వీఐ నెంబర్‌కు ఫోన్ చేస్తే ఆ వ్యక్తి కాలర్‌ఐడీ జియో లేదా వీఐ వినియోగదారులకు కనిపించదు. టెలికామ్ ప్రొవైడర్లు తమ వద్ద ఉన్న సమాచారాన్ని పరస్పరం పంచుకునేందుకు ప్రభుత్వం అనుమతిస్తేనే సీఎన్‌ఏపీ సదుపాయం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుంది.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

» జపాన్ పారిశ్రామికవేత్తల బృందంతో సీఎం

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): 'రాష్ట్రంలో పెట్టుబడులకు సానుకూల వాతావరణం ఉంది. నౌకా నిర్మాణం, ఎలక్ట్రానిక్స్, కెమికల్స్, ఆటోమొబైల్, ఆటోమొబైల్ స్పేర్‌పార్ట్స్, విద్యారంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా జపాన్ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. చంద్రబాబుతో జపాన్ రాయబారి కెయిచి ఒనో నేతృత్వంలో ఆదేశ పారిశ్రామికవేత్తల బృందం భేటీ అయింది. బుధవారం జరిగిన భేటీలో రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయో సీఎం వారికి వివరించారు. 'జపాన్‌తో తొలి నుంచీ రాష్ట్రానికి మంచి వ్యాపార సంబంధాలు ఉన్నాయి. దానికి తిరుపతి జిల్లాలోని శ్రీసిటీ ఉదాహరణ. అక్కడ జపాన్‌కు చెందిన పారిశ్రామికవేత్తల సహకారంతో ఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది' అని సీఎం తెలిపారు.

అన్ని విధాలుగా సహకారం: మంత్రి భరత్

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో సహకారం అందిస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఫిక్కీ ఫోరమ్ ఆఫ్ పార్లమెంటేరియన్స్, జపాన్ రాయబార కార్యాలయం, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బుధవారం విజయవాడలో 'ఆంధ్రప్రదేశ్‌తో జపాన్ అనుసంధానం' పేరుతో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఇండో-జపాన్ సహకారాన్ని మెరుగుపరచడం, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, విద్య, పీపుల్ టు పీపుల్ ఎక్ఛేంజ్ అంశాలపై చర్చించారు.

'రా'పై ఆంక్షలు విధించండి

వాషింగ్టన్/న్యూఢిల్లీ, మార్చి 26: భారత గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా)పై ఆంక్షలు విధించాలని అంతర్జాతీయ మత స్వేచ్ఛపై అమెరికా కమిషన్ (యూఎస్‌సీఐఆర్‌ఎఫ్) సిఫారసు చేసింది. సిక్కు వేర్పాటువాదులను అంతమొందించే కుట్రలో భాగస్వామిగా రా ఉందన్న ఆరోపణల నేపథ్యంలో అమెరికా ప్రభుత్వానికి ఆ సంస్థ ఆంక్షల ప్రతిపాదనలు చేసిందని ఆంగ్ల పత్రిక రాయిటర్ తన కథనంలో పేర్కొంది. ఆ కమిషన్ మంగళవారం విడుదల చేసిన వార్షిక నివేదికలో మత స్వేచ్ఛ ఉల్లంఘన విషయంలో ఆందోళనకర దేశంగా భారత్‌ను గుర్తించాలని ప్రతిపాదించింది. వియత్నాం కూడా మత స్వేచ్ఛను నియంత్రిస్తోందని, ఆ దేశాన్ని కూడా ఆందోళనకర దేశంగా ప్రకటించాలని కోరింది. యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ నివేదికపై విదేశీ వ్యవహారాల ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ బుధవారం మీడియాతో మాట్లాడారు. అదో పక్షపాత ధోరణితో రూపొందించిన నివేదిక అంటూ విమర్శించారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై ఆందోళన

» రోడ్డు ప్రమాదం కాదు.. హత్యేనంటూ నిరసనలు

» దర్యాప్తు వేగవంతం: ఎస్పీ నరసింహ కిశోర్

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ప్రముఖ క్రైస్తవ సువార్తీకుడు ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి నేపథ్యంలో బుధవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రి వద్ద రోజంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన క్రైస్తవ సంఘాల నాయకులు, ప్రవీణ్ అనుచరులతోపాటు తెలంగాణలోని పలు ప్రాంతాలకు చెందిన క్రైస్తవ ప్రముఖులు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. ప్రవీణ్ కుమార్ ప్రమాదవశాత్తు చనిపోలేదని.. ఆయన హత్యకు గురయ్యారని పేర్కొంటూ నిరసన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రవీణ్ మృతదేహానికి అధికారులు పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం పూర్తిచేశారు. అనంతరం.. బందోబస్తు మధ్య మృత దేహాన్ని అంబులెన్సులో హైదరాబాద్‌కు తరలించారు. ఇదిలావుంటే.. క్రైస్తవ విశ్వాసులు పెద్దసంఖ్యలో మోకాళ్లపై నిలబడి ప్రవీణ్‌కు న్యాయం జరగాలంటూ నినాదాలు చేశారు. ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు కేఏ పాల్ పోస్టుమార్టం జరుగుతున్న మార్చురీ గది లోపలకు వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కాగా, ప్రవీణ్ మృతి కేసు దర్యాప్తు వేగంగా జరుగుతోందని ఎస్పీ నరసింహ కిశోర్ తెలిపారు. ప్రస్తుతం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామన్నారు. కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో 5 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయన్నారు.



రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రి వద్ద క్రైస్తవ సంఘాల ఆందోళన

ఆఖరి క్షణాలు.. ఇలా!


వీడియో కెమెరాల్లో నమోదైన సీసీ ఫుటేజ్ ప్రకారం.. హైదరాబాద్ నుంచి బుల్లెట్‌పై వస్తున్న పాస్టర్ ప్రవీణ్ సోమవారం రాత్రి 11 గంటల 31 నిమిషాలకు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు టోల్‌గేటు దాటారు. తర్వాత 11 గంటల 42 నిమిషాలకు (11 నిమిషాలు) బుల్లెట్ నయారా పెట్రోల్ బంక్ వద్దకు చేరుకుంది(ఈ 2 ప్రాంతాల మధ్య దూరం 10-11 కిలో మీటర్లు) సరిగ్గా బంకుకు ఎదురుగా రోడ్డుపై నుంచి ఎడమవైపు గట్టు కిందకు ప్రవీణ్ బుల్లెట్‌తో సహా పడిపోయారు.

పాస్టర్ ప్రవీణ్ మృతి విచారకరం

» ఘటనపై విచారణకు సీఎం ఆదేశం

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ మృతిపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. పాస్టర్ మృతి ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరపాలని పోలీసు శాఖను ఆదేశించారు. కాగా, ఇదే అంశంపై మంత్రి లోకేశ్ స్పందించారు. ప్రవీణ్ హఠాన్మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. కాగా, ప్రవీణ్ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.

లోకం తీరు



నోట్ల కట్టల వీడియోలు డిలీట్ చేయండి!

ఢిల్లీ పోలీసులకు ఉన్నతాధికారుల ఆదేశం?

రిజుజుతో అలహాబాద్ హైకోర్టు లాయర్ల భేటీ

న్యూఢిల్లీ, మార్చి 26: జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్నిప్రమాదం వార్త తెలియగానే అక్కడికి చేరుకున్న పోలీసులు.. సగం కాలిన నోట్ల కట్టలకు సంబంధించి పలు వీడియోలు తీశారని, కానీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాటిని తమ ఫోన్లలోంచి డిలీట్ చేశారని విశ్వసనీయ వర్గాల సమాచారాన్ని ఉటంకిస్తూ రిపబ్లిక్ వార్తాసంస్థ ఒక కథనాన్ని వెలువరించింది. ఆ వీడియోల తాలూకూ కాపీలు తీయొద్దని, వాటిని ఎవరికీ పంపించొద్దని పై అధికారుల నుంచి వారికి కఠిన ఆదేశాలు వచ్చినట్టు పేర్కొంది. నిజంగానే ఉన్నతాధికారులు అలా ఆదేశించి ఉంటే అది సాక్ష్యాధారాల ధ్వంసం కిందికే వస్తుందని న్యాయనిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు.. అగ్నిప్రమాదం జరిగిన రోజు తనను స్టోర్‌రూమ్‌లోకి రాకుండా అడ్డుకున్నారని నాడు జడ్జి ఇంటి వద్ద విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం అనుమానాలను మరింతగా పెంచుతోంది. కాగా, ఢిల్లీ పోలీసులు బుధవారం జడ్జి ఇంటికి వెళ్లి, ఘటనాస్థలిని పరిశీలించారు. అక్కడ కొన్ని ఫొటోలు తీసుకుని.. ప్రమాదం జరిగినరోజు అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలు సేకరించారు. మరోవైపు.. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ దాఖలుకు అనుమతివ్వాలంటూ తాను దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని అత్యవసరంగా విచారించాలంటూ న్యాయవాది మాథ్యూస్ జె నెడుంపర చేసిన విజ్ఞప్తిని సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. ఇక.. జస్టిస్ వర్మ బదిలీని నిరసిస్తూ నిరవధిక సమ్మెకు దిగిన అలహాబాద్ హైకోర్ట్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం కేంద్ర న్యాయ మంత్రి కిరెన్ రిజిజును కలిశారు. దాదాపు రెండు గంటల పాటు ఆయనతో సమావేశమయ్యారు.

టూరిజం గురించి 30 ఏళ్ల క్రితమే చెప్పాను

» కూనంనేని వ్యాఖ్యలపై సీఎం స్పందన

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలను కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. 'గతంలో నేను కమ్యూనిజం లేదు క్యాపిటలిజం లేదు.. ఉన్నదల్లా టూరిజమేనని అన్నాను. కమ్యూనిజం లేదంటారా.. అని అప్పుడు నన్ను కమ్యూనిస్టులు తిట్టారు. నా ఉద్దేశం ఏమిటంటే టూరిజం వల్ల అభివృద్ధి జరుగుతుందని. నిన్న తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఖర్చులేని ఇజం టూరిజమని చెప్పారు. నా మాటలు అర్థం చేసుకోవడానికి వారికి 30 ఏళ్లు పట్టింది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

లులూకు లైన్ క్లియర్

(మొదటి పేజీ తరువాయి)

రద్దు చేసి వెనక్కి తీసుకుంది. విశాఖపట్నంలో విలువైన భూములు అమ్మి సొమ్ము చేసుకోవాలనుకున్న జగన్ ప్రభుత్వం వాటిని గజాల లెక్కన విక్రయిస్తామని ప్రకటించింది. అయితే ఒక్కరూ ముందుకు రాలేదు. ఆ తరువాత 'మిషన్ బిల్డ్ ఏపీ' పేరుతో నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఎన్‌బీసీసీ) ద్వారా వేలం వేయాలని ప్రయత్నించింది. దానిపై విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ భూములు విక్రయించవద్దని కోర్టు స్టే ఇచ్చింది. దాంతో జగన్ ప్రభుత్వం ఆ భూములు వీఎంఆర్‌డీఏకు బదలాయించి, ఆ సంస్థతో వేలం వేయించి సొమ్ము చేసుకోవాలని చూసింది. ఇదంతా 2024 ప్రారంభంలో జరగడం, ఆ తరువాత ఎన్నికలు రావడంతో ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఆ భూములన్నీ వీఎంఆర్‌డీఏ వద్దనే ఉన్నాయి. ఇప్పుడు వాటిని తిరిగి ఏపీఐఐసీకి వెనక్కి ఇవ్వాలని ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

నాటి ప్రాజెక్టు విలువ 2,200 కోట్లు

హార్బర్ పార్కు ఏరియాలో ఏపీఐఐసీ చెందిన 10.85 ఎకరాలు, సీఎంఆర్ గ్రూపునకు చెందిన విశ్వప్రియ ఫంక్షన్ హాలులో 3.4 ఎకరాలు కలిపి లులూకు ఇచ్చారు. అందులో రూ.2,200 కోట్ల పెట్టుబడితో భారీ కన్వెన్షన్ సెంటర్, అతి పెద్ద షాపింగ్ మాల్, 5 స్టార్ హోటల్ తదితరాలు నిర్మిస్తామని ప్రకటించింది. ఇది పీపీపీ ప్రాజెక్టు. దీనివల్ల ప్రత్యక్షంగా ఐదు వేల మందికి ఉపాధి లభిస్తుందన్నది అప్పటి అంచనా. సీఎంఆర్ గ్రూపునకు ప్రత్యామ్నాయంగా నగరంలో పలుచోట్ల 4.85 ఎకరాలు ఇచ్చారు. అందులో వీఎంఆర్‌డీఏకి చెందిన4.2 ఎకరాలు ఉన్నాయి.

దక్షిణ కొరియాలో కార్చిచ్చు..24 మంది మృతి

సియోల్, మార్చి 26: దక్షిణ కొరియాలో కార్చిచ్చు వ్యాపించింది. దీని కారణంగా ఇప్పటి వరకు 24 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో ప్రభుత్వ అధికారులు, నలుగురు అగ్నిమాపక సిబ్బంది సహా సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఓ హెలికాప్టర్ పైలట్ కూడా ఉన్నట్లు వారు తెలిపారు.

ఏసీబీ వలలో మన్యం జిల్లా మత్స్యశాఖ అధికారి

» రూ.60 వేలు తీసుకుంటుండగా పట్టివేత


ఏసీబీకి చిక్కిన తిరుపతయ్య

పార్వతీపురం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): పార్వతీపురం మన్యం జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. చేప పిల్లల బిల్లు చెల్లించేందుకు బాధితుడి నుంచి రూ.60 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడిచేసి పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ బీవీఎస్ఎస్ రమణమూర్తి కథనం మేరకు.. పాలకొండ మండలం టీడీ పారాపురానికి చెందిన కోటదుర్గ గిరిజన ఫిష్ సీడ్ సంస్థ యజమాని బొప్పన అప్పన్నదొర పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏల పరిధిలోని గిరిజన మత్స్యకారులకు, జిల్లాలోని చెరువులకు చేప పిల్లలను సరఫరా చేశారు. దీనికి సంబంధించి ఆయనకు రూ.60 లక్షల బిల్లులు చెల్లించాల్సి ఉంది. పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించాలంటే రూ.60 వేలు లంచం ఇవ్వాలని జిల్లా మత్స్యశాఖ అధికారి తిరుపతయ్య డిమాండ్ చేశారు. దీంతో అప్పన్నదొర ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు బుధవారం మధ్యాహ్నం రూ.60 వేలు తిరుపతయ్యకు అందజేశారు. ఆ నగదు తిరుపతయ్య తన టేబుల్ లోపల పెడుతుండగా విజయనగరం, శ్రీకాకుళం ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో సీఐలు మహేశ్వరరావు, భాస్కరరావు, ఎస్ఐ వాసునారాయణ, సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. తిరుపతయ్యను గురువారం విశాఖలోని ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ చెప్పారు.

వాహనాలు అమ్మకము

Vehicle No.	Make & Model	Year
AP39DW0571	BOLERO POWER PLUS-P	2020
AP16ER1642	BOLERO SLX POWER PLUS	2018
AP16TP2035	TATA XENON YODHA PICK UP	2018
AP39TM0327	MAHINDRA BOLERO PICK UP	2020
AP39TQ3695	AL BADA DOST I4 BS6	2021
AP39FV1144	MARUTHI RITZ MC LDI BS IV	2016
AP39UP4252	MAHINDRA ALFA BS6-P	2023
AP37TD7526	MAHINDRA BOLERO PICK UP	2017
AP07TM4788	AL 2518 FBT-T	2018
AP07TM0057	MAHINDRA BOLERO PICK UP	2018
AP39VE5612	MARUTI SWIFT DIESEL-P	2015
AP39VD5231	MAHINDRA ALFA BS6-P	2023
AP05TD2900	AL DOST	2015
AP16TS4244	ASHOK LEYLAND DOST	2018
AP37TE0789	TATA LPK 2518 FBT	2014

AUCTION PLACE :
SHRIRAM AUTO MALL INDIA LTD., SURVEY NO. 79, MUSTABAD ROAD, KESARAPALLI - 521 102. GANNAVARAM MANDAL, KRISHNA DISTRICT, AP
AUCTION DATE : 27-03-2025
AUCTION START AT 10 AM
Cont : SHRIRAM FINANCE LIMITED
D No:- 27-12-34, BSN REDDY COMPLEX, 3rd Floor, Gudavallivari Street, VIJAYAWADA. Ph: 0866-2579197
9949911574, 9704184786

విజ్ఞానం వికాసానికి దోహదపడాలి

» పథకాలు కొంచెం ఆలస్యమైనా.. అమలు మాత్రం పక్కా

» కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి

కుప్పం, అమరావతి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): విజ్ఞానం రెండు వైపులా పదునున్న కత్తి అని.. అలాంటి విజ్ఞానాన్ని విధ్వంసం కోసం కాకుండా వికాసం కోసం వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. విజ్ఞానంతో నడిచే ఆర్థిక వ్యవస్థ చంద్రబాబు లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో నాలుగు రోజుల పర్యటన కోసం విచ్చేసిన భువనేశ్వరి తొలిరోజైన బుధవారం గుడుపల్లె, కుప్పం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. గుడుపల్లె మండలంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ విద్యార్థులతో, అదే మండలం గుడిచెంబగిరి గ్రామంలో మహిళలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విజ్ఞానాన్ని విధ్వంసానికి కాకుండా వికాసం కోసం వినియోగించాలని విద్యార్థులకు హితవు పలికారు. సీఎం చంద్రబాబు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకుని రాష్ట్రాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం చేస్తున్న కృషిని భువనేశ్వరి ఈ సందర్భంగా ప్రస్తావించారు. గుడిచెంబగిరి గ్రామంలో మహిళలతో భువనేశ్వరి ముచ్చటిస్తూ చంద్రబాబు నాయకత్వం మీద రాష్ట్రం మొత్తం ఎంతో నమ్మకం పెట్టుకుని అద్భుత విజయాన్ని కట్టబెట్టిందన్నారు. ఆ నమ్మకాన్ని ఆయన వమ్ము చేయరని చెప్పారు. పథకాలు కొంచెం ముందు వెనుక అవ్వొచ్చు కానీ, అమలు చేయడం మాత్రం పక్కా అన్నారు. ప్రజలు కొంచెం ఓపిక పడితే అన్నీ నెరవేరుతాయని భువనేశ్వరి భరోసా ఇచ్చారు. సాయంత్రం భువనేశ్వరి కుప్పంలోని పీఈఎస్ గెస్ట్ హౌస్‌లో టీడీపీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


చిత్తూరు జిల్లా గుడుపల్లె మండలం గుడిచెంబగిరి గ్రామంలో మహిళలతో కలిసి కోలాటమాడుతున్న నారా భువనేశ్వరి

కేజీఎఫ్ గోశాలలో సొంత నిధులతో బోరు

కర్ణాటకలోని కోలార్ జిల్లా కేజీఎఫ్ పరిధిలోని నంది గోశాలను భువనేశ్వరి బుధవారం సందర్శించారు. ఇక్కడ గోవుల దాహార్తిని తీర్చేందుకు సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోరును ఆమె ప్రారంభించారు. 'నిజం గెలవాలి' యాత్ర సమయంలో ఇక్కడకు వచ్చినప్పుడు గోవులు నీరు లేక అల్లాడుతున్న విషయాన్ని నిర్వాహకులు భువనేశ్వరి దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకుని ఆమె బోరు వేయించారు.

టీటీడీ విద్యాదానం ట్రస్టుకు రూ.కోటి విరాళం



తిరుమల, మార్చి 26(ఆంధ్రజ్యోతి): టీటీడీ విద్యాదానం ట్రస్టుకు రాజమహేంద్రవరానికి చెందిన తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు, సరోజిని దేవి దంపతులు రూ.1,01,11,111 బుధవారం అందజేశారు. విరాళం చెక్‌ను రంగనాయక మండపంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు.

శంకర్ హిల్స్ ప్లాట్ పర్చేజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
(రిజిస్టర్ నెం. 2210/1989)
గ్రా॥ వట్టినాగులపల్లి, మం॥ గండిపేట్, రంగారెడ్డి జిల్లా
సర్వసభ్య సమావేశ ప్రకటన
అసోసియేషన్ సభ్యులందరికి తెలియజేయునది ఏమనగా మన అసోసియేషన్ యొక్క సర్వసభ్య సమావేశం తేది: 20 ఏప్రిల్ 2025, ఆదివారం ఉ॥ 10-00 గం॥లకు మన శంకర్ హిల్స్ సైట్ నందు జరుపబడును. కావున సభ్యులందరూ హాజరుకాగలరు.
A.V. కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి
సెల్ : 9441119609

New & Renewable Energy Development Corporation of Andhra Pradesh Limited (NREDCAP)
(A State Government Company)
Regd. Office: #12-464/5/1, River Oaks Apartments, CSR Kalyana Mandapam Road, Tadepalli, Guntur District, Pin: 522501. Tel: 08645-797162/797163, E-Mail: gm@nredcap.in, pdse@nredcap.in, Website: www.nredcap.in
Ref: NREDCAP/GCRT/42-322/2024-25, NOTICE INVITING TENDER Dt: 26-03-2025
E-tenders are invited for "Design, Engineering, Supply, Installation, Testing & Commissioning of 378KWp Grid Connected Solar Rooftop Systems with 5 years Warranty at Area Hospital Gudivada, Homeo GGH cum Medical College Gudivada and 7 other APVVP hospitals (CHCs of Vuyyuru, Avanigadda, Challapalli,Guduru, Kankipadu, Gannavaram and Pamarru)". Please visit website: https://tender.apeprocurement.gov.in and NREDCAP website www.nredcap.in for tender details and the tender document will be uploaded on 27-03-2025.
Sd/-VC & Managing Director

APPECET-2025
Under the aegis of APSCHE, Almakur
Conducted by
ACHARYA NAGARJUNA UNIVERSITY
(In terms of G.O. Ms. No. 164 Education (SE) Department, dated 17.11.2004)
Andhra Pradesh Physical Education Common Entrance Test – 2025 (APPECET-2025) will be conducted for admission into the B.P.Ed (Two years) & D.P.Ed (Two years) courses offered by the Universities and affiliated colleges in Andhra Pradesh state for the Academic Year 2025-26. Eligible candidates, who wish to apply for APPECET-2025, may submit their applications through ONLINE MODE only. The detailed information is available in the website https://cets.apsche.ap.gov.in Online applications can be submitted from 01.04.2025. The Test will commence from 23.06.2025 onwards.
Nagarjunanagar-522510
Date : 27.03.2025
Sd/- Convener, APPECET-2025.

aptdc ANDHRA PRADESH TOURISM DEVELOPMENT CORPORATION LIMITED
Tender Notice Quotation for Supply, Implementation, Configuration & Maintenance of WI-FI Access Points & Internet for APTDC Hotels
APTDC Intends to Tender Notice Quotation for Supply, Implementation, Configuration & Maintenance of WI-FI-Access Points & Internet for APTDC Hotels. Can be downloaded at "https://tender.apeprocurement.gov.in"
Important Dates
Bid Document Download Start Date & End date: 27.03.2025 (10PM) To 10.04.2025 (5 PM). Submission of Bids: 10.04.2025 (Upto 4PM). Open Technical Bids: 11.04.2025 (10 PM). APTDC-16023/3/2025-SYS SEC-APTDC.
For further details: Please contact: ED (OP) APTDC & Manager (IT), 5th Floor, Stalin Corporate Office, Auto Nagar, Industrial Area, Vijayawada, Andhra Pradesh.
DIPR RO.No.3639PP/CL/ADVT/1/1/2021-22, Dt: 26.03.2025


రామగిరిలో వైసీపీ,టీడీపీ వర్గీయుల ఘర్షణ

» వాహనాలు ధ్వంసం.. చెదరగొట్టిన పోలీసులు

» ఎంపీపీ ఉప ఎన్నిక నేపథ్యంలో ఉద్రిక్తత

» తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అరెస్టు.. విడుదల


శ్రీసత్యసాయి జిల్లా రామగిరిలో వైసీపీ వర్గీయుల దాడిలో ధ్వంసంమైన వాహనం


వైసీపీ వర్గీయుల వాహనంలో కొడవలి

ధర్మవరం/రామగిరి/సోమందేపల్లి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండల కేంద్రంలో వైసీపీ, టీడీపీ వర్గీయులు బుధవారం ఘర్షణకు దిగారు. పరస్పరం దాడులు చేసుకున్నారు. దీంతో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి.. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఏడాది క్రితం రామగిరి ఎంపీపీ మీనిగ నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. ఎంపీపీ పీఠాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని వైసీపీ, టీడీపీ ప్రయత్నిస్తున్నాయి. వైసీపీ నాయకులు హరినాథరెడ్డి, రాప్తాడు జడ్పీటీసీ రామాంజినేయులు, లీగల్ సెల్ నాయకులు నాగిరెడ్డి విప్ జారీ కోసం రామగిరి ఎంపీడీఓ కార్యాలయానికి బుధవారం చేరుకున్నారు. వారికి టీడీపీ నాయకులు ఎదురుపడటంతో మాటామాటా పెరిగి ఘర్షణ చోటు చేసుకుంది. తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో ఎస్పీ రత్న, ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ అక్కడికి చేరుకుని ఆందోళనకారులను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వైసీపీ నాయకుల వాహనాలను పోలీసులు తనిఖీ చేసి, కొడవలి, కరపత్రాల బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకు ఇరువర్గాలపై కేసులు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. ఎంపీపీ ఉప ఎన్నిక నేపథ్యంలో 144 సెక్షన్ విధించి, భారీ ఎత్తున బలగాలను మోహరించారు.

కాగా.. ఘర్షణ సమాచారంతో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి అనుచరులతో బెంగళూరు నుంచి రామగిరికి బయలుదేరారు. ఆయనను పోలీసులు సోమందేపల్లి బైపాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై అడ్డుకున్నారు. వాహనాలను తనిఖీలు చేసి ఆయన్ను, అనుచరులను సోమందేపల్లి స్టేషన్‌కు తరలించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని డీఎస్పీ వివరించారు. రెండు గంటల విచారణ అనంతరం సొంత పూచీకత్తుపై ప్రకాశ్ రెడ్డిని విడుదల చేశారు. రామగిరిలో టీడీపీకి బలం లేకపోయినా ఎంపీపీ ఎన్నికల్లో వివాదం సృష్టిస్తోందని, ఎన్నికను ఆపాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. పోలీసులు చోద్యం చూశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలీసుల సూచన మేరకు ప్రకాశ్ రెడ్డి బెంగళూరుకు తిరిగి వెళ్లిపోయారు.


రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిని సోమందేపల్లి స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

చినవెంకన్నకు 4.32 ఎకరాల భూమి విరాళం


భూమి పత్రాలను ఆలయ ఈవో మూర్తికి అందజేస్తున్న కోటేశ్వరరావు

ద్వారకాతిరుమల, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలలోని వేంకటేశ్వరస్వామి(చిన వెంకన్న) ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన కాకుమాను కోటేశ్వరరావు 4.32 ఎకరాలను విరాళంగా అందజేశారు. 2004లో ద్వారకాతిరుమల మండలం సత్తెన్నగూడెం గ్రామంలో ఆయన 12 ఎకరాలు కొనుగోలు చేశారు. ఆ భూమిలో 4.32 ఎకరాలను ఆలయం పేరిట భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం రిజిస్ట్రేషన్ చేయించి, పత్రాలను ఆలయ ఈవో ఎన్వీ సత్యన్నారాయణమూర్తికి బుధవారం అందజేశారు. ఈ భూమిపై వచ్చే ఆదాయంతో ఉపాలయ క్షేత్రపాలకుడైన శివయ్యకు ప్రతి నెలా రుద్రాభిషేకం, కల్యాణం జరిపించాలని కోరారు.

పైన కొబ్బరి బొండాలు.. కింద దూడలు

» వాహనం బోల్తా పడటంతో వెలుగులోకి

నకిరేకల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా లేగ దూడలను అక్రమంగా తరలిస్తున్న వ్యవహారం బుధవారం వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. కాకినాడ జిల్లా తుని నుంచి డీసీఎం వాహనం ట్రాలీపై భాగంలో కొబ్బరి బొండాలు ఉంచి కింది భాగంలో 13 దూడలను తరలిస్తున్నారు. నకిరేకల్ మండలం కడపర్తి గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు ఈ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒక దూడ మృతి చెందిందని ఎస్ఐ సురేష్ తెలిపారు. మిగిలిన దూడలను నల్లగొండలోని గోశాలకు తరలించారు. డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

100 రోజుల్లో 32 % పెరిగిన వక్ఫ్ ఆదాయం: అబ్దుల్ అజీజ్

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా తాను బాధ్యతలు చేపట్టి 100 రోజుల పాలనలో బోర్డు ఆదాయాన్ని 32 శాతం పెంచామని చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. రాష్ట్రంలోని వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక లీగల్ టీం ఏర్పాటు చేసి 162 పెండింగ్ పెండింగ్ కేసులు పరిష్కరించినట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే సుప్రీం కోర్టులో కేసులు జాప్యంపై సీనియర్ న్యాయవాదులను నియమించామని, కర్నూలులో 224.15 ఎకరాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆక్రమణదారులు, అద్దె బకాయిలుదారులు 366 మందికి నోటీసులు అందజేశామని, వీలైనంత త్వరగా వాటిని స్వాధీనం చేసుకోనున్నట్టు పేర్కొన్నారు.

బాలాజీ వికలాంగుల శస్త్ర చికిత్స పరిశోధన మరియు పునరావాస కేంద్రము (BIRRD) ట్రస్ట్ హాస్పిటల్, తితిదే, తిరుపతి
(i) 05 సంవత్సరాల కాలానికి వారంటీతో ఎలక్ట్రికల్ సక్షన్ అపారటస్ (డబల్ జార్) సేకరణ – టెండరు ఐడి: 792970.(NIT Roc.No.TTD-104021 (31)/49/2024-BIRRD) (ii) రెండు సంవత్సరాల కాలానికి ఆర్టిఫిషియల్ లింబ్స్ యొక్క ఫ్యాబ్రికేషన్ కొరకు కన్స్యూమరేబుల్ ఐటమ్స్ (రా మెటీరియల్స్) సేకరణ కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు. టెండరు ఐడి: 792968. (NIT Roc.No.TTD-104021 (31)/54/2024-BIRRD). మరిన్ని వివరాల కొరకు http://tender. apeprocurement. gov.in లేదా www.tirumala.org దర్శించగలరు.
సం/-కార్యనిర్వహణాధికారి
TTD-40021(31)/1/2024-PRO SEC (Adv.No.382) తేది: 26.03.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నం.08/2024-25 to 17/2024-25, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది. 22.03.2025
CPWS పథకాల యొక్క O&M క్రింద రూ.4051.70 లక్షల అంచనా వ్యయంతో జిల్లాలు విజయనగరం (1 పని), ASR (1 పని), తూర్పు గోదావరి (1 పని) & NTR (1 పని), అనంతపురం (6 పనులు) కొరకు, 10 పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరుచున్నారు. టెండర్లను 28.03.2025 నుండి 11.04.2025న మ.03.00 గం.ల వరకు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.tender.apeprocurement.gov.in లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. సంబంధిత అధికారులు: SEs, RWS&S సర్కిల్‌లు, విజయనగరం, కాకినాడ, NTR & అనంతపురం.
సం/- చీఫ్ ఇంజనీర్-II, RWS&S శాఖ, గొల్లపూడి, విజయవాడ
DIPR RO No.15685/CL/ADVT/1/1/2021-22, Dt: 26.03.2025

TUNGABHADRA BOARD: TB DAM
e-Procurement Long Term Tender Notice IFB No.129/2024-25 Dt.26.03.2025
Tender for the work of "Removing of stoplog elements and providing new spillway gate No.19 of TB Dam" is re-invited in respect of HW & HLC Division, TB Dam through 'e-Procurement'.

Bid Document downloading Start Date & Time:	27.03.2025 at 11:00 AM
Bid Document downloading End Date & Time :	11.04.2025 at 3:00 PM
Bid Submission End Date & Time :	11.04.2025 at 5:30 PM
Date of opening of PQ Stage:	11.04.2025 at 6:00 PM
Date of opening of Commercial Stage :	16.04.2025 at 11:00 AM

Further details can be seen @ https://tender.apeprocurement.gov.in
Ph : 08394 - 259114
Fax : 08394 - 259167
Superintending Engineer IB, TB Board, TB Dam

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
Head Office: 10-152/1, Ashoknagar, Bandar Road, Vijayawada-520 007
Lr.No.Proc./M2/KMS-2024-25 Date: 26-03-2025
TENDER NOTICE
ZONAL WISE APPOINTMENT OF TRANSPORT CONTRACTOR FOR TRANSPORTATION OF NEW JUTE GUNNY BAG BALES FROM VARIOUS JUTE MILLS/ GODOWNS LOCATED IN THE STATE OF WEST BENGAL TO VARIOUS DESTINATIONS IN ANDHRA PRADESH FOR A PERIOD OF TWO YEARS FROM APRIL-2025 TO MARCH – 2027 BY AP STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED THROUGH NCDEX e- MARKETS LIMITED (NeML) AUCTION PLATFORM.
Those who are interested to participate in tender should be registered with NCDEX e-Markets Ltd. on their website www.neml.in and can contact the Customer Service Group on phone numbers (+91-22) – 48810500/ 9962059599/ 9032429420 or email: askus@neml.in. Last date for online registration and completion of formalities for submitting the online tenders shall be up to 14.04.2025 by 5.00 PM IST and e- Auction date is on 26.04.2025. For complete details and to download tender documents at free of cost visit www.apscscl.in and www.neml.in.
Sd/- Dr. MANAZIR JEELANI SAMOON, I.A.S. VC & Managing Director



'ఉపాధి'కి ఐదు పనులు

» మూగ జీవాలకు నీళ్ల తొట్టెలు.. పొలాల్లో పంట కుంటలు

» చెరువులు, కాలువల్లో పూడికతీత

» కూలీలకు గరిష్ఠ వేతనానికి చర్యలు: కమిషనర్ కృష్ణ తేజ

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో వచ్చే మూడు నెలల్లో పంచ ప్రాధాన్య పనులు చేపట్టాలని గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, డ్వామా పీడీలను ఆదేశించారు. బుధవారం ఆయన టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. "వేసవిలో మూగ జీవాలను కాపాడుకునేందుకు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి ఊళ్లో పశువులకు నీటి తొట్టెలను ఉపాధి నిధులతో నిర్మించాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పశుసంవర్థక శాఖ ద్వారా 12 వేలకు పైగా పశువుల తొట్టెలు నిర్మించేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించారు. ఈ వేసవిలోనే పొలాల్లో 'పంట కుంటలు' తవ్వేందుకు రైతులను ప్రోత్సహించాలి. 1.55 లక్షల పంట కుంటలను ఈ మూడు నెలల్లో పూర్తి చేసేలా కృషి చేయాలి. చెరువులు, కాలువల్లో పూడికతీత పనులకు మరింత ప్రాధాన్యమివ్వాలి. ఈ పనులన్నీ చేపట్టడంతో పాటు కూలీలకు వేతనాలు గరిష్ఠంగా ఉండేలా డ్వామా పీడీలు కృషి చేయాలి" అని కమిషనర్ సూచించారు.

ఒత్తిడికి గురి కావొద్దు...

'పేదలకు మేలుచేసే పనులను ఉపాధి పథకం ద్వారా చేయాలి. డ్వామా పీడీలు ఒత్తిడికి గురి కావొద్దు. మీమీ స్థాయిల్లో టార్గెట్లు నిర్ణయించుకొని వాటిని పూర్తి చేయండి. పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన సిమెంట్ రోడ్లు, మినీ గోకులాలను ఉగాది రోజు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలి' అని కృష్ణ తేజ చెప్పారు.

పల్లె పుష్కరిణి పనులపైనా...

"రాష్ట్రవ్యాప్తంగా 750 పురాతన కోనేర్లను అభివృద్ధి చేసేందుకు గ్రామీణాభివృద్ధి శాఖ చర్యలు తీసుకుంది. 'పల్లె పుష్కరిణి' పేరుతో పురాతన కోనేర్లలో పూడిక తొలగించి నీటితో నింపాలి. రాష్ట్రవ్యాప్తంగా ఈ పనులనూ ఉపాధి నిధులతో చేపట్టాలి. ఎండిపోయిన మైనర్ ఇరిగేషన్ చెరువుల పనులు కూడా ప్రారంభించి వర్షాకాలం నాటికి పూడిక తీత పూర్తి చేయాలి" అని కమిషనర్, అధికారులకు సూచించారు.



ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

విద్వేషాలు, అసహనాలు

మైనారిటీలకు వ్యతిరేకంగా రాజకీయ నాయకులు చేస్తున్న విద్వేష పూరిత ప్రసంగాలమీద బుధవారం లోక్‌సభలో ఒక ప్రశ్న ఎదురైనప్పుడు కేంద్ర ప్రభుత్వం ఒక తెలివైన సమాధానం చెప్పింది. పెరుగుతున్న విద్వేష వ్యాఖ్యలు, ప్రసంగాలు, వాటి ప్రభావంతో రేగిన కల్లోలాలు, ఘర్షణలకు సంబంధించి మీ దగ్గర ఉన్న సమాచారం ఏమిటి, వాటిని నిలువరించడానికి ఒక విధానాన్ని తెచ్చే ఆలోచన కేంద్రానికి ఏమైనా ఉన్నదా అని సమాజ్‌వాదీ పార్టీ సభ్యుడు ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు కేంద్రమంత్రి కిరణ్‌రిజిజు సమాధానం చెబుతూ, పోలీసులు, శాంతిభద్రతలు రాష్ట్రాల పరిధిలో అంశాలు కనుక తమవద్ద సంబంధిత సమాచారం ఉండదన్నారు. సమాజ్‌వాదీపార్టీ ఎంపీ ప్రశ్న వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉండవచ్చును కానీ, సందర్భం లేకపోలేదు. నెలక్రితం ఇండియా హేట్ ల్యాబ్ ప్రచురించిన నివేదిక, గత ఏడాది దేశంలో వెయ్యికి పైగా విద్వేషప్రసంగాలు జరిగాయని, 2023తో పోల్చితే 74శాతం హెచ్చాయని ఒక విశ్లేషణ చేసింది. రాజకీయ నాయకుల ప్రసంగాల్లో అత్యధికం బీజేపీవారివేనన్నది సారాంశం. ఎన్నికల ప్రచారంలో, ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టి నాయకులు ఓట్లు రాబట్టుకున్న విషయాన్ని ఈ రిపోర్టు విశ్లేషించింది. రాజస్థాన్‌లోని బన్స్‌వారాలో ప్రధాని స్వయంగా 'చొరబాటుదారులు' అని చేసిన వ్యాఖ్యను కూడా ఇది ప్రస్తావించింది. ఈ తరహా ప్రసంగాలకు సంబంధించి మా దగ్గర ఏ లెక్కలూ లేవు, మార్చే విధానమూ లేదు అని కేంద్రం ఇచ్చిన సమాధానం ఆశ్చర్యం కలిగించదు కానీ, విద్వేష వ్యాఖ్యలతో మత రాజకీయాలు చేస్తున్న ఈ నాయకులు, వేరొకరు తమ మీద ఒక చిన్న జోక్ వేసినా సహించలేకపోతూండటం విచిత్రం.

రాజకీయ నాయకులు పరస్పరం ఎంత తీవ్రంగానైనా విమర్శించుకోవచ్చును, ఎక్కడలేని బురదా చెత్తా తెచ్చి పోసుకోవచ్చు, అందులో భాగంగా అసభ్యకరపదజాలమూ వాడవచ్చు. ఆ దుర్భాషలన్నీ సమాజం సహించాల్సిందే తప్ప, తమను మాత్రం ఎవరూ పల్లెత్తు విమర్శచేయకూడదు, అసమ్మతి ప్రదర్శించకూడదు, హాస్యానికి కూడా అనకూడదు. కునాల్ క్రమా అనే ఒక స్టాండప్ కమేడియన్ మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌శిందేను దృష్టిలో పెట్టుకొని ఒక పారడీపాటలో కుట్రదారుగా అభివర్ణించినందుకు శిందే అభిమానులకు ఆగ్రహం కలిగింది. వారు సృష్టించిన విధ్వంసం, చేసిన అవమానకర వ్యాఖ్యలు దేశం యావత్తూ చూసింది. ముంబైలో దశాబ్దాల క్రితం ఆవిర్భవించి, పేరు ప్రఖ్యాతులున్న హాబిటేట్ స్టూడియో నాశనం అయింది. ఇదే సందర్భంలో ముంబై మునిసిపల్ కార్పొరేషన్‌కు ఈ స్టూడియో పలు అతిక్రమణలు, ఉల్లంఘనలు పాల్పడినట్టు గుర్తొచ్చి కూల్చివేతలు జరిపింది. క్రమాకు షూట్ చేసుకొనే అవకాశమిచ్చినందుకు ఆ స్టూడియో తీవ్రంగా నష్టపోయి మూతబడింది. కమేడియన్లతో పాటు, వారికి అండగా ఉన్న, ఆశ్రయం ఇస్తున్న వ్యక్తులూ సంస్థలూ కూడా తమ ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఈ ఉదంతం అర్థం. ఇదంతా శిందే అభిమానులకు అప్పటికప్పుడు పుట్టిన ఆగ్రహమని మొదట్లో అంతా భ్రమపడ్డారు. కానీ, ఇప్పుడు శిందే చేస్తున్న వ్యాఖ్యలను బట్టి, ఆయన ఆదేశాలతోనే ఈ దాడి జరిగిందని కూడా అనుకోవచ్చు. క్రమాని వెంటాడి వేటాడి దేశంనుంచి తరిమివేసే వరకూ నిద్రపోబోమని మహాయుతి నాయకులు అంటున్నారు. విమర్శనీ, అసమ్మతినీ సహించలేనితనం ప్రమాదకరం.

పోలీసులు కేసులు పెట్టినా, సారీ చెప్పమని ముఖ్యమంత్రి నిలదీస్తున్నా, క్రమా గట్టిగానే నిలబడ్డాడు. ఉద్ధవ్ సేన సహజంగానే ఈ వివాదాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటోంది, క్రమా పక్షాన నిలబడింది. క్రమా కామెడీ వెనుక ఏవో కుట్రలున్నాయని, కాసులు ఎక్కడనుంచి వస్తున్నాయో తేలుస్తానని అధికారపక్షం అంటోంది. ఇక, శిందే విషయంలో ద్రోహి, వెన్నుపోటుదారుడు, తిన్నింటివాసాలు లెక్కబెట్టడం ఇత్యాది మాటలు అనేకం దేశం నిన్నమొన్నటివరకూ శివసేన చీలికవర్గాలనుంచే విన్నది. విపక్షపాలిత రాష్ట్రాల్లో ఏక్‌నాథ్‌శిందేలను సృష్టిస్తామని బీజేపీ నాయకులు వ్యాఖ్యానించిన సందర్భాలూ ఉన్నాయి. క్రమా హద్దులు దాటాడా లేదా అన్నది అటుంచితే, ఈ దాడితో శిందేమీద ఆయన చేసిన వెటకారపు వ్యాఖ్యలకు మరింత ప్రచారం వచ్చింది. ససేమిరా సారీ చెప్పనంటూ ఆయన ఇంకొంతమంది నాయకులమీద వ్యంగ్యాస్త్రాలు సంధించే అవకాశమూ దక్కింది. ఈ వ్యవహారం ఎలా ముగుస్తుందన్నది అటుంచితే, ప్రజాస్వామ్యం, భావవ్యక్తీకరణస్వేచ్ఛ, రాజ్యాంగం, హక్కులు ఇత్యాదివి కాస్తంత గుర్తెరిగి, నాయకులు కాస్తంత బాధ్యతగా వ్యవహరించడం అవసరం.

ఇప్పుడు కావాల్సిన లోహియా మార్గదర్శకత్వం

'దార్శనిక నేత, స్వాతంత్ర్య సమర సైనికుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు' అని రామ్ మనోహర్ లోహియాను ఆయన 115వ జయంత్యుత్సవం (మార్చి 23)లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తుచేసుకున్నారు. లోహియా రాజకీయ, సైద్ధాంతిక వారసత్వం నుంచి ఆచరణాత్మక స్ఫూర్తి పొందడానికి ప్రతిపక్షం చేస్తున్న ప్రయత్నాలు, దురదృష్టవశాత్తు, శూన్యం. యూరోప్ నుంచి గ్రహించిన సోషలిస్టు భావజాలాన్ని భారతీయ సమాజానికి అనుగుణంగా రూపొందించి, అమలుపరిచేందుకు ఆయన చేసిన విశేష కృషి విస్తృత స్థాయిలో రాజకీయ శ్రేణులను ప్రభావితం చేయలేకపోవడం ఒక విషాదం.



■ యోగేంద్ర యాదవ్

నరేంద్ర మోదీ గానీ, బీజేపీ సిద్ధాంతకర్తలు గానీ లోహియాను ప్రస్తుతించడం ఇదే మొదటిసారి కాదు. లోహియా భావాలు, అభిప్రాయాలను తమ రాజకీయ ప్రయోజనాలకు వారు తరచు ఉపయోగించుకుంటున్నారు. నెహ్రూను లోహియా ఎంత తీవ్రంగా విమర్శించినా ఒకనాటి జనసంఘ్ అజెండాల విషయంలో ఆయన నెహ్రూతో పూర్తిగా ఏకీభవించేవారు. లోహియా అనుసరించిన కాంగ్రెస్ వ్యతిరేక వాదాన్ని నేటి బీజేపీ, కాంగ్రెస్‌ను విమర్శించేందుకు వినియోగించుకుంటుంది. లోహియా 'ఇంగ్లీష్ బహిష్కరణ' నినాదాన్ని దేశ వ్యాప్తంగా హిందీ విధింపునకు ఉపయోగిస్తున్నారు. బలహీన వర్గాల రాజకీయ అభ్యున్నతికి లోహియా ఇచ్చిన మద్దతు, అందించిన తోడ్పాటును ఇప్పుడు ప్రాబల్య ఓ బీసీలు అధికారాన్ని కైవసం చేసుకునేందుకు వాడుకుంటున్నారు.

లోహియా వారసత్వాన్ని కాపాడుకోవడమనేది ఆయన ఆలోచనల, విధానాల వక్రీకరణలను సరిదిద్దడంతో ప్రారంభమవ్వాలి. కాంగ్రెస్ వ్యతిరేక వాదం అనేది ఒక రాజకీయ తాత్వికత కాదు, పాలక వర్గాల రాజకీయాలను జయించేందుకు అదొక స్వల్పకాలిక ఎత్తుగడ మాత్రమే. భారత జాతీయ కాంగ్రెస్‌లో లోహియా రాజకీయ ప్రస్థానం ప్రారంభమయింది. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ నుంచి నిష్క్రమించాలన్న పలువురు సోషలిస్టు ప్రముఖుల ప్రతిపాదనను ఆయన తొలుత తీవ్రంగా వ్యతిరేకించారు. 1960ల్లో దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రాబల్యం పూర్తి స్థాయిలో ప్రబలిపోయినప్పుడు మాత్రమే ఆయన కాంగ్రెస్ వ్యతిరేక వాదాన్ని ప్రతిపాదించారు.

లోహియా ఆంగ్ల భాషా వ్యతిరేకి కానేకాదు. ఆ భాషను ఆయన అమితంగా ఇష్టపడేవారు. అయితే ఇంగ్లీష్ ఆధిపత్యాన్ని వ్యతిరేకించేవారు. అది ఒక విదేశీ భాష అయినందు వల్ల కాక. భూస్వామ్య జీవన శైలి, వర్గ అసమానతలకు ప్రతినిధిగా ఉన్నందునే ఆంగ్ల భాషను ఆయన వ్యతిరేకించారు. అలాగే ఆయన హిందీ భాషా దురహంకారి కూడా కాదు. అన్ని భారతీయ భాషలను సమరీతిలో అభివృద్ధి పరచాలని ఆయన ఆకాంక్షించేవారు వివిధ భారతీయ భాషలలోని ప్రముఖ రచయితలను లోహియా ఆలోచనలు ప్రభావితం చేయడంలో ఆశ్చర్యమేముంది? ఫణీశ్వర్‌నాథ్ రేణు, రఘువీర్ సహాయ్, సర్వేశ్వర్ దయాళ్ సక్సేనా, విజయ్‌దేవ్ నారాయన్ సాహి (హిందీ), బీరేంద్ర కుమార్ భట్టాచార్య (అస్సామీ), యుఆర్ అనంతమూర్తి, పూర్ణచంద్ర తేజస్వి, పి. లంకేష్, సిద్దలింగయ్య (కన్నడ) మొదలైన రచయితలు తమ సాహితీ సృజనలో లోహియా భావాల నుంచి స్ఫూర్తి పొందినవారే.



భారతదేశ సొంత ఆధునికతకు తాత్విక పునాదులను నిర్మించడమే లోహియా వారసత్వం. సామాజిక, ఆర్థిక సమత సాధనకు నిబద్ధమైన లోహియా కొత్త ప్రగతిశీల రాజకీయాలకు నమూనాను రూపొందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేసే సైద్ధాంతిక ప్రాతిపదికలను లోహియా రాజకీయ చింతన సమకూరుస్తుందనడంలో సందేహం లేదు.

సామాజిక న్యాయానికి సంబంధించిన లోహియా విధానాలు కేవలం ఓబీసీలకు మాత్రమే ప్రాధాన్యమివ్వలేదు. వెనుకబడిన కులాల వారికి ప్రత్యేక అవకాశాలు కల్పించాలన్నది ఆయన వాదన. ఆయన దృష్టిలో వెనుకబడిన లేదా అణగారిన వర్గాలు అంటే ఓబీసీలు, దళితులు, ఆదివాసులతో పాటు మహిళలు కూడా. వీరందరి పురోగతికి ప్రత్యేక అవకాశాలు కల్పించాల్సి ఉన్నదని ఆయన నొక్కి చెప్పేవారు. ఆయన గర్హించిన ఆరు అన్యాయాలలో జెండర్ అసమానత్వం కూడా ఒకటి. ఈ అన్యాయాలను రూపుమాపేందుకు ఏడు విప్లవాల (సప్త క్రాంతి)ను సాధించాలని ఆయన సంకల్పించారు.

వర్తమాన భారతదేశ లౌకికవాద రాజకీయాలకు ఎదురవుతున్న ప్రధాన సవాళ్లలో ఒకటి వాటికి మన సమున్నత నాగరికతా వారసత్వం, జాతీయోద్యమ భావప్రవంతిలో మూలాలు ఉన్న సాంస్కృతిక ప్రాతిపదికలు కొరవడటమే. ప్రగతిశీల సోషలిస్టు రాజకీయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు లోహియా మన సాంస్కృతిక సంప్రదాయాలు, విలువలను ఉపయోగించుకున్నారు. ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య సమైక్యతకు శ్రీరామచంద్రుడు, తూర్పు, పశ్చిమ భారతదేశాల మధ్య ఐక్యతకు శ్రీకృష్ణుడు ప్రతీకలు అని లోహియా భావించారు. పర్యావరణ పరిరక్షణ చైతన్యం ఉద్భవించడానికి చాలా కాలం ముందే మన నదులు కృశించిపోతున్న పరిస్థితుల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.. సోషలిస్టు భావాలను వివరించేందుకు ఈశోపనిషత్తులోని నచికేతుడి కథను ఆధారంగా చేసుకునేవారు. భారతీయ దర్శనాలు, ఇతిహాసాలు, కావ్యాలపై లోహియా విలక్షణ భావాలు ఎమ్ఎఫ్ హుస్సేన్‌తో సహా ఎంతో మంది కళాకారులను ఉత్తేజపరిచాయి.

హిందూ మత సంకుచితత్వంపై తన విమర్శను వశిష్ఠుడు, వాల్మీకిల ద్వారా లోహియా వ్యక్తపరిచారు. అగ్రవర్ణ హిందువుల సంకుచిత వైఖరులకు వశిష్ఠుడు ప్రతినిధి అని ఆయన భావించారు. హిందూ ధర్మంలోని ఉదారవాద సంప్రదాయానికి వాల్మీకి ప్రతినిధి అని ఆయన పేర్కొన్నారు. అంతర్గత సంస్కరణలకు, న్యాయసాధనకు, బాహ్య ప్రభావాలను సాదరంగా ఆహ్వానించేందుకు ఈ సంప్రదాయం దోహదం చేస్తుందని లోహియా అన్నారు. హిందూ వెర్సెస్ ముస్లిమ్ లేదా క్రిస్టియన్ అనే సంవాదంలోని కీలక అంశం హిందూ ధర్మంలోని రెండు భావప్రవంతుల మధ్య ఘర్షణే అని లోహియా అన్నారు. హిందూ ధర్మ చింతన, జీవన వ్యవహారాలలో ఉదారవాద సంప్రదాయం ప్రబలంగా ఉన్నప్పుడు భారత్ సమున్నత నాగరికతా శిఖరాలను అధిరోహిస్తుంది. ఔదార్య రహితమైన హిందూ ధర్మం ఒక జాతిగా, ఒక నాగరికతగా భారతదేశ క్షీణతను సూచిస్తుందని లోహియా అభిప్రాయపడ్డారు.

లోహియా వారసత్వం భారతదేశ సొంత ఆధునికతకు తాత్విక పునాదులను నిర్మించడమే. మార్క్సిజంతో సహా యూరోప్ కేంద్రిత పాశ్చాత్య సిద్ధాంతాలను ఆయన నిశితంగా, నిష్కర్షగా విమర్శించారు. అదే సమయంలో మన మహోన్నత గతం గురించిన భ్రమల్లో ఆయన ఏ మాత్రం చిక్కుకోలేదు. సామాజిక, ఆర్థిక సమత సాధనకు నిబద్ధమైన లోహియా కొత్త ప్రగతిశీల రాజకీయాలకు నమూనాను రూపొందించారు. ఆయన సూత్రీకరణలు అన్నీ కాల పరీక్షకు నిలిచేవి కానప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో మన సమున్నత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకునేందుకు దోహదం చేసే సైద్ధాంతిక ప్రాతిపదికలను లోహియా రాజకీయ చింతన సమకూరుస్తుందనడంలో సందేహం లేదు.

(వ్యాసకర్త 'స్వరాజ్ ఇండియా' అధ్యక్షుడు)

కోర్టులతో జలవివాదాలు పరిష్కారమౌతాయా?

కేసు ఓడినవాడు కోర్టు వద్దనే ఏడిస్తే, కేసు నెగ్గినవాడు కూడా అప్పుల పాలై ఇంటికొచ్చి ఏడ్చినాడనేది సామెత. ఈ సూత్రం అంతర్ రాష్ట్ర జల వివాదాలకూ అన్వయమవుతుంది. కృష్ణా బేసిన్‌లోని రాష్ట్రాల మధ్య వివాద పరిష్కారానికి 2004లో నియామకమైన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ 2013లో తుది తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు తమకు సమ్మతం కాదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టు తలుపు తడితే, నోటిఫై కాకుండా స్టే విధించింది. పదేళ్లయినా అది అలాగే ఉంది. ఫలితంగా 1975లో ఇచ్చిన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు నేటికీ అమలులో ఉంది. అదే విధంగా ఒడిషా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య మహానది జల వివాదమూ ఏళ్ల తరబడి నానుతోంది. తుదకు ఒడిషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య వంశధార నదీ జలాల వివాద పరిష్కారానికి నియామకమైన ట్రిబ్యునల్ 2017లో తాత్కాలిక తీర్పు ఇస్తూ, వంశధార నదిపై నేరెడి వద్ద ఆంధ్రప్రదేశ్ బ్యారేజీ నిర్మించుకోవచ్చని చెప్పింది. దీనిపై 2019లో ఒడిషా సుప్రీంకోర్టుకెక్కింది. తుదకు ట్రిబ్యునల్ 2021లో తుది తీర్పు ఇచ్చినా, సుప్రీంకోర్టు విధించిన స్టే ఇంకా కొనసాగుతోంది. వంశధారపై నేరెడి వద్ద బ్యారేజీ నిర్మించి సైడ్‌వేర్ కడితే కేవలం 40 కోట్ల రూపాయల వ్యయంతో వంశధార–నాగావళి నదుల అనుసంధానం సులభంగా జరిగిపోతుంది. కావేరీ నదిపై నియామకమైన ట్రిబ్యునల్ తీర్పు కూడా సమస్యను పరిష్కరించలేకపోతే తుదకు సుప్రీంకోర్టు జోక్యంతో తాత్కాలిక ఉపశమనం లభించింది. అయినా అప్పుడప్పుడూ కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తుతున్నాయి. ఏ నదీ జలాల వివాదమైనా ట్రిబ్యునల్స్, కోర్టుల తీర్పు కన్నా సామరస్యంగా పరస్పరం ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో వ్యవహరిస్తే పరిష్కారం లభిస్తుంది.

ఇదంతా ఎందుకంటే.. తెలంగాణ, అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం నేడు తారస్థాయికి చేరింది. రెండు రాష్ట్రాల్లో కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వాలు రెచ్చగొట్టే ధోరణి పక్కన పెట్టినా, రెండు రాష్ట్రాల్లోని ప్రతిపక్షాలు ఆయా ప్రభుత్వాలకు పొగ పెట్టడం ఎక్కువైంది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం బేసిన్‌లోని ప్రాజెక్టులను యాజమాన్య బోర్డుకు అప్పగించడంపై స్టే కోరుతూ సుప్రీంకోర్టు కెక్కింది. బహుశా నిత్యం భావోద్వేగాలు రెచ్చగొట్టే కేసీఆర్ వైఖరికి కౌంటర్ కావచ్చునేమో! గతంలో ట్రిబ్యునల్స్ తీర్పుల అంశంలో ఏం జరిగిందో గమనంలోకి తీసుకోకుండా తెలంగాణలోని అధికార, ప్రతిపక్షాల నేతలు వ్యవహరిస్తున్నారు. మున్ముందు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుతోనే తెలంగాణ సాగునీటి సమస్యలు పరిష్కారమౌతాయని రాష్ట్ర ప్రజలకు భ్రమలు కల్పిస్తున్నారు. అత్తకిచ్చిన ముంత తలాకిటనే ఉందనే అంశం మరచిన కోడలిలా ఉంది ఈ వ్యవహార శైలి. ట్రిబ్యునల్ తీర్పు అంశంలో ఆంధ్రప్రదేశ్ కూడా ప్రాజెక్టుల అప్పగింతపై తాము తొక్కిన దారినే ఎంచుకోదని గ్యారంటీ ఏమిటి? ఇలా ఒకరికొకరు పోటీ పెంచుకుంటూ పోతే దీనికి పరిష్కారం ఎక్కడ? రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సామరస్యం కొరవడినందున కలిగే దుష్ఫలితాలకు ఈ నీటి సంవత్సరం కృష్ణానదికి వచ్చిన వరద జలాలే నిదర్శనం.



రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలతో గొంతెండిపోతున్న అటు దక్షిణ తెలంగాణ, ఇటు రాయలసీమ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ ఏడాది వరద వెల్లువెత్తినా ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడంతో ఇప్పుడు తాగునీటికి కూడా కటకటలాడవలసి వస్తోంది. రెండు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన వారి కుట్రలను ప్రభుత్వాలు ప్రజల ముందు బహిర్గతం చేయాలి.

ఈ ఏడాది శ్రీశైలం జలాశయానికి 1600 టీయంసీలు నీళ్లు వస్తే, రెండు రాష్ట్రాల మధ్య సామరస్యం, సమన్వయం కొరవడినందున ప్రకాశం బ్యారేజీ నుంచి 860 టీయంసీల నీళ్లు సముద్రం పాలయ్యాయి. ఇప్పుడు నాగార్జునసాగర్‌లో ముప్పయి, శ్రీశైలం జలాశయంలో ముప్పయి టియంసిల నీళ్లు కూడా లేవు. ఈ వేసవిలో జంట నగరాల దాహార్తికి సాగర్ నుంచి పంపింగ్ చేసే సన్నాహాల్లో తెలంగాణ ప్రభుత్వం ఉంది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పు మేరకు శ్రీశైలం, సాగర్ జలాశయాల్లో 150 టీయంసీలు క్యారీ ఓవర్ కింద నిల్వ చేసుకొనే అవకాశం ఉన్నా, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు చేజార్చుకున్నాయి. తాము చెప్పినా, బోర్డు చెప్పినా తెలంగాణ వినిపించుకోకుండా శ్రీశైలం జలాశయం నుంచి విద్యుదుత్పత్తి కోసం విచ్చలవిడిగా నీళ్లు వదిలేసిందని ఆంధ్రప్రదేశ్ కూడా సుప్రీంకోర్టు తలుపు తట్టింది. ఇప్పుడు రెండు కేసులు ఒకటిగా విచారణకు వచ్చాయి. వాస్తవం ఇలా కళ్ల ముందు ఉంటే కేసీఆర్‌కు చెందిన మీడియా రోజూ ఆంధ్రప్రదేశ్ విద్యుదుత్పత్తి కోసం శ్రీశైలం జలాశయం నుంచి కిందకు నీళ్లు వదిలిందని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని కథనాలు వండి వార్చింది. ఇప్పటికి కూడా తెలంగాణలో బీఆర్ఎస్ నేతలు ఈ ఏడాది పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 250 టీయంసీలు ఆంధ్రప్రదేశ్ తీసుకోవడం గురించి తమ ప్రసంగాల్లోనే కాకుండా, మీడియా లోనూ విమర్శలు చేస్తున్నారు. కానీ 860 టీయంసీల నీళ్లు ఎందుకు సముద్రం పాలయ్యాయో ఆలోచించడం లేదు. ఘోరమైన ఓటమి నుంచి తట్టుకొని నిలబడేందుకు ఇప్పుడు కూడా భావోద్వేగాల అస్త్రాన్ని కేసీఆర్ ప్రయోగించడమే విషాదం. ఈ అంశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకెక్కింది! సకాలంలో జాగ్రత్త పడకపోతే వేసవి కాలంలో తాగునీటికి తంటాలు తప్పవని రెండు రాష్ట్రాలు గుర్తించాలి. కేసీఆర్ ట్రాప్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం పడితే దీర్ఘకాలికంగా కూడా రెండు రాష్ట్రాల జలవివాదాలు సామరస్యంగా పరిష్కారం కావు.

గమనార్హమైన అంశమేమంటే తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి పార్టీ నేతలు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సామరస్యం కుదరనీయకుండా నిరాధారమైన ఆరోపణలతో రెచ్చగొట్టే వ్యాఖ్యానాలు చేస్తున్నారు. తెలంగాణకు చెందిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాయలసీమ ఎత్తిపోతల పథకం వీరికి దొరికాయి. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు పర్యావరణ అనుమతులు నిరాకరించడంపై వైసీపీ నేతలు నానా యాగీ చేస్తున్నారు. ఈ అంశంలో ఇప్పటికిప్పుడు కూటమి ప్రభుత్వం చేయగలిగిందేమీ లేదు. గతంలోనే ఇందుకు చెందిన రికార్డులు సమర్పించి ఉండాలి. 2019లో జగన్ సూచనల మేరకు కర్నూలు చీఫ్ ఇంజనీర్ పంపిన ప్రతిపాదన ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం విస్తరణగా ఉంది. అప్పటినుంచి ఈ పథకం అమలు జరిగి ఉంటే ఇన్ని తిప్పలు ఉండేవి కావు. అనంతపురం, చిత్తూరు జిల్లాలకు ప్రయోజనకారిగా ఉండేది. తెలంగాణలో 2013లో జూరాల నుంచి 70 టీయంసీలు తరలింపునకు కిరణ్‌కుమార్‌రెడ్డి జీవో ఇస్తే దాన్ని, 180 కిలోమీటర్ల కింద శ్రీశైలం జలాశయం నుంచి 90 టీయంసీలు తరలించే విధంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కేసీఆర్ శ్రీకారం చుట్టి, ఇది పాత ప్రాజెక్టుగా ఆమోదముద్రకు యత్నించారు. ఆ మాత్రం జగన్‌కి తట్టనందున పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణగా చేపట్టి, కొత్త ప్రాజెక్టుగా తయారు చేశారు. తుదకు ప్రాజెక్టు నిర్మాణం మొదలుపెట్టే ముందు కేంద్ర జల సంఘానికి సమగ్రమైన డీపీఆర్ పంపలేదు. పైగా పంపిన డీపీఆర్ కూడా తిరిగి వచ్చింది. కేసీఆర్‌తో ఒక వైపు స్నేహం చేసిన జగన్, ఆయన ట్రిక్కులు ఆకళింపు చేసుకోలేకపోయారు. మరోవైపు తెలంగాణకు అనుకూలంగా ట్రిబ్యునల్ నియామకానికి అనుమతి ఇచ్చి, ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం తీరని అపకారం చేశారు. అదంతా మరచి ఇప్పుడు వైసీపీ నేతలు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. ఇప్పుడు ఏమైంది? అటు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు దిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌లకు కేంద్రం జల సంఘం కొర్రీలు వేసింది. ఇటు రాయలసీమ ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు లేకుండా పోయాయి. ప్రతి అంశానికి తెలంగాణ ప్రభుత్వం అప్పుడూ ఇప్పుడూ ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకు ఆగమంటున్నది. ట్రిబ్యునల్ తీర్పు ఏ విధంగా ఉంటుందో పక్కన పెడితే, బేసిన్‌లోని ప్రాజెక్టులు బోర్డుకు అప్పగింతపై తెలంగాణ స్టే కోరినట్లే, ఆంధ్రప్రదేశ్ కూడా కోర్టు కెడితే... దీనికి అంతం ఎక్కడ?

వాస్తవం చెప్పాలంటే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలు జటిలమవుతున్నాయి. దీనికి తోడు భావోద్వేగాలు జత కలవడంతో పీటముడి రోజురోజుకూ బిగుసుకుంటోంది. ఈ పరిస్థితి దీర్ఘకాలం కొనసాగడం రెండు రాష్ట్రాల అభివృద్ధికి క్షేమం కాదు. పైగా ఈ వివాదాలతో గొంతెండిపోతున్న అటు దక్షిణ తెలంగాణ, ఇటు రాయలసీమ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ ఏడాది వరద వెల్లువెత్తినా ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడంతో ఇప్పుడు తాగునీటికి కూడా కటకటలాడవలసి వస్తోంది. రెండు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిన వారి కుట్రలను ప్రభుత్వాలు ప్రజల ముందు బహిర్గతం చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గురించి చెబుతూ తొలుత జూరాల నుంచి ఎత్తిపోతలు పెట్టిన పథకాన్ని శ్రీశైలం జలాశయానికి మార్చి వివాదాస్పదం చేసింది కేసీఆర్ ప్రభుత్వం కాదా? అని సరైన కోణంలో ఎదురు దాడి చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కూడా ముచ్చుమర్రి నుంచి పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణగా మార్పు చేసి వివాదాస్పదం చేసింది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని చెప్పే నేత కూటమి ప్రభుత్వంలో కన్పించడం లేదు.

• వి. శంకరయ్య
విశ్రాంత పాత్రికేయులు

హిందూత్వకు 'ఫాసిజం' నప్పుతుందా?

కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) 24వ మహాసభల తీర్మానం ముసాయిదాలో "కేంద్ర ప్రభుత్వం నయా ఫాసిస్టు స్వభావాన్ని వ్యక్తం చేస్తున్నది" అని పేర్కొనడంతో, ఫాసిజం, నయా ఫాసిజం, నాజిజంల మీద మేధోరంగంలో కొత్త చర్చ మొదలైంది. నేరుగా 'ఫాసిస్టు' అనకుండా 'కొత్త ఫాసిస్టు స్వభావం' అనడంపై కాంగ్రెస్‌తో పాటు సీపీఐ సైతం సీపీఎంను తప్పుపడుతున్నాయి.

ఇతరులు ఛాందసం అనుకున్నా సరే భూస్వామ్య సమాజానికి తనకంటూ కొన్ని విలువలు వుంటాయి. పెట్టుబడీదారీ వ్యవస్థకు మాత్రం లాభాలే ముఖ్యం. అదే దాని సంస్కృతి, అదే దాని విలువ. లాభం వస్తుంది అనుకుంటే తమను ఉరివేసే తాళ్ళను సైతం పెట్టుబడిదారులు అమ్మకానికి పెట్టగలరు. నిరంతరం ఉత్పత్తి పెరుగుతుండాలి, పెరిగిన ఉత్పత్తిని అమ్మడానికి నిరంతరం మార్కెట్ విస్తరిస్తుండాలి. విస్తరించిన మార్కెట్ డిమాండ్‌ను అందుకోవడానికి మళ్ళీ ఉత్పత్తిని పెంచుకుంటూ పోవాలి. ఎక్కడా ఆగడానికి వీల్లేదు. ఆగితే ఖేల్ ఖతం! గతంలో సెల్‌ఫోన్ల మార్కెట్‌ను ఏలిన నోకియా, బ్లాక్‌బెరీ, మోటరోలా బ్రాండ్లు ఇప్పుడు ఎక్కడా? పోంటియాక్ కార్లు ఎక్కడా? యాహూ సెర్చ్ ఇంజిన్ ఎక్కడా? కింగ్ ఫిషర్ ఏర్‌లైన్స్, కొడాక్ కెమెరాలు, సోనీ వాక్‌మెన్లు ఇప్పుడు వెతికినా కనిపించవు. పరుగు ఆపేస్తే మహామహా బ్రాండ్లు కూడా అలా అంతమైపోతాయి.

తమ ప్రాచుర్యం, బ్రాండ్ ఇమేజ్ పెరిగి మార్కెట్ విస్తరిస్తుందనుకుంటే పెట్టుబడిదారులు ఏ వేషమైనా వేయగలరు. ఒక దశలో అత్యంత ఆధునికులుగా, హేతువాదులుగా, మతరహితులుగా దర్శనమివ్వగలరు. జనాన్ని పెద్ద సంఖ్యలో కదిలించడానికి మతం పనికివస్తుంది అనుకుంటే ఇంకో దశలో వాళ్ళే సమాజంలో ఛాందసాన్ని, మూఢనమ్మకాలను పెంచిపోషించగలరు. ఇప్పుడు భారీ పెట్టుబడిదారులు (వీరినే మనం మెగా కార్పొరేట్లు అంటున్నాం) ఇదే చేస్తున్నారు. తమ లాభాల కోసం ప్రజల్లో మతతత్వాన్ని రెచ్చగొడుతున్నారు. వాళ్ళ ఓట్లను ఆకర్షించి తమ అనుకూలుర్ని ఎన్నికల్లో గెలిపించుకుని వారి ద్వారా తమ ప్రయోజనాలను నెరవేర్చుకుంటున్నారు. మన వర్తమాన వ్యవస్థను సాంకేతికంగా 'కార్పొరేట్ మతతత్వ నియంతృత్వం' అంటే గానీ తత్త్వం బోధపడదు (Corporate Communal Dictatorship – CCD).

ఇప్పటి కేంద్ర ప్రభుత్వం, దాని పాలనా తీరుని మెచ్చుకునేవారు ఉన్నట్లే నచ్చని వారూ వుంటారు. నచ్చనివారు దీన్ని ఫాసిస్ట్ అంటున్నారు. ఆ మాటను కాంగ్రెస్సూ అంటున్నది, కమ్యూనిస్టులూ అంటున్నారు. ఫాసిజం ఇటాలియన్ పదం. అది ముస్సోలినీ నియంతృత్వాన్ని విమర్శించడానికి ఇటలీ కమ్యూనిస్టులు పెట్టిన పేరు అని చాలామంది అనుకుంటారు. నిజం అదికాదు. ముస్సోలిని సగర్వంగా తనకుతానుగా పెట్టుకున్న పేరు అది. 'ఫాసియో' అంటే ఇటలీ భాషలో కట్టెల మోపు అని అర్థం. ఆ తరువాత జర్మనీలో హిట్లర్ నియంతగా మారాడు. తన పాలనకు నాజీ అని పేరు పెట్టాడు. నాజీ అంటే జర్మనీ భాషలో 'జాతీయ సోషలిజం' అని అర్థం. బీజేపీ కూడా తొలి రోజుల్లో జాతిపిత గాంధేయ సోషలిజం అనేది.

ఫాసిజం, నాజిజం రెండూ నియతృత్వ పాలనలే. అయినప్పటికీ రెండింటి మధ్య చాలా తేడాలున్నాయి. ఆరెస్సెస్ వ్యవస్థాపకులైన హెడ్గేవార్ మీద ముస్సోలినీ ప్రభావం ఉండింది. రెండవ సర్ సంఘ్ చాలక్ అయిన ఎంఎస్ గోల్వార్కర్ హిట్లర్‌ను ఎక్కువగా అభిమానించేవారు. స్వచ్ఛ జాతీయవాదాన్ని ప్రతిపాదిస్తూ 1939లో గోల్వార్కర్ రాసిన 'We, or Our Nationhood Defined' పుస్తకం 1935లో జర్మనీలో హిట్లర్ తెచ్చిన నూరెంబర్గ్ చట్టాల నుండి ప్రత్యక్షంగా ఉత్తేజాన్ని పొందినదే. ఇటలీ ఫాసిజంలో మైనారిటీ మత సమూహాలను అణచివేయాలనే అంశం లేదు; కనీసం మొదట్లో లేదు. హిట్లర్ కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపులు పెట్టాడు, మన దేశంలో డిటెన్షన్ సెంటర్స్ పెట్టారు. ఈ నేపథ్యంలో ఇప్పటి ఇండియా ప్రభుత్వ స్వభావాన్ని అభివర్ణించడానికి ఫాసిజం కన్నా నాజిజమే దగ్గరగా ఉంటుంది.

ఫాసిజం, నాజిజం రెండూ నియతృత్వ పాలనలే. అయినప్పటికీ రెండింటి మధ్య చాలా తేడాలున్నాయి. ఆరెస్సెస్ వ్యవస్థాపకులైన హెడ్గేవార్ మీద ముస్సోలినీ ప్రభావం ఉండింది. రెండవ సర్ సంఘ్ చాలక్ అయిన గోల్వార్కర్ హిట్లర్‌ను ఎక్కువగా అభిమానించేవారు. స్వచ్ఛ జాతీయవాదాన్ని ప్రతిపాదిస్తూ 1939లో గోల్వార్కర్ రాసిన పుస్తకం 1935లో జర్మనీలో హిట్లర్ తెచ్చిన నూరెంబర్గ్ చట్టాల నుండి ఉత్తేజాన్ని పొందినదే. ఇటలీ ఫాసిజంలో మైనారిటీ మత సమూహాలను అణచివేయాలనే అంశం లేదు; కనీసం మొదట్లో లేదు.



ఇటలీలో ముస్సోలిని ఫాసిజం అన్నట్టు, జర్మనీలో హిట్లర్ నాజిజం అన్నట్టు, మన దేశంలో సంఘపరివారం 'హిందూత్వ' అనే పేరును ఇష్టంగా పెట్టుకుంది. చాలామందికి మతానికీ, మతతత్వానికీ తేడా తెలియనట్లే హిందుకూ హిందూత్వకూ తేడా తెలీదు. మతం అంటే దేవుని మీద విశ్వాసం. మతతత్త్వం అంటే ఇతర మతస్తుల మీద అసహనం. మతం వ్యక్తిగతం, మతతత్త్వం రాజకీయార్థిక వ్యవహారం.

అతివాద హిందూ ప్రతినిధి అయిన దామోదర్ సావర్కర్ ఇటలీ ఫాసిజం నుండి ఉత్తేజాన్ని పొంది 1922లో 'హిందూత్వ' సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. హిందూత్వ అనగానే తమని నిందిస్తున్నారని సాధారణ హిందువులు అపోహపడితే తమ ఉనికికి ముప్పు వస్తుందని రాజకీయ పార్టీలు జంకుతుంటాయి. మెజారిటీ మతతత్వ నియంతృత్వాన్ని సంబోధించడానికి కొందరు 'కాషాయ', 'బ్రాహ్మణీయ' అనే పదాలను వాడుతున్నారు. బ్రాహ్మణులు, కాషాయాంబరధారులు అందర్నీ నియంతల జాబితాలో వేసేస్తే మేలుకన్నా కీడే ఎక్కువగా జరుగుతుంది.


ఇండియా కమ్యూనిస్టు పార్టీల్లో మొదటినుండీ ఒక ఇబ్బంది వుంది. మత వ్యవస్థలోనూ పీడితులు పీడకులు వుంటారని అవి గుర్తించలేదు. గుర్తిస్తే పీడితుల పక్షాన ఉంటామని ప్రకటించాల్సి ఉంటుంది. అలా ప్రకటిస్తే పీడక సమూహం తమను వదిలి వెళ్ళిపోతుందని వాళ్ళ భయం. మతవ్యవస్థలో పీడితుల పక్షం వహించలేవు; పీడకుల పక్షం వహిస్తామని చెప్పుకోలేవు. ఇలాంటి ఇరకాటం నుండి బయటపడడానికి మతంలో వర్గం లేదని చాలాకాలం బుకాయించాయి. మతం ఒక్కటే కాదు, కులం, తెగ, భాష, ప్రాంతం, వర్ణం, లింగం అన్నింటిలోనూ వర్గం వుంటుంది. వర్గం సర్వాంతర్యామి. ప్రతిదేశంలోనూ పాలక మతం ఉన్నట్టే పాలిత మతం కూడా ఉంటుంది.

నిజ జీవిత ఉత్పత్తి, పునరుత్పత్తులే చరిత్ర గమనాన్ని నిర్ణయించే అంశం అనేది మార్క్సిస్టుల అవగాహన. దీనినే పునాది అంటారు. దీనితో పాటు ఉపరితలం కూడ వుంటుంది. రెండూ విడిగా ఉండవు. పునాది ఉపరితలాల్లో ప్రధానమైంది నిస్సందేహంగా పునాదే. దాని అర్థం ఉపరితలానికి తావులేదని కాదు. రెండూ ఒక అన్యోన్య సంబంధంలో ఉంటూ, ఒకదాన్ని మరొకటి నిరంతరం ప్రభావితం చేస్తుంటాయి. సాంకేతిక భాషలో చెప్పాలంటే, పునాదీ ఉపరితలం నిరంతరం గతితార్కిక సంబంధంలో ఉంటాయి.

గడిచిన ఏడేళ్ళలో కేంద్ర ప్రభుత్వం మీద సీపీఎం అంచనా మారుతూ వచ్చింది. 2018 ఏప్రిల్ 18–22 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన సీపీఎం 22వ మహాసభల్లో "నిరంకుశ హిందూత్వ సాగిస్తున్న మతతత్వ దాడులు ముందుకు వస్తున్న ఫాసిస్టు ధోరణులను ప్రదర్శిస్తున్నాయి" అని తీర్మానించారు. 2022 ఏప్రిల్ 6–10 తేదీల్లో కన్నూర్‌లో జరిగిన 23వ మహాసభల్లో "మోదీ ప్రభుత్వం ఆరెస్సెస్ ఫాసిస్టిక్ ఎజెండాను అమలు చేస్తున్నది" అని పేర్కొన్నారు. 2025 ఏప్రిల్ 26న మధురైలో జరుగనున్న 24వ మహాసభల ముసాయిదా తీర్మానంలో కేంద్ర ప్రభుత్వం మీద విమర్శ తీవ్రతను పెంచారు. "మితవాద హిందూత్వ ఎజెండాను ముందుకు తీసుకునిపోవడానికీ, ప్రతిపక్షాలనూ, ప్రజాస్వామ్యాన్నీ అణగదొక్కడానికీ అనుసరిస్తున్న నియంతృత్వ పద్ధతులు నయా ఫాసిస్టు స్వభావాన్ని వ్యక్తం చేస్తున్నాయి" అని పేర్కొన్నారు. డొంకతిరుగుడు లేకుండా స్పష్టంగా 'ఫాసిస్టు' అనవచ్చుగా అని కాంగ్రెస్, సీపీఐ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి.

1970ల నాటి ఎమర్జెన్సీ కాలంలో ఆనాటి ప్రతిపక్ష నాయకులందరూ అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని 'హిట్లర్' అని నేరుగా విమర్శించేవారు. జయప్రకాశ్ నారాయణ, అటల్‌బిహారీ వాజ్‌పాయి, జార్జ్ ఫెర్నాండెజ్, మురార్జీ దేశాయి, ఎల్‌కె అద్వానీ, నానీ పాల్కీవాల తదితరులు ఆమెను అలా విమర్శించినవారి జాబితాలో ఉన్నారు. ఇప్పటి కేంద్ర ప్రభుత్వం ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ నాటికన్నా మెరుగ్గా వుందా? ఘోరంగా వుందా? అనేది కీలక ప్రశ్న. ఇదే ఇప్పుడు చర్చనీయాంశం. రాబోయే మహాసభల్లో సీపీఎం నాయకత్వం దానికి వివరంగా సమాధానం చెప్పవచ్చు.

■ డానీ
సామాజిక విశ్లేషకులు





చెమిర్చిన కళ్లు

కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాదంతో రైతుల గుండెల్లో ఆరని మంటలు

సరుకు నిల్వ ఉన్నా ఇన్సూరెన్స్ పునరుద్ధరించని యాజమాన్యం

ఇప్పటికే రూ.6.63 కోట్ల అప్పు.. మరో రూ.10 కోట్ల రుణానికి దరఖాస్తు



కోల్డ్ స్టోరేజీ భవనం నుంచి వస్తున్న పొగ (ఇన్‌సెట్‌లో) ఆరని మంటలు



కుప్పకూలిన భవనంలోని ఓ భాగం

- రైతుల బాండ్లను తాకట్టు పెట్టి భారీ రుణాలు
- అదే డబ్బు అధిక వడ్డీకి తిరిగి రైతులకు..
- పరిమితికి మించి స్టోరేజీలో సరుకు నిల్వ
- స్టాక్, మూవ్‌మెంట్ రిజిస్టర్లు మాయం
- ప్రభుత్వం న్యాయం చేయాలని రైతుల వేడుకోలు

తప్పుల మీద తప్పులు.. అప్పుల మీద అప్పులు.. జగ్గయ్యపేటలోని తిరుమలగిరి కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం చేసిన నిర్వాకాల కారణంగా రైతుల గుండెల్లో ఆరని మంటలు రేగుతున్నాయి. రైతుల పేరిట బ్యాంకుల్లో రూ.కోట్ల రుణాలు తీసుకోవడం, తిరిగి వారికే వాటిని అధిక వడ్డీకి అప్పుగా ఇవ్వడం, దొరికిన ప్రతిచోటా రుణాలు తీసుకోవడం, కనీసం ఇన్సూరెన్స్‌ను కూడా పునరుద్ధరించకపోవడం, పరిమితికి మించి సరుకును నిల్వ చేయడం వంటి యాజమాన్య నిర్లక్ష్య వైఖరుల కారణంగా ఇప్పుడు అమయాక అన్నదాతలు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది.

(ఆంధ్రజ్యోతి, జగ్గయ్యపేట) : తిరుమలగిరి అగ్రి కోల్డ్ స్టోరేజీ యాజమాన్య నిర్వాకం కారణంగా మిర్చి రైతులు సర్వం కోల్పోయారు. నష్టాన్ని పూడ్చే అన్ని దారులూ వారికి మూసుకుపోయాయి. ఇన్సూరెన్స్‌కు కూడా దరఖాస్తు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. అగ్ని ప్రమాదం సంభవించక ముందే ఇన్సూరెన్స్ గడువు పూర్తై పోయింది. యాజమాన్యం ఇన్సూరెన్స్‌ను పునరుద్ధరించకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీంతో పాటు నిర్వాహకులు ఇబ్బడిముబ్బడిగా చేసిన అప్పులు, పంటపై రుణం కోసం దరఖాస్తు చేసుకోవడం వంటివి రైతులను తీవ్రంగా నష్టపరిచేలా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగి కోల్డ్ స్టోరేజీ ప్లాంట్ నిర్వాహకుల నుంచి డబ్బు కట్టిస్తేనే రైతులకు న్యాయం జరుగుతుంది. మార్కెటింగ్ శాఖ గణాంకాల ప్రకారం.. తిరుమలగిరి అగ్రి కోల్డ్ స్టోరేజీలో 385 మంది రైతులు తమ మిర్చి పంటను ఉంచారని తెలుస్తోంది. వత్సవాయి మండలంలోని భీమవరం, మక్కపేట, మంగొల్లు, శింగవరం తదితర గ్రామాలతో పాటు తెలంగాణాలోని దొండపాడు గ్రామం మిగతా 6లో..

రిజిస్టర్లు మాయం

కోల్డ్ స్టోరేజీలో అనధికారికంగా కూడా సరుకును నిల్వ చేసినట్టుగా తెలుస్తోంది. స్టోరేజీ రిజిస్టర్లతో పాటు మూవ్‌మెంట్ రిజిస్టర్లను కూడా యాజమాన్యం మాయం చేసింది. దీంతో అనేక అనుమానాలు కలుగుతున్నాయి. యాజమాన్యం అనధికారికంగా పరిమితికి మించి నిల్వలు ఉంచినట్టుగా అనుమానాలు నెలకొంటున్నాయి. కోల్డ్ స్టోరేజీ సామర్థ్యం కేవలం 80 వేల టిక్కీలకే సరిపోతుంది. మొత్తం ఎకరం భూమిలో 40 సెంట్ల విస్తీర్ణంలో కోల్డ్ స్టోరేజీని నిర్మించారు. పరిమితికి మించి మిర్చిని నిల్వ ఉంచిన విషయం వెలుగులోకి రాకుండా ఉండేందుకు యాజమాన్యం రిజిస్టర్లను మాయం చేసిందని తెలుస్తోంది.

అందిన ప్రతిచోటా అప్పు

కోల్డ్ స్టోరేజీ ప్లాంట్ యాజమాన్యం అందిన ప్రతిచోటా అప్పులు చేసిందని తెలుస్తోంది. ఒక జాతీయ బ్యాంక్ నుంచి రూ.6.63 కోట్ల అప్పును తీసుకున్నట్టు సమాచారం. ఈ అప్పుతో పాటు మరో రూ.10 కోట్ల రుణాన్ని తీసుకోవటానికి దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. రైతులు కోల్డ్ స్టోరేజీ ప్లాంట్‌లో సరుకును ఉంచినపుడు వారికి నిర్వాహకులు బాండ్లు ఇస్తారు. ఈ బాండ్లపై రైతులు బ్యాంకుల నుంచి రుణాలను తీసుకునే అవకాశం ఉంటుంది. తిరుమలగిరి కోల్డ్ స్టోరేజీ నిర్వాహకులు మాత్రం మిర్చి రైతులకు ఇవ్వాల్సిన బాండ్లను తమ దగ్గరే ఉంచుకున్నట్టు తెలుస్తోంది. స్వల్ప సంఖ్యలోనే రైతులకు బాండ్లను ఇచ్చినట్టు సమాచారం. తమ దగ్గర ఉన్న బాండ్లను బ్యాంకులో పెట్టి రూ.10 కోట్ల రుణాన్ని తీసుకోవటానికి దరఖాస్తు చేసినట్టుగా సమాచారం. రుణం కూడా మంజూరైనట్టు తెలుస్తోంది.

ఇసుకలో మిర్చి మాయ

ఆ కోల్డ్ స్టోరేజీని నడిపేది ఇసుక సిండికేట్లే..!

- యాజమాన్యం ఎవరైనా నడిపిస్తున్నది మాత్రం వారే

(ఆంధ్రజ్యోతి, జగ్గయ్యపేట రూరల్) : మిర్చి రైతులను నట్టేటముంచిన తిరుమలగిరి కోల్డ్ స్టోరేజీ నిర్వాహకులు మైనింగ్ మాఫియా సిండికేట్ చేతుల్లో ఉన్నారని తెలుస్తోంది. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఇసుక, మట్టి, గ్రావెల్ దందాల్లో ఆరితేరిన వారంతా ఒక మిగతా 6లో..

అప్పుల పేరిట తప్పులు

రైతుల బాండ్లను బ్యాంకులో పెట్టి రుణాలు

అదే డబ్బు తిరిగి అధిక వడ్డీకి రైతులకు..

(ఆంధ్రజ్యోతి, జగ్గయ్యపేట రూరల్) : ఇసుక సిండికేట్ మాఫియా మరో దారుణానికి తెగబడింది. కోల్డ్ స్టోరేజీ నిర్వాహకుడి ద్వారా రైతుల మిర్చికి ఇచ్చిన బాండ్లను బ్యాంకులో కుదవపెట్టి భారీ ఎత్తున రుణం తీసుకుంది. ఆ రుణాన్నే తిరిగి రైతులకు అప్పుగా మిగతా 6లో..

కుప్పకూలిన కోల్డ్ స్టోరేజీ

- అదుపులోకి వచ్చిన మంటలు
- రెండోరోజు ఫైరింజన్లు, యంత్రాలతో ఆపరేషన్

యజమానిపై కేసు నమోదు

- జగ్గయ్యపేట తహసీల్దార్ ఫిర్యాదు మేరకు రాపూరి శ్రీనివాసరావుపై కేసు
- దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

6లో

నాకు దిక్కెవరు..?



"300 టిక్కీల మిర్చిని రెండు రోజుల క్రితం ఈ కోల్డ్ స్టోరేజీలో పెట్టాం. వాటి డబ్బులు ఇస్తామంటే వచ్చా. కూలీలకు డబ్బులివ్వాలి. ఇప్పుడు ఏం చేయాలో దిక్కు తోచటం లేదు. కాగితాలు కూడా తీసుకోలేదు. నాకు దిక్కెవరు? ప్రభుత్వం ఆదుకోవాలి." - రొయ్యల సైదులు, వత్సవాయి

అవినీతికి అండగా..

విచారణ నివేదికను తొక్కిపెట్టిన ఇద్దరు అధికారులు

జలవనరుల శాఖలో పక్కన పడిపోయిన 'గడ్డి' నివేదిక

- నిధుల దుర్వినియోగం జరిగినట్టు విచారణలో నిర్ధారణ
- ఇప్పటి వరకు ఈఎన్‌సీకి చేరని ఫైల్



(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ప్రభుత్వ ఖాతాలో జమ కావాల్సిన నిధులు సొంత ఖాతాలోకి వెళ్లిపోయాయి. అధికారులు నియమించిన విచారణాధికారి ఆ లెక్కలను తేల్చారు. నివేదికను రూపొందించి పై అధికారులకు అందజేశారు. కానీ, అక్కడే ఆ ఫైలు ఆగిపోయింది. జలవనరుల శాఖలో పరిస్థితి ఇది. ఈ అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వైసీపీ ఐదేళ్ల కాలంలో కాల్వగట్లపై ఉన్న గడ్డి వేలంపాటల నిధులను ఓ ఇంజనీరింగ్ అధికారి, అతని కింద పనిచేసిన ఉద్యోగులు స్వాహా చేశారు. సుమారు రూ.30 లక్షల వరకు ఈ గ్యాంగ్ నొక్కేసింది. ఈ మొత్తం కుంభకోణానికి కారణం ఓ జేఈ అని నిర్ధారించారు. విచారణాధికారి నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు అందజేశారు.

ఏమైనట్టు..?

వైసీపీ హయాంలో చట్టాలను, నిబంధనలను ఉల్లంఘించిన అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం పదేపదే చెబుతోంది. ఇందుకు విరుద్ధంగా జలవనరుల శాఖలోని ఇద్దరు అధికారులు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గడ్డి కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి విజయవాడలోని ఆర్‌సీ విభాగంలో పనిచేస్తున్నారు. ఆయనపై జరిగిన విచారణ నివేదిక జలవనరుల శాఖలోని ఇద్దరు కీలక అధికారుల వద్దకు వెళ్లింది. వాస్తవానికి ఈ నివేదికను ఆ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్‌కు పంపాలి. ఈ అధికారులిద్దరూ కొన్ని నెలలుగా ఈ ఫైలును తమ టేబుల్‌పై పెట్టుకుని రోజూ పూజలు చేస్తున్నారు. రోజుకో అంశానికి కొర్రివేసి ఒకరి టేబుల్‌పై నుంచి మరో టేబుల్ పైకి ఫైలును పంపుకొంటున్నారు. ఇందులో పొందుపరచాల్సిన విషయాలను చేర్చి ఈఎన్‌సీకి పంపడానికి ఆ ఇద్దరు అధికారుల మనసు అంగీకరించడం లేదు. ప్రభుత్వ ఖాతాలో జమ కావాల్సిన నిధులను కాజేసినట్టు నిర్ధారణ అయినా వారిని ఎందుకు కాపాడుతున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ నిధులు కాజేయడంతో జలవనరుల శాఖలో ఉద్యోగుల సంఘానికి నేతృత్వం వహిస్తున్న నాయకుడు ఒకరు ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

ప్రమోషన్‌కు బ్రేక్ లేకుండా..

జలవనరుల శాఖలో ఇంజనీర్లు.. పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇంజనీర్ ఈ పదోన్నతుల జాబితాలో ఉన్నారు. త్వరలో రాబోయే పదోన్నతికి అడ్డం లేకుండా చేసుకోవడానికి విచారణ నివేదికను జిల్లా కార్యాలయం గేటు దాటకుండా చేసుకుంటున్నట్టు ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ అధికారి కారణంగా ఇటీవల ఒక ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నట్టు లేఖ రాశాడు. ఇది జిల్లాలో సంచలనం కలిగించింది. తర్వాత అధికారులు దీని గురించి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కనీసం విచారణ జరిపించకపోవడం విమర్శలకు తావిచ్చింది. ఇప్పుడు గడ్డి డబ్బుల దుర్వినియోగంలో విచారణ నివేదిక పూర్తిస్థాయిలో రూపొందించినా ఎస్ఈ కార్యాలయంలోని అధికారులు దాన్ని ఈఎన్‌సీకి చేరకుండా తొక్కి పెట్టడం అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి నివేదికలు ఎన్ని వచ్చినా తనకేమీ కాదని కాలర్ ఎగరేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.

లక్ష్య సాధనలో ముందడుగు

జిల్లా సమ్మిళిత అభివృద్ధికి బృహత్ ప్రణాళిక

రూ.1,12,056 కోట్ల స్థూల ఉత్పత్తే లక్ష్యం

- 2025-26 ఆర్థిక సంవత్సరంలో 18.50 వృద్ధి దిశగా ప్లాన్
- సేవా రంగంలో రూ.69,220 కోట్లు లక్ష్యం
- పారిశ్రామిక రంగంలో రూ.21,021 కోట్ల టార్గెట్
- వ్యవసాయానుబంధ రంగంలో రూ.12,632 కోట్లు సాధిస్తాం..
- రెండోరోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎంకు కలెక్టర్ లక్ష్మీశ వివరణ
- జిల్లాకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సహకారంపై వినతి



సీఎంతో కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ

జిల్లా సమ్మిళిత అభివృద్ధికి బృహత్ ప్రణాళికతో ముందుకు కదులుతున్నామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రెండోరోజు బుధవారం కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా నిర్దేశించుకున్న లక్ష్యాలు, ప్రభుత్వం నుంచి కావాల్సిన మద్దతు గురించి సీఎం చంద్రబాబుకు వివరించారు. రూ.1,12,056 కోట్ల స్థూల ఉత్పత్తే లక్ష్యంగా, సేవారంగమే టార్గెట్‌గా వచ్చే ఆర్థిక సంవత్సరంలో జిల్లా సమగ్రాభివృద్ధికి ముందడుగు వేస్తామని కలెక్టర్ తెలిపారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఎన్టీఆర్ జిల్లా సమ్మిళిత అభివృద్ధికి, రానున్న 2025-26 ఆర్థిక సంవత్సరంలో 18 శాతం పైబడి వృద్ధిని సాధించే ప్రణాళికలను కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సీఎం చంద్రబాబుతో కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండోరోజు కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా నిర్దేశించుకున్న లక్ష్యాలు, ప్రభుత్వం నుంచి కావాల్సిన మద్దతు గురించి వివరించారు. జిల్లాలో సేవ, పారిశ్రామిక రంగాల్లో ఉన్న అపార అవకాశాలను వినియోగించుకుని మరింతగా వృద్ధిని మిగతా 6లో..

ఏ.కొండూరు కిడ్నీ వ్యాధులకు మరేదో కారణం

- సీఎంకు వివరించిన కలెక్టర్

తిరువూరు నియోజకవర్గంలో కిడ్నీ వ్యాధులు ప్రబలడానికి గల కారణాలపై జోద్‌పూర్‌లోని ఐసీఎంఆర్ నిపుణులతో అధ్యయనం చేయించాలని సంకల్పించామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో జిల్లాస్థాయిలో నిపుణులతో అధ్యయనం చేయించామని, అయితే అక్కడ ఈ వ్యాధులకు కారణం నీటి సమస్య కాదని, ఇంకేదో ఉందన్న అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారని కలెక్టర్ తెలిపారు. దీంతో ఐసీఎంఆర్ నిపుణులతో అధ్యయనం చేయించాలని సంకల్పించామని కలెక్టర్.. సీఎంకు వివరించారు.



● ఇఫ్తార్ విందులో జగన్

గురునానక్ కాలనీలోని ప్రైవేట్ కల్యాణ మండపంలో బుధవారం సాయంత్రం ముస్లింలు నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ సీఎం జగన్ పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నందిగామ నీటికష్టాలకు చెల్లుచీటి..!

- ఏఐబీ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.89కోట్లు కేటాయింపు
- ప్రాజెక్టు పూర్తయితే రోజూ మంచినీరు
- చక్రం తిప్పిన ఎమ్మెల్యే సౌమ్య, అధికారులు



8లో



కార్డుదారులకు ఈ-కేవైసీ తిప్పలు

- అప్పటి విధానంతో ఇప్పుడు కష్టాలు
- ఉమ్మడి జిల్లాలో 3 లక్షల మందికి పైగా..
- సచివాలయంలో పాత సమాచారంతో గందరగోళం

8లో



సీనియర్ సిటిజన్లకు డిజిటల్ కార్డు..!

- గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులోకి రానున్న కొత్త సర్వీసు

8లో

8 నుంచి ఐఆర్‌సీటీసీ సప్త జ్యోతిర్లింగ దర్శనయాత్ర

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 06-19 (గురువారం సాయంత్రం)

సహర్ : 04-54 (శుక్రవారం ఉదయం)

ఆశలు బుగ్గి!

గోదాములో కోట్ల విలువైన మిర్చి నిల్వలు భస్మీపటలం

» మంచి ధర వస్తుందని శీతల గిడ్డంగిలో నిల్వ
» లక్షల పెట్టుబడి మంటల్లో దగ్ధం
» పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయిన మిర్చి రైతు
» ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

అగ్ని ప్రమాదంలో భస్మీపటలమైన జగ్గయ్యపేట ప్రాంతంలోని శీతల గిడ్డంగిలో మిర్చి పంటను నిల్వ చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సాగు ప్రారంభం నుంచి అష్టకష్టాలు పడుతున్న రైతులకు ఊరట లభించకపోగా, ఇప్పట్లో కోలుకోలేనంతగా ఊబిలో కూరుకుపోయారు. ఒకవైపు దిగుబడి రాక, మరోవైపు ధర లేక పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయిన మిర్చి రైతులు మున్ముందు ధర పెరుగుతుందన్న ఆశతో మిర్చిని నిల్వ చేయగా, శీతల గిడ్డంగి నిలువునా కాల్చేసి, బూడిద మిగిల్చింది.

(జగ్గయ్యపేట - ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ముఖ్యంగా పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాలు మిర్చి సాగుకు ఎంతో ప్రసిద్ధి. ఈ ఏడాది జిల్లాలో 30వేల ఎకరాల్లో పంటను సాగు చేశారు. ఎకరం కౌలు రూ. 30 వేలనుంచి రూ. 40 వేలు. ఒక్కొక్క మొక్క రూ. 1.50ల వంతున కొని, ఎకరానికి 15 వేల మొక్కలు నాటారు. ఎకరానికి పెట్టుబడి రెండు లక్షలైంది. ఆగస్టు చివర్లో, సెప్టెంబరు మొదట్లో కురిసిన భారీ వర్షాలు, వరదలకు వాగుల వెంబడి, లోతట్టు ప్రాంతాల్లోని తోటలు దెబ్బతిన్నాయి. ఖర్చుకు వెనుకాడకుండా రైతులు మరల తోటలు సాగు చేశారు. డిసెంబరు మొదట్లో ఎర్రనల్లి, నల్లనల్లి ఉధృతంగా దాడిచేశాయి. మందులు పిచికారి చేసినప్పటికీ నల్లి అదుపులోకి రాలేదు. రోజుల వ్యవధిలోనే తోటలు కకావికలమయ్యాయి. పూత రాలిపోగా, ఆకులు, పిందెలు నల్లగా మాడిపోయాయి. వేరుకుళ్లు సోకినట్టుగా తోటలు ఎర్రబడి నిలువునా ఎండిపోయాయి. ముదురు తోటల్లో అయితే ఎకరానికి 10 నుంచి 15 క్వింటాళ్ల లోపు, లేత తోటల్లో ఐదు నుంచి పది క్వింటాళ్ల లోపు దిగుబడి మాత్రమే వచ్చింది.

రైతును ముంచేసిన మార్కెట్!

మార్కెట్ సైతం రైతులను నిలువునా ముంచేసింది. కోతల సమయంలో తేజ రకానికి క్వింటా రూ.8 వేలనుంచి రూ. 12 వేలలోపు, లావు రకాలకు రూ. 8 వేల నుంచి రూ.10 వేలలోపు ధర పలికింది. ప్రస్తుతం తేజ రకానికి మార్కెట్ పూర్తిగా పడిపోయింది. రూ.9వేలు కూడా లభించటం గగనమవుతోంది. ఒక విధంగా చెప్పా లంటే గత ఏడాది తాలు (తెల్ల) కాయలకు వచ్చిన ధర కూడా ఇప్పుడు ఎర్ర కాయలకు రావటం లేదు.

ధర పెరుగుతుందన్న ఆశతో గిడ్డంగుల్లో నిల్వ

ఈ నేపథ్యంలో ఎక్కువమంది రైతులు మున్ముందు ధర పెరుగుతుందన్న ఆశతో శీతల గిడ్డంగుల్లో మిర్చిని నిల్వ చేస్తున్నారు. భీమవరం, మక్కపేట, వత్సవాయి, మంగొల్లు, ఇందుగుపల్లి, తెలంగాణా రాష్ట్రం దొండపాడు తదితర గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు జగ్గయ్యపేట సమీపంలోని శీతల గిడ్డంగిలో మిర్చిని నిల్వ చేశారు. శీతల గిడ్డంగి యాజమాన్యం, మార్కెటింగ్ శాఖాధికారులకు ఇచ్చిన నివేదిక ప్రకారం ఫిబ్రవరి నెలాఖరుకు గిడ్డంగిలో 385 మంది రైతులు 13,960 మిర్చి టిక్కీలను నిల్వచేశారు. అయితే మార్చి నెలలో మార్కెట్ ఇంకా కుప్పకూలటంతో ఎక్కువ మంది రైతులు 25 వేలకు పైగా టిక్కీలను గిడ్డంగికి తరలించారు. యాజమాన్యం చెపుతున్న లెక్కల ప్రకారం దాదాపుగా ఆరు వందల మంది రైతులు 40 వేల టిక్కీలను గిడ్డంగిలో భద్రపరిచారు.



కుప్పకూలిన కోల్డ్ స్టోరేజీ మిర్చి నిల్వ ఉంచిన భాగం

తల్లడిల్లుతోన్న మిర్చి రైతులు..

ఆరుగాలం కష్టపడి పండించిన పంటంతా గంటల వ్యవధిలోనే బూడిదగా మారటంతో రైతులు తల్లడిల్లిపోతున్నారు. రెండురోజులుగా తిండీ తిప్పలు మానేసి భోరున విలపిస్తున్నారు. శీతల గిడ్డంగి దెబ్బకు కొన్ని కుటుంబాలు ఆర్థికంగా తలకిందులయ్యే పరిస్థితి దాపురించింది. రక్తాన్ని స్వేదంగా మార్చి ఆరుగాలం శ్రమించి పండించిన పంట అగ్గికి ఆహుతి అవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. తమకు దిక్కెవరంటు వాపోతున్నారు. ఖమ్మం, గుంటూరులలో నిల్వచేసే రైతులు యాజమాన్యాన్ని నమ్మి ఇక్కడ నిల్వ చేస్తే ఈ దుస్థితి కల్పించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాచుకున్న పంట హామీ తీసుకుని రుణం అడిగితే అధిక వడ్డీ అడగటంతో అనేకమంది తీసుకోలేదు. కొంతమంది రైతులే కూలీలకు, కౌలుకు ఇవ్వాలని యాజమాన్యం వద్ద రుణం తీసుకున్నారు. ప్రమాదానికి రెండు, మూడు రోజుల ముందు నిల్వచేసుకున్న రైతులు ఆక్నాలెడ్జ్‌మెంట్ రశీదులు కూడా తీసుకోలేదు. యాజమాన్యం కనీసం కోల్డ్‌స్టోరేజీకి, పంటకు బీమా చేయించకపోవటం, వారి నిర్ల క్ష్యానికి తాము బలి కావాల్సి వస్తున్నదని తల్లడిల్లిపోతున్నారు.



జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లుకు తమ గోడు వినిపిస్తున్న రైతులు

పరిస్థితి అగమ్యగోచరం

- బాలిరెడ్డి, దొండపాడు



100 క్వింటాళ్ల మిర్చి నిల్వచేశాం. మా ఊరి వాళ్లు 20 మంది రైతులు పదేళ్లుగా ఇక్కడ స్టోరేజిలో ఉంచుతున్నాం. ధర లేదని ఇక్కడ పెడితే ఇప్పుడు ప్రమాదం జరిగింది. పరిస్థితి ఏమిటో గందరగోళంగా ఉంది. మాకు సమాధానం చెప్పేవాళ్లు లేరు.

ధర లేదని కోల్డ్ స్టోరేజిలో ఉంచాం

- శ్రీనివాసరావు, సింగవరం



ధర లేదని 40 క్వింటాళ్ల మిర్చిని సంవత్సరం క్రితం ఇక్కడ ఉంచాం. డబ్బులు తీసుకోలేదు. రుణం కావాలని అడిగితే చూద్దామని వాయిదా వేశారు. ఇప్పుడు చూస్తే అసలు పంటే లేకుండా పోయింది. మాకు జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారు.

యాజమాన్యం నుంచి డబ్బులు ఇప్పించండి సారూ..

- చిట్టా వెంకటరెడ్డి, భీమవరం



యాజమాన్యం నుంచి పోలీసులు, ప్రజాప్రతినిధులు డబ్బులు ఇప్పించాలి. 750 టిక్కీలు మిర్చిని నిల్వ ఉంచాం. ఏ విధమైన భద్రతా చర్యలు తీసుకోకుండా నిండా ముంచేశారు. మాకు న్యాయబద్ధంగా నిల్వ ఉంచిన మిర్చికి డబ్బులు ఇప్పించాలి. మేము నిల్వ ఉంచిన మిర్చికి పూర్తి బాధ్యత యాజమాన్యానిదే. రైతుల తరపున ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు నిలవాలి.



ఢిల్లీలో కేంద్రమంత్రులు హర్దీప్ సింగ్ పూరి, రాజ్‌నాథ్ సింగ్, ఎన్డీయే ఎంపీలతో కేశినేని శివనాథ్

ఏపీకి ఏరో స్పేస్, డిఫెన్స్ పారిశ్రామిక రంగాలు..

» కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలత

వన్‌టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి) : ఏపీకి ఏరో స్పేస్, డిఫెన్స్ పారిశ్రామిక రంగాలు వచ్చేందుకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలత ప్రకటించారని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన ఎన్డీయే ఎంపీల సమావేశంలో శివనాథ్ పాల్గొన్నారు. ఎన్డీయే కూటమి ఎంపీలందరూ తమ నియోజకవర్గ పరిధిలోని సమస్యలు, కేంద్ర పథకాల అమలు, నిధుల అవసరాలు తదితరాలను తెలుసుకునే క్రమంలో శివనాథ్‌తో పాటు బస్తిపాటి నాగరాజు పంచలింగాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ఎంపీ మాట్లాడుతూ, ఏపీలో ఏరో స్పేస్, డిఫెన్స్ పరికరాల తయారీ పరిశ్రమలను నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరితో ఎంపీ చర్చించారు.

ఏపీలో భూగర్భ ఉష్ణశక్తి ఉత్పత్తి ప్లాంట్ ప్రతిపాదనలు లేవు

» కేంద్ర మంత్రి శ్రీపాద యశో నాయక్ వెల్లడి

ఆంధ్రప్రదేశ్‌లో భూగర్భ ఉష్ణశక్తి (జియోథర్మల్ ఎనర్జీ) ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటుకు ఎలాంటి ప్రతిపాదనలు లేవని కేంద్ర విద్యుత్, నూతన పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశో నాయక్ వెల్లడించారు. ఎంపీ కేశినేని శివనాథ్ పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు బుధవారం ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం "పునరుత్పాదక శక్తి పరిశోధన, సాంకేతిక అభివృద్ధి కార్యక్రమం" ద్వారా భూ ఉష్ణశక్తి అభివృద్ధిని ప్రోత్సహిస్తోంది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) 381 భూ ఉష్ణశక్తి ప్రాంతాలపై అధ్యయనం చేసి జియోథర్మల్ అట్లాస్ ఆఫ్ ఇండియా-2022 నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం దేశవ్యాప్తంగా 10,600 మెగావాట్ల భూగర్భ ఉష్ణశక్తి ఉత్పత్తి సామర్థ్యం ఉందని అంచనా వేయబడిందని.. అయితే ఈ నివేదికలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రత్యేక ప్రాంతాల వివరాలు లేవన్నారు. తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వద్ద సింగరేణి కొల్లియరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్) కిలోవాట్ల భూగర్భ ఉష్ణశక్తి ప్లాంట్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్‌లో భూగర్భ ఉష్ణశక్తి ప్లాంట్‌కు ఎటువంటి ప్రతిపాదనలు లేవని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. దీంతో పాటు ఏపీలో భూగర్భ ఉష్ణశక్తి ప్రాజెక్టుల కోసం ఎటువంటి నిధులు కేటాయించలేదని కేంద్ర మంత్రి తెలిపారు.

డీఆర్డీవో చైర్మన్‌తో ఎంపీ భేటీ

ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం ఢిల్లీలో భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) చైర్మన్ డాక్టర్ సమీర్ విక్రాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు తిరుపతి ప్రసాదం అందజేశారు. నూతన రాజధాని అమరావతిలో భాగమైన విజయవాడ పరిసరప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి రక్షణ ఉత్పత్తి పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ఎంపీ కోరగా సమీర్ విక్రాంత్ సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన జగన్

విజయవాడ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): విజయవాడ గురునానక్ కాలనీలోని ప్రైవేటు కల్యాణ మండపంలో బుధవారం సాయంత్రం ముస్లిం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మాజీ సీఎం జగన్ హాజరయ్యారు. ముందుగా ముస్లిం మతపెద్దలు ప్రార్థనలు చేశారు. అనంతరం వారికి జగన్ ఉర్దూలో రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు దేవినేని అవినాష్, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ తలశిల రఘురాం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కల్పన పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

బెంజిసర్కిల్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి) : ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం లబ్ధికి జిల్లాలోని మైనార్టీ వర్గాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లింలు, క్రైస్తవులు, జైనులు, సిక్కులు, బౌద్ధులు, పాశీకులు ఈ పథకం కింద రుణం పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పథకంలో గరిష్ఠ ప్రాజెక్టు వ్యయ పరిమితి తయారీ రంగానికి రూ.50 లక్షలు, సేవారంగానికి రూ20 లక్షలు అని, ప్రాజెక్టు ఏర్పాటు ప్రాంతం, లబ్ధిదారుని వర్గీకరణను బట్టి కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ 15 నుంచి 35 శాతం వరకు ఉంటుందని వివరించారు. అదే విధంగా లబ్ధిదారుని వాటా సాధారణ వర్గం వారికి పదిశాతం, ప్రత్యేక వర్గం(ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు, మాజీ సైనికులు, వికలాంగులు)లకు ఐదుశాతంతో బ్యాంక్ రుణ సహాయం కల్పిస్తామని చెప్పారు.

చె'మిర్చి'న కళ్లు

(5వ పేజీ తరువాయి)

నుంచి కూడా రైతులు ఇక్కడ పెద్ద సంఖ్యలో మిర్చిని నిల్వ ఉంచినట్టుగా తెలుస్తోంది. ఎక్కువ రేటు వస్తుందన్న ఉద్దేశంతో రైతులు ఈ కోల్డ్ స్టోరేజీని ఎంచుకున్నారు. రైతులు చెబుతున్న దాని ప్రకారం.. 40 వేల టిక్కీలు ఇక్కడ నిల్వ ఉంచినట్టుగా తెలుస్తోంది. కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం పరారయ్యే ముందు స్టాక్ రిజిస్టర్‌తో పాటు మూవ్‌మెంట్ రిజిస్టర్లను కూడా తరలించేసింది. దీంతో వాస్తవంగా ఎన్ని టిక్కీల మిర్చి ఉంటుందన్నది తేలట్లేదు. మార్కెటింగ్ శాఖ అధికారులు రైతుల నుంచి సేకరిస్తున్న వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం వరకు 14 వేల టిక్కీలకు సంబంధించి లెక్క తేలినట్టుగా తెలుస్తోంది. సర్వే పూర్తయితే కానీ పూర్తి వివరాలు వెల్లడికావు. ఈ నేపథ్యంలో వత్సవాయి మండలంలోని గ్రామాల్లోని రైతుల ఇళ్లకు నేరుగా వెళ్లి వివరాలు నమోదు చేయాలని వీఆర్వోలకు ఆదేశాలు అందాయి.

ఇన్సూరెన్స్ లేక ఇక్కట్లు

కోల్డ్ స్టోరేజీ ఇన్సూరెన్స్ ముగియడంతో రైతులకు నయాపైసా కూడా వచ్చే పరిస్థితి లేదు. ఇది కోల్డ్ స్టోరేజీ నిర్వాహకుల తప్పిదమే. ఇన్సూరెన్స్ ముగిసిన విషయం తెలిసి కూడా దానిని పునరుద్ధరించటానికి యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పునరుద్ధరణకు లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉండటంతో ఆ పని చేయలేదని తెలుస్తోంది. కనీసం రైతుల నుంచి 80 వేల టిక్కీల మిర్చిని తీసుకున్నప్పుడైనా నిర్వాహకులు ఇన్సూరెన్స్‌ను పునరుద్ధరించాల్సి ఉన్నా ఆ పని కూడా చేయలేదు. దీంతో ఇన్సూరెన్స్ ప్రయోజనాలేమీ కనిపించట్లేదు. యాజమాన్యానికి ఇన్సూరెన్స్ వచ్చినా.. అందులో కొంతమేర అయినా రైతులకు ప్రయోజనం అందే అవకాశం ఉండేది.

మార్కెటింగ్ విజిలెన్స్ డీడీ లావణ్య తనిఖీలు

జగ్గయ్యపేట : సాయి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజ్‌ను మార్కెటింగ్ శాఖ విజిలెన్స్ డీడీ లావణ్య బుధవారం తనిఖీ చేశారు. మంగళవారం కోల్డ్‌స్టోరేజీలో విజయవాడ మార్కెటింగ్‌శాఖ ఏడీ మంగమ్మ స్వాధీనం చేసుకున్న రికార్డులను ఆమె పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్లు అందుబాటులో లేవని తెలిపారు. ఏసీకే ఓచర్ల ఆధారంగా నిల్వ ఉన్న స్టాకును లెక్కించాలని ఆమె అధికారులను ఆదేశించారు. గత ఫిబ్రవరి తర్వాత కొత్తగా స్టోరేజీలో ఉంచిన పంట వివరాలపై విచారణచేశారు. ఆమె వెంట ఏడీ మంగమ్మ, ఏఎంసీ సెక్రటరి ఎన్వీ నరసింహారావు, సూపర్‌వైజర్లు ఉన్నారు.

రహదారి విషయమై ఘర్షణ

● కత్తితో దాడి .. ఇద్దరికి గాయాలు

మోపిదేవి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రహదారి పక్కనే అపరిశుభ్రంగా వేసిన కొబ్బరి డొప్పల విషయమై ఇరువురి మధ్య జరిగిన దాడిలో ఒకరు కత్తితో దాడి చయగా ఇద్దరు గాయపడ్డారు. మోపిదేవి శివారు దళితవాడలో ఉన్న సిమెంట్ రహదారి పక్కనే కొబ్బరికాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్న అరజా సుబ్రహ్మణ్యం కొబ్బరి దొబ్బలు వేస్తున్నాడు. ఆ పక్కనే నివశిస్తున్న గుంటూరు శ్రీనివాసరావు నివాసాల మధ్య అపరిశుభ్రంగా ఇక్కడ వేయవద్దు మరొక చోట వేయమనడంతో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి ఘర్షణకు దారితీసింది. సుబ్రహ్మణ్యం, అతని కుమారుడు కలసి గుంటూరు శ్రీను అతని కుమారులైన అశోక్, బాలమురళీలపై కత్తితో దాడి చేశారు. అశోక్ మెడ వద్ద, బాలమురళీ చేతికి గాయాలు కాగా, 108 అంబులెన్స్‌లో అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మోపిదేవి ఎస్సై సత్యనారాయణ ఘటనా స్థలాన్ని పరిశీలించి, స్థానికుల నుంచి వివరాలు సేకరించారు.

లక్ష్య సాధనలో..

(5వ పేజీ తరువాయి)

నమోదు చేసేందుకు నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరించారు. వ్యవసాయానుబంధ రంగంలో వ్యవసాయం కంటే కూడా ఉద్యానంలో జిల్లా పురోగతి సాధించటానికి ఉన్న అవకాశాలను తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో ఆయకట్టును పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పీఎం సూర్యఘర్ కింద 25 వేల యూనిట్లను ఏర్పాటు చేయాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. నిర్మాణ రంగం ఊపందుకునేలా చేయటానికి సీసీ రోడ్ల నిర్మాణం, 8,256 ఇళ్ల నిర్మాణం, తిరువూరు వాటర్ పైపులైన్ ప్రాజెక్టు, నాబార్డు పనులు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని పెంచేందుకు, సందర్శకుల సంఖ్యను 10 శాతం వృద్ధి చేసేందుకు ఎగ్జిబిషన్ల నిర్వహణ, హ్యాపీ సండే కార్యక్రమాలతో పాటు కొత్తగా మూడు ఈట్ స్ట్రీట్‌లను ప్రారంభిస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో బ్రాడ్‌బ్యాండ్ సేవలను 100 ఎంబీపీఎస్ వేగంతో అందించేందుకు ఫైబర్‌నెట్ కనెక్షన్లను 50 వేల వరకు తీసుకెళ్తామని చెప్పారు. సేవా రంగాన్ని విస్తృతం చేయడానికి విజయవాడలో సీ ప్లేన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడంతో పాటు అమరావతి రైల్వేలైన్ భూ సేకరణ వంటి కార్యక్రమాలను వేగంగా పూర్తి చేస్తామని కలెక్టర్.. సీఎం చంద్రబాబుకు వివరించారు.

- వర్షాకాలంలో బుడమేరు సమస్య పరిష్కారం కోసం డైవర్షన్‌లో గండ్ల పునరుద్ధరణ పనుల కోసం రూ.38.09 కోట్లు, వెలగలేరు రెగ్యులేటర్ రిపేర్లకు రూ.1.86 కోట్లు, ట్రిబ్యుటరీల ఫ్లడ్ మరమ్మతుల కోసం రూ.92 కోట్లు అవసరమని కలెక్టర్ లక్ష్మీశ ప్రభుత్వానికి నివేదించారు. ఇందులో ప్రభుత్వం మంజూరు చేసినవి పోను రూ.92 కోట్లు అవసరమని విజ్ఞప్తి చేశారు.
- విజయవాడ నగరంలో స్ట్రామ్ వాటర్ డ్రెయినేజీ పనులను 182 కిలోమీటర్ల మేర పూర్తి చేసేందుకు అర్బన్ డెవలప్‌మెంట్ నిధులు కేటాయించాల్సిందిగా కోరారు.
- సేవా రంగంలో అభివృద్ధి కోసం కలెక్టర్ కీలక సూచనలు చేశారు. జిల్లావ్యాప్తంగా 173 హోటళ్లు ఉండగా, అందులో 3,650 రూములు ఉన్నాయని, వీటిద్వారా 13.4 లక్షల మంది సందర్శకులు రాకపోకలు సాగిస్తున్నారని, సందర్శకుల సంఖ్యను గణనీయంగా పెంచటం కోసం బ్రాండ్ ఈవెంట్లు, టూరిజం సర్క్యూట్స్ నిర్వహించటం, ప్రచారం కోసం పీపీపీ విధానంలో హోటల్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు అనుమతులు కోరారు.
- నైపుణ్యం, ఉపాధి, ఇండస్ట్రీ ప్రమోషన్ కోసం స్కిల్ ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు, జాబ్ మేళాల నిర్వహణ, పీపీపీ విధానంలో ఆటోమొబైల్ శిక్షణా సంస్థ ఏర్పాటుతో పాటు ఆటోనగర్‌లో లక్షమంది కార్మికుల శిక్షణకు సంబంధించిన అవసరాల గురించి కలెక్టర్ కోరారు.

జీడీడీపీలో లక్ష్యం ఇలా..

ఎన్టీఆర్ జిల్లాను తిరుగులేని ఆర్థిక శక్తిగా నిలిపేందుకు రూ.1,12,057 కోట్ల జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీ పీ) సాధించేలా జిల్లా యంత్రాంగం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. జిల్లా స్థూల విలువ జోడింపు (జీవీఏ)గా రూ.1,02,873 కోట్లు, తలసరి ఆదాయం రూ.4,17,412ను సాధించేలా భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. జిల్లావ్యాప్తంగా సర్వీసు రంగంలో రూ.69,220 కోట్లు, పారిశ్రామిక రంగంలో రూ.21,021 కోట్లు స్థూల విలువను జోడించేలా నిర్దేశించుకున్న ప్రణాళికలను వివరించారు. ప్రతి రంగంలో 15 శాతం పైబడి వృద్ధిని సాధించేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. స్థూలంగా 18.50 శాతం వృద్ధి నమోదు లక్ష్యంగా పెట్టుకున్నట్టు కలెక్టర్ లక్ష్మీశ ముఖ్యమంత్రికి వివరించారు.

అప్పుల పేరిట తప్పులు

(5వ పేజీ తరువాయి)

ఇచ్చింది. రైతులకు ఇవ్వాల్సిన బాండ్లను తమ వద్దే ఉంచుకోవటం ఓ తప్పయితే, ఆ బాండ్లను బ్యాంకులో తనఖా పెట్టి అప్పు తెచ్చి, ఆ డబ్బే తిరిగి రైతులకు రూపాయిన్నర వడ్డీకి ఇవ్వటం మరో తప్పు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని చాలామందికి రూ.1.50కు వడ్డీకి ఇవ్వడం ఇంకో తప్పు. రైతులకు ఇవ్వాల్సిన బాండ్లను తమ వద్దే ఉంచుకుని వారి పేర్లతో రుణాలు తీసుకోవడం వల్ల ఇప్పుడు రైతులు ఇరుక్కుపోయారు. ఆ రుణానికి కూడా వారే బాధ్యత వహించాల్సి వస్తోంది. ఇది అత్యంత దారుణమని, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తమ సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

ఇసుకలో మిర్చి మాయ

(5వ పేజీ తరువాయి)

సిండికేట్‌గా ఏర్పడ్డారు. వీరి చేతుల్లోకి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజీ ప్లాంట్ కూడా చిక్కింది. ఈ కోల్డ్ స్టోరేజీ గతంలో పీఎన్నార్ కోల్డ్ స్టోరేజీగా ఉండేది. అప్పటి యాజమాన్యం వేరు. ఇప్పటి యాజమాన్యం వేరు. పీఎన్నార్ పేరుతో ఉండగానే, కోల్డ్ స్టోరేజీ కార్యకలాపాలు మూతపడ్డాయి. అప్పటికే చాలాకాలం దీనిని నిర్వహించటం వల్ల పాతపడిపోయింది. దీంతో దీని నిర్వహణను అప్పటి యాజమాన్యం పక్కన పెట్టేసింది. కోల్డ్ స్టోరేజీల ద్వారా లాభాలను దండుకోవాలన్న ఉద్దేశంతో జగ్గయ్యపేట ఇసుక సిండికేట్ ఆధ్వర్యంలో మూతపడిన కోల్డ్ స్టోరేజీని చేజిక్కించుకుంది. నిర్వాహకులు ఎవరైనా.. నడిపిస్తున్నది మాత్రం ఇసుక సిండికేట్ అని తెలుస్తోంది. ఈ ప్లాంట్‌ను ప్రారంభించాక ఇసుక సిండికేట్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాలకు వెళ్లి ప్రచారం చేసింది. ఇన్సూరెన్స్ సదుపాయం ఉందని, సరుకు భద్రతకు తమది గ్యారెంటీ అని చెప్పింది. అలా పెద్దసంఖ్యలో రైతుల నుంచి మిర్చిని సమీకరించినట్టుగా తెలుస్తోంది. మొదట్లో ఇన్సూరెన్స్ కల్పించినా.. ఆ తర్వాత రూ.లక్షల్లో ఖర్చవుతుందని ఇన్సూరెన్స్‌ను పునరుద్ధరణ చేయకుండా మానేసింది. దీంతో రైతులు నట్టేట మునిగిపోయారు. ఇన్సూరెన్స్ ఉందని నమ్మబలికి, రైతుల నుంచి మిర్చిని సమీకరించి, వారిని రోడ్డుపాలు చేశారు.

వెలంపల్లి అనుచరుడి అండతోనే..!



ఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న కనపర్తి

» నిషేధిత మందుల విక్రయాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి
» జిల్లా ఎస్పీకి టీడీపీ నేత వినతి

మచిలీపట్నం టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి) : నిషేధిత మందుల విక్రయాలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవనిగడ్డ భార్గవ్ మందుల షాపు నిర్వాహకుడు కొనకళ్ల రామ్మోహనరావును అరెస్టు చేసిన దృష్ట్యా, అతడితో సంబంధం ఉన్న మాజీమంత్రి వెలంపల్లి అనుచరుడు మురళీకృష్ణ అలియాస్ కొండపల్లి బుజ్జి విద్యాధర్‌పై సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావుకు టీడీపీ నేత కె.శ్రీనివాసరావు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భార్గవ్ మెడికల్ షాపు వెనుక వెలంపల్లి హస్తం ఉందని, గత మూడేళ్లుగా ట్రిమడాల్ నిషేధిత మందులతో పాటు మూడువేల ఇంజక్షన్లకు పైగా విక్రయించారని ఆరోపించారు. కొవిడ్ సమయంలో ఈ మందులు విక్రయాల ద్వారా మురళీకృష్ణ కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించాడన్నారు. నిరుపేద కూలీలు, విద్యార్థులకు మందులు విక్రయిస్తున్నట్టు తేలిందన్నారు. కృష్ణాజిల్లా హోల్‌సేల్ డ్రగ్ హోల్డర్ మురళీకృష్ణను అరెస్టు చేస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు.



ఉగాది పురస్కార గ్రహీతలతో కేయు వీసీ రాంజీ

కృష్ణా విశ్వవిద్యాలయంలో యోగా, చిత్రకళ, కూచిపూడి కోర్సులు!

» సేవారత్న అవార్డుల ప్రదానోత్సవంలో ఉపకులపతి రాంజీ

మచిలీపట్నం టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా విశ్వవిద్యాలయంలో యోగా, చిత్రకళ, కూచిపూడి సర్టిఫికెట్ కోర్సులను త్వరలో ప్రవేశపెడతామని ఉపకులపతి ఆచార్య కూన రాంజీ వెల్లడించారు. బుధవారం రాత్రి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టార్‌ప్లస్ స్కూల్‌లో వివిధ రంగాల్లోని ప్రముఖులకు మానవత ఉగాది పురస్కారాలను అందజేశారు. ప్రముఖ విద్యావేత్త దిట్టకవి వెంకటేశ్వరరావుకు విద్యాసేవారత్న, ప్రముఖ వైద్యుడు ఎం.మధుసూధనరావుకు వైద్యసేవారత్న, గొర్రెపాటి గోపీచంద్‌కు సామాజిక సేవారత్న, కృష్ణాజిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మద్దుల గిరీష్‌కు వాణిజ్యరత్న, విశ్రాంత ఎల్ఐసీ డీవో పి. మోహనరావుకు ఉద్యోగసేవారత్న అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉపకులపతి మాట్లాడుతూ, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను కొనియాడారు. మానవత స్వచ్ఛంద సేవాసంస్థ మచిలీపట్నంశాఖ అధ్యక్షుడు పి.శ్రీరామ్, బండి రామకృష్ణ, లంకిశెట్టి బాలాజీ తదితరులు మాట్లాడారు.

కుప్పకూలిన కోల్డ్ స్టోరేజి

» అదుపులోకి వచ్చిన మంటలు

జగ్గయ్యపేట, మార్చి 26 (ఆంధ్రజ్యోతి) : అగ్నిప్రమాదానికి గురైన సాయి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజిలో బుధవారం సాయంత్రానికి మంటలు అదుపులోకి వచ్చాయి. అగ్నిమాపక అధికారులు లిక్విడ్ సీఓ2 తెప్పించి కోల్డ్ స్టోరేజిలోకి పంపటంతో నియంత్రణలోకి వచ్చింది. మంగళవారం రాత్రి కొంత భాగం కూలిపోగా, బుధవారం ఉదయం మిర్చి నిల్వ ఉంచిన భాగం ఒక్కసారిగా కూలిపోయింది. ముందస్తుగా ఫైర్, పోలీస్ అధికారులు ఎవరిని ఆ ప్రాంతంలోకి రాకుండా కట్టడి చేశారు. బుధవారం ఫైర్‌సర్వీసెస్ రీజినల్ ఆఫీసర్ స్వామి, జిల్లా ఫైరాఫీసర్ శంకర్రావు ఆధ్వర్యంలో ఆపరేషన్ పూర్తి చేశారు. బుధవారం రాత్రికి మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

కోల్డ్ స్టోరేజి యజమానిపై కేసు నమోదు

కోల్డ్ స్టోరేజి యజమాని రావూరి శ్రీనివాసరావుపై జగ్గయ్యపేట తహసీల్దార్ మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ పి.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఉదయం గం.4-30ని.లకు ఫైర్ అధికారులు తొర్రగుంటపాలెంలోని సాయి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజిలో అగ్ని ప్రమాదం జరిగిందని తెలియజేయగా అక్కడకు వెళ్లానని, సుమారు రూ.10 కోట్లు విలువైన మిర్చి, అపరాలు దగ్ధమయ్యాయని, కోల్డ్ స్టోరేజి రావూరి శ్రీనివాసరావుకు చెందిందని ఆయన ఫిర్యాదు చేశారని సీఐ తెలిపారు.

300 మంది రైతులు 35వేల టిక్కిలు..

» రెవెన్యూ అధికారుల ప్రాథమిక సర్వే గణాంకాలు

జగ్గయ్యపేట, మార్చి 26 (ఆంధ్రజ్యోతి) : తొర్రగుంటపాలెం కోల్డ్ స్టోరేజిలో రెండు రోజులుగా రెవెన్యూ అధికారులు కోల్డ్ స్టోరేజి వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో బుధవారం సాయంత్రానికి 300 మంది రైతులు తమ వద్ద ఉన్న రసీదులను నమోదు చేయించుకున్నట్టు జగ్గయ్యపేట తహ సీల్దార్ మనోహర్ చెప్పారు. ఇప్పటి వరకు వచ్చిన రసీదుల ఆధారంగా 35వేలు టిక్కిలు మిర్చి నిల్వ చేసినట్టు తేలిందని తెలిపారు. ఇంకా అనేక మంది రైతులు తమ వద్ద ఆధారాలు తీసుకోని రావాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.

28లోగా ఫేజ్-2 వెబ్‌ఆప్షన్లు ఇవ్వాలి

» జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి శ్రీనివాస శిరోమణి

కలెక్టరేట్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి) : ఉచిత డీఎస్సీ కోచింగ్‌కు షార్ట్ లిస్ట్ చేయబడిన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల జాబితా హెచ్‌టీటీపీఎస్://ఎండీఎఫ్‌సీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ పోర్టల్‌లో వుందని, జాబితాలోని అభ్యర్థులు ఈనెల 28లోగా ఫేజ్-2 ఆప్షన్‌ను సర్వీస్ ద్వారా ఎంప్యానెల్డ్ కోచింగ్ సంస్థలకు తమ ప్రాధాన్యతలు ఇవ్వాలని జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి కె.శ్రీనివాస శిరోమణి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ ద్వారా అభ్యర్థులు అన్ని కోచింగ్ సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ దశలో ఫేజ్-1 వెబ్ ఆప్షన్లను సవరణకు వీలుపడదని తెలిపారు.

అనిగండ్లపాడు ఎఫ్ఏపై సస్పెన్షన్ వేటు

జగ్గయ్యపేట (పెనుగంచిప్రోలు), మార్చి 26 (ఆంధ్రజ్యోతి) : పెనుగంచి ప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రాత్రి నిర్వహించిన ఎన్ఆర్ఇజీఎస్ మండల స్థాయి సామాజిక తనిఖీలో రూ.8.30 లక్షలతో చేపట్టిన పనులకు సంబంధించి రికవరి చేయాలని నిర్ణయించారు. పనుల్లో అవకతవకలకు పాల్పడిన అనిగండ్లపాడు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేస్తున్నట్టు డ్వామా పీడీ రాము ప్రకటించారు. ఎంపీపీ మార్కపుడి గాంధీ అధ్యక్షతన జరిగిన సామాజిక తనిఖీలో రూ.10లక్షల విలువ చేసే పనులను తనిఖీ చేసి రూ.47వేలు జరిమానా విధించినట్టు చెప్పారు. మొత్తం మండలంలో గడిచిన ఏడాదిలో రూ.12.81 కోట్లు వెచ్చించి 1857 పనులు చేసినట్టు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	120,129, 140
చికెన్ విత్ స్కిన్	230
చికెన్ స్కిన్‌లెస్	240



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 415

ఎస్ఆర్ఆర్‌లో జాబ్‌మేళా రేపు

గుణదల, మార్చి 26(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈనెల 28న ఎస్ఆర్ఆర్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన శాఖ, డీఆర్‌డీఏ, సిడాప్ సంయుక్తంగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు చెప్పారు. జాబ్‌మేళాను జిల్లా ఉపాధికల్పన అధికారి, నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత అర్హత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని చెప్పారు. పదవ తరగతి, ఇంటర్మీడియల్, డిప్లొమో, డిగ్రీ అర్హత గలవారు ఇంటర్వ్యూకు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 7799669907 నెంబరులో సంప్రదించాలని కోరారు.

గుర్రపుడెక్క తొలగింపు పనులు ప్రారంభం

గుణదల ఒకటో డివిజన్‌లోని బుడమేరు కాల్వలో రెండు రోజులుగా జరుగుతున్న పనులు

గుణదల, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): బుడమేరు కాల్వలో మురుగు సజావుగా పారుదల కాకుండా అడ్డుగా పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమం ప్రారంభించారు. గడచిన రెండు రోజుల నుంచి గుణదల ఒకటవ డివిజన్ ఏరియాలోని బుడమేరు కాల్వలో గుర్రపు డెక్క తొలగింపు చర్యలు నగరపాలకసంస్థ సిబ్బంది చేపడుతున్నారు. నగర శివారు ప్రాంతం వరకు గుర్రపు డెక్క తొలగింపు చర్యలు చేపట్టనున్నట్లు నగరపాలక సిబ్బంది తెలియజేశారు. గుర్రపు డెక్క తొలగింపు వల్ల మురుగునీరు పారుదల సజావుగా జరగడంతోపాటు దుర్వాసన ప్రబలకుండా ఉంటుంది.

అదే సమయంలో దోమల బెడదకూడా తగ్గుముఖం పట్టేందుకు అవకాశం ఉంటుంది. అకాల వర్షాల కారణంగా మరోమారు బుడమేరు ముంపు జరగకుండా ఉండేందుకు కూడా గుర్రపు డెక్క తొలగింపు దోహదపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గుణదల బుడమేరు కాల్వలో గుర్రపు డెక్కను తొలగిస్తున్న నగరపాలక సంస్థ సిబ్బంది

ప్రజలు తిరస్కరించిన ఏకైక సీఎం జగన్

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

రాణిగారితోట, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తిరస్కరించబడిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. బుధవారం రాణిగారితోటలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో నగదు చెల్లించి వైద్యం చేయించుకున్న పేదలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నగదు అందిస్తుందని తెలిపారు. ఈ తొమ్మిది నెలల కాలంలోనే నియోజకవర్గంలో సుమారు 200 మందికి కోటిన్నర రూపాయలకు పైగానే చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 62లక్షలు విలువైన చెక్కులను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, బీజేపి నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావు రాయి రంగమ్మ, వేముల దుర్గారావు, నామేశ్వరరావు, చిన్నా, అన్నారావు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, బొప్పన భవకుమార్

30న ఇంద్రకీలాద్రిపై దక్షిణోత్తర నృత్యశైలి ప్రదర్శన

ఇంద్రకీలాద్రి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడిలో ఉగాది సందర్భంగా 30న సాయంత్రం దక్షిణోత్తర నృత్యశైలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీతలు, ప్రఖ్యాత కళాకారులు నిరుపమ, రాజేంద్ర ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన అభినవ డ్యాన్స్ బృందం ఈ ప్రదర్శనను ఇస్తోంది. పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తర, దక్షిణ భారత దేశంలోని సంప్రదాయాలు, సాంస్కృతిక, సామరస్య శైలిలను కలబోసి సాంకేతిక నైపుణ్యాన్ని రంగరించి ఈ ప్రదర్శనను ఇవ్వను న్నారు. భరత నాట్యం, కథక్ ప్రక్రియల అద్భుత సంగమమే దక్షిణోత్తరం.







క్రీస్తురాజపురంలో నిరసన తెలియజేస్తున్న కేవీపీఎస్ నాయకులు



మాట్లాడుతున్న సీఎస్ఐ కృష్ణ గోదావరి అధ్యక్షకండ పీఠాధిపతి జార్జి కొర్నేలియస్

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

గుణదల, మార్చి 26(ఆంధ్రజ్యోతి): పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై అనుమానాలు ఉన్న నేపథ్యంలో సమగ్ర విచారణ జరిపించి దోషులకు శిక్ష పడేలా చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు గుండిమెడ క్రాంతికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రీస్తురాజ పురంలోని కేవీపీఎస్ కార్యాలయం ఎదుట కార్యకర్తలు బుధవారం ఆందోళన చేశారు. ప్రవీణ్ పాస్టర్ కుటుంబానికి రక్షణ, క్రైస్తవులకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చేలా విజయవాడలో ఒక పెద్ద కార్యక్రమానికి రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు, ఉపాధ్యక్షుడు కర్రె మోజెస్, కాకాని వెంకయ్య, సామ్రాజ్యం, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం న్యాయ విచారణ చేపట్టాలి

లబ్బీపేట: పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతిపై ప్రభుత్వం న్యాయ విచారణ చేపట్టాలని సీఎస్ఐ కృష్ణ గోదావరి అధ్యక్షకండ పీఠాధిపతి రెవరెండ్ డాక్టర్ జార్జి కొర్నేలియస్ ప్రభుత్వాన్ని కోరారు. స్టేడియం రోడ్డులోని సీఎస్ఐ ఆల్‌సెయింట్ చర్చి ప్రాంగణంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాస్టర్ ప్రవీణ్ కుమార్‌కు పాస్టర్లు, మత విశ్వాసకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొర్నేలియస్ మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ మరణం వెనుక కుట్రకోణం ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, డీజీపీలు ఘటనపై నిజాలు నిగ్గు తేల్చాలని, ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి శిక్షించాలని కోరారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి, అలెగ్జాండర్, పాస్టర్లు కరుణానిధి, ఆనందరావు, దిలీప్, జోజి క్రీస్తురాజు పాల్గొన్నారు.

కంద పిలకలు గ్రంథావిష్కరణ

విజయవాడ కల్చరల్, మార్చి 26(ఆంధ్రజ్యోతి) : కోనేరు కల్యాణి రచించిన కంద పిలకలు గ్రంథావిష్కరణ కార్యక్రమం గవర్నరుపేటలోని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ గ్రంథాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. రచయిత కల్యాణి ఆ పుస్తకాన్ని బుద్ధప్రసాద్‌కి అంకితం చేశారు. పుస్తక సమీక్ష చేసిన డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ కందపద్యం క్లిష్టంగా అనిపించినా, ఆ అలంకార శైలికి అలవడితే పద్య లయ పట్టుకోవడం చాలా సులభతరమన్నారు. సుమతి శతక పద్యాలన్నీ కంద పద్యాలేననీ, కంద పద్యం తెలుగు భాషకు సంక్షిప్తత, లయబద్ధత, ప్రాసల ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఇది తెలుగు భాషలో కవిత్వానికి ప్రత్యేకమైన అలంకారమన్నారు. ప్రాచీన తెలుగు కవులు కందలో చేసిన పద్యాలను వివరించారు. సభకు అధ్యక్షత వహించిన పోలవరం కోటేశ్వరరావు సాహితీ సమితి అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు, పొట్లూరి బోస్ ప్రసంగించారు. రచయిత కోనేరు కల్యాణి అతిథులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.



కంద పిలకలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న బుద్ధ ప్రసాద్, సాంబశివరావు తదితరులు

త్వరితగతిన వాటర్ పైపులైన్ నిర్మాణం

పటమట, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): పటమట 14వ డివిజన్ సర్కిల్ 3 పరిధిలోని గోవిందరాజుల స్కూల్ వద్ద మంచినీటి పైపులైన్ పగిలిపోయి 9, 13, 14 డివిజన్లకు నీటి సరఫరాను నిలిపి వేశారు. కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ జశ్వంత్ మాట్లాడుతూ పగిలిన వాటర్ పైపులైన్ శిథిలాలను తొలగించి కొత్త పైపు పనులు ప్రారంభించామని, అండర్ గ్రౌండ్‌లో ఉన్న నీటిని మోటార్ల సాయంతో తోడిస్తామని, త్వరితగతిన మరమ్మతు పనులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని ఆయన తెలిపారు.



అవుట్‌ఫాల్ డ్రెయిన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

పటమట, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): అవుట్‌ఫాల్ డ్రెయిన్ పనులు త్వరగా పూర్తి చేయాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన టిక్కిలి రోడ్డు, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు, కృష్ణవేణి రోడ్డు, పటమట ప్రాంతాల్లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, రానున్న వర్షాకాలంలో వర్షపు నీరు రోడ్డు మీద నిల్వకుండా చూడాలన్నారు. డ్రెయినేజీ పూడిక పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. పటమటలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె.షమ్మి, డాక్టర్ సురేష్‌బాబు, ఈఈ సామ్రాజ్యంలు పాల్గొన్నారు.



డ్రెయినేజీ పనులపై అధికారులకు సూచలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

బాల్ బ్యాడ్మింటన్ కేయూ మహిళల జట్టు ఎంపిక

విజయవాడ,(స్పోర్ట్స్), మార్చి26 (ఆంధ్రజ్యోతి): చెన్నై లోని అలగప్ప యూనివర్సిటీలో ఈ నెల 29నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొనే కృష్ణయూనివర్సిటీ మహిళల జట్టును ఎంపిక చేసినట్లు సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కల్పన తెలిపారు. ఎంపికైన జట్టు కు మేనేజర్ కమ్ కోచ్‌గా డాక్టర్ ఎన్.హేమ నియమితులయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులను కళాశాల కన్వీనర్ లలితా ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎస్.కల్పన, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.మాధవి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



ఎంపికైన జట్టు క్రీడాకారులతో ప్రిన్సిపాల్ ఎస్.కల్పన

పటమటలంక చేపల మార్కెట్ నుంచి రామలింగేశ్వర్‌నగర్ వరకు

బడ్డీకొట్లు, తోపుడు బండ్లు తొలగింపు

పటమట, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): పటమటలంక చేపలమార్కెట్ నుంచి రామలింగేశ్వర్ నగర్ వరకు రోడ్డును ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న హాకర్లు, తోపుడు బండ్లు, బడ్డీ కొట్లను బుధవారం నాలుగో పట్టణ ట్రాఫిక్ సీఐ రామారావు సిబ్బందితో తొలగించారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి దర్శిపేట మీదుగా పటమటలంక చేపల మార్కెట్‌కు వెళ్లే దారి వేలాది మంది వాహన దారులతో నిత్యం రద్దీగా ఉం టుందని, ఆ మార్గంలో చేపల మార్కెట్ నుంచి రామలింగేశ్వర్ నగర్ వరకు హాకర్లు, తోపుడు బండ్లు, బడ్డీ కొట్లు వారు పూర్తిగా ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారని సీఐ రామారావు తెలిపారు. ఫలితంగా ఆ మార్గంలో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుందని ఆయన తెలిపారు.



తోపుడు బండ్లను తొలగింప చేస్తున్న సీఐ రామారావు

ఎమ్మెల్యే హాకర్ల జీవితాలను నిలబెట్టాలి

తోపుడు బండ్లు, హాకర్లను పూర్తిగా తొలగించడంతో ఏం తోచని స్థితిలో చిరు వ్యాపారులు ఉండిపోయారని, వారి జీవన విధానంపై ఈ చర్య తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. ఎమ్మెల్యే కలగ చేసుకొని వారి జీవితాలను నిలబెట్టాలని కోరారు.

-ఎన్.నాగేశ్వరరావు, హాకర్ల యూనియన్ నాయకుడు

డబ్బుల వసూలుకు వెళ్లి అదృశ్యం

వన్‌టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): వ్యాపారానికి సంబంధించి డబ్బులు వసూలు చేయటానికి వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసుల వివరాల ప్రకారం వన్‌టౌన్ బ్రాహ్మణవీధి మల్లిఖార్జునపేటలో కానూరు రాము (43) భార్య, కుమారుడు, కుమార్తెతో ఉంటున్నాడు. తను గొల్లపూడిలోని మహాత్మాగాంధీ హోల్‌సేల్ మార్కెట్‌లో షాపు నెం.366ఎలో పనిచేస్తున్నాడు. ఇతను షాపునకు సంబంధించి బకాయి డబ్బులు వసూలు చేసేందుకు ఇతర ప్రాంతాలకు వెళుతుంటాడు. ఈ క్రమంలో ఈనెల 24న ఉదయం 10 గంటలకు డబ్బులు వసూలుకు వెళుతున్నానని భార్యకు చెప్పి బైక్‌పై వెళ్లాడు. ఆరోజు సాయంత్రం 6 గంటలకు భార్య లావణ్య భర్తకు ఫోన్ చేసి బీరువాలో భద్రపరచిన డబ్బుల గురించి అడిగింది. తానే తీసుకున్నానని చెప్పటంతో పాపకోసం భద్రపరచానని, తీసుకోకుండా ఉండాల్సింది అంది. అతనికి కోపం వచ్చి ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. ఆరోజు నుంచి అతను ఇంటికి రాలేదు. ఆయన నివాసానికి సమీపంలో ఉన్న పార్క్ వద్ద బైక్ పార్క్ చేసి ఉంది. బంధువులు. స్నేహితుల వద్ద వెతికినప్పటికీ అతని ఆచూకీ లభించలేదు. అతని ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ చేసి ఉంది. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

శ్రీరామ శోభాయాత్ర 6న

సత్యనారాయణపురం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): శ్రీరామ శోభాయాత్ర సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా సాయంత్రం శ్రీరామ శోభాయాత్ర జరగుతుందని తాళ్లాయపాలెం శైవ క్షేత్ర పీఠాధిపతి శివస్వామి తెలిపారు. సత్యనారాయణపురం జీఎస్ రాజు రోడ్డులోని దాసాంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో బుధవారం శోభాయాత్ర పోస్టర్‌ను శివస్వామి ఆవిష్కరించారు.

పారదర్శకంగా వృత్తి పన్ను వసూళ్లు

- ఏప్రిల్ ఒకటి నుంచి వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వసూలు

విజయవాడ 1, 2 డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్. ప్రశాంత్ కుమార్



కార్పొరేషన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి) : వృత్తి పన్ను వసూళ్లను సరళీకృతం చేసి మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని విజయవాడ 1, 2 డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్. ప్రశాంత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వృత్తి పన్నులదారుల నుంచి పన్నుల వసూలును పారదర్శకంగా నిర్వహిస్తామని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖకు అప్పగించిందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూళ్లను వాణిజ్య పన్నుల శాఖకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్‌నెం.63 జారీ చేసిందని, ఇది ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. వివిధ వర్గాలకు చెందిన వేతన జీవులు, వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు వారికి నిర్దేశించిన రేట్ల ప్రకారం వృత్తి పన్నుల చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రూ.10లక్షల కంటే అధిక వార్షిక టర్నోవర్ ఉన్న జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వాణిజ్య, పారిశ్రామిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు నెలకు రూ.15వేల కంటే ఎక్కువ జీతం చెల్లిస్తున్న యజమానులు, ఉద్యోగుల తరపున ప్రభుత్వానికి వృత్తి పన్ను చెల్లించాలని తెలిపారు. 2025 మార్చి పన్ను కాలానికి నెలవారీ ప్రొఫెషనల్ ట్యాక్స్ రిటర్న్‌ను వెబ్‌సైట్లో లాగిన్ అయి దాఖలు చేయాలని జాయింట్ కమిషనర్ తెలిపారు.

మెగా డీఎస్సీ ప్రకటన పట్ల హర్షం

బెంజిసర్కిల్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం పట్ల ఏపీ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ డీఎస్సీలో 16, 347 టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఇది తీపి కబురని పేర్కొన్నారు.







PLOT FOR SALE

» మచిలీపట్నం పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పెట్టుబడికి ఇదే సరైన సమయం. బస్టాండ్‌కి కేవలం 5 కిమీ. పోర్ట్‌కి 3.5 కి.మీ. దూరంలో సెంటు 2.50 లక్షలు మాత్రమే. ప్లాటు సైజు 11 సెంట్లు. ✆ 77949 91455 AJB- 968

EDUCATION

» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా DEGREE, P.G, MBA, MCA, AUTHORIZED STUDY & EXAM CENTER. డైరెక్టు 10th, ఒకే సం.లో ఇంటర్. భవ్య అకాడమి (Since 2001): 97053 35678 AJB- 175

WANTED

» ఒంగోలులోని ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు కెప్టెన్స్, స్టీవార్డ్స్, క్యాషియర్స్, స్టాల్ బాయ్స్ కావలెను. సంప్ర: సెల్: 96427 77756, 95021 39999 AJO- 211244

HOUSE FOR SALE

» ప్రసాదంపాడులో 250 చ.గ. G+3 + పెంట్ హౌస్‌లో 8 ఫ్లాట్లు గల బిల్డింగ్ పూర్తి ప్లాన్స్‌తో E/F అమ్మకము. రేటు: 3.50 Cr. Rent: 85,000/- ✆ 94403 73594 AJB- 123

» ప్రసాదంపాడు నందు 55 చ.గ. స్థలములో గ్రౌండ్ ఫస్ట్ సెకండ్ ఫ్లోర్స్ గల 3 అంస్తుల బిల్డింగు అమ్మకము. గ్రౌండ్ ఫ్లోర్‌లో 3 షాపులు అద్దె. PER MONTH 27,000/-, రేటు 55 లక్షలు. ✆ 76720 94576 AJB- 124

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిములతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నిర్వహించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి





ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

అందిస్తోంది

25% డిస్కౌంట్ సిటీ / జిల్లా ప్రకటనలకు

15% డిస్కౌంట్ జోన్ ప్రకటనలకు

పటమట : 99854 11868, 1 టౌన్ : 99854 09286
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, పెనమలూరు : 99854 09240
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11868, 99854 85777

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

నీటికష్టాలకు చెల్లుచీటి..!

● ఏఐఐబీ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.89కోట్లు కేటాయింపు ● ప్రాజెక్టు పూర్తయితే రోజూ మంచినీరు ● ఫలించిన ఎమ్మెల్యే సౌమ్య, అధికారుల కృషి

పట్టణ ప్రజలకు కూటమి ప్రభుత్వం గొప్ప బహుమతినిచ్చింది. మంచినీటి పథకం నిర్మాణానికి రూ.89కోట్లు కేటాయించింది. నిరంతరాయంగా స్వచ్ఛమైన మంచినీటిని అందించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచనుంది. ఆర్‌వో వాటర్ తరహా శుద్ధి చేయబడిన నీటిని ప్రతి గడపకూ నడిపేందుకు చర్యలు చేపట్టింది. వారానికి రెండు పర్యాయాలు మాత్రమే మంచినీరు అందుకొనే ప్రజలకు నిత్యం తలకు 135 లీటర్ల నీటిని అందించనున్నారు. పట్టణ జనాభా శరవేగంగా పెరుగుతున్న నేపథ్యంలో 2050 నాటి జనాభాను అంచనా వేసుకొని ఈ పథకాన్ని డిజైన్ చేశారు. అభివృద్ధి చెందిన నగరాలకు కూడా లేని సౌకర్యం పట్టణ ప్రజలకు చేరువ కానుంది. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పట్టుదల, కమిషనర్ రమణబాబు, ఏఈ ఫణిశ్రీనివాస్ సమయస్ఫూర్తితో ఈ ప్రాజెక్ట్ నందిగామకు వచ్చిందనడంలో ఎటువంటి సందేహం లేదు.

- ఆంధ్రజ్యోతి-నందిగామ

నందిగామ పట్టణం.. పంచాయతీ నుంచి మునిసిపాలిటీగా మారినా 3 దశాబ్దాల నాటి మంచినీటి పథకాలే నేటికీ ఆధారం. జనాభా మాత్రం రెట్టింపైంది. పట్టణ జనాభాతో పాటు నిత్యం వేలాది మంది అనేక పనుల నిమిత్తం ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. దీంతో మంచినీటి వినియోగం భారీగా పెరిగింది. కీసర, మునేరు, కాట్రేనిపల్లి పథకాల నుంచి వచ్చే కొద్దిపాటి నీటిని ప్రాంతాల వారీగా పంపిణీ చేస్తున్నారు. దీంతో వారానికి రెండ్రోజులు మాత్రమే నీటిని ఇవ్వగలుగుతున్నారు. తలకు 135 లీటర్లు ఇవ్వాల్సి ఉండగా, సరాసరి 50 లీటర్లు కూడా ఇచ్చే పరిస్థితి లేదు. మంచినీటి పథకాలు, పైప్‌లైన్లు సామర్థ్యాన్ని కోల్పోతూ నిత్యం మరమ్మతులకు గురౌతున్నాయి. పట్టణ జనాభాకు నిత్యం 7.6 లక్షల లీటర్ల నీరు అవసరం ఉంది. కానీ కేవలం 3లక్షల లీటర్ల నీరు మాత్రమే వస్తున్నాయి. ఇప్పుడు ఏఐఐబీ ప్రాజెక్ట్ పూర్తయితే పట్టణ అవసరానికి మించి 10 లక్షల లీటర్ల శుద్ధి చేసిన నీరు అందనుంది.





చంద్రబాబు దార్శనికత

శుద్ధి చేయబడిన నీరు ప్రజలకు అందించాలన్న ఆలోచనతో 2014-19 మధ్య పలు మునిసిపాలిటీలకు అప్పటి టీడీపీ ప్రభుత్వం ఆసియా పెట్టుబడులు, మౌలిక వసతుల బ్యాంక్ (ఏఐఐబీ) ద్వారా భారీ మంచినీటి పథకాలు నిర్మించ తలపెట్టారు. అందుకు అనుగుణంగా డీపీఆర్‌లు తయారుచేసి పంపారు. ఒప్పందాలు, అనుమతుల సమయంలో ఎన్నికల కోడ్ రావడం, ప్రభుత్వం మారిపోవడంతో ఈ పథకాలకు గ్రహణం పట్టింది. వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిర్మాణాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావడంతో మరోమారు ఈ పథకంపై ఎమ్మెల్యే సౌమ్య దృష్టి మళ్లింది. కొత్తగా డీపీఆర్ పంపగా అన్ని నిధులివ్వలేమని, రివైజడ్ డీపీఆర్ పంపాలని బ్యాంక్ అధికారులు కోరారు. దీంతో రివైజ్‌డ్ డీపీఆర్ తయారీలో స్థానిక ఎమ్మెల్యే పట్టుదల, అధికారుల నైపుణ్యం చూపించడంతో బ్యాంక్ అధికారులు సంతృప్తి చెంది ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.89కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రాజెక్ట్ వివరాలు

కృష్ణానదిలో అత్యంత లోతైన ప్రదేశం గుడిమెట్ల వద్ద ఈ పథకం నిర్మాణానికి నిర్ణయించి ఇన్‌టెక్‌వెల్ నిర్మాణం చేస్తారు. మండు వేసవిలోనూ ఇక్కడ భారీగా నీటి నిల్వలుంటాయి. అక్కడ నుంచి 10 ఎల్ఎండీ నీటిని నందిగామ శివారు అనాసాగరంలో ఏర్పాటు చేసే 10 ఎంఎల్‌డి సామర్థ్యం గల మంచినీటి శుద్ధి పరిశ్రమ వద్దకు చేరుకుంటాయి. అక్కడ శుద్ధి చేసిన నీరు అనాసాగరం వద్ద వెయ్యి కిలో లీటర్ల రిజర్వాయర్‌కు, ఉమా కాలనీ వద్ద 800 కిలోలీటర్ల సామర్థ్యం గల రిజర్వాయర్‌కు, ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ వద్ద ఉన్న 700 కిలోలీటర్ల రిజర్వాయర్‌కు సరఫరా అవుతుంది. వాటి నుంచి నేరుగా ప్రతి ఇంటికీ తాగునీరు చేరనుంది.

పటిష్ఠమైన పైప్‌లైన్ వ్యవస్థ

పట్టణంలో కేవలం 600 కిలోమీటర్ల మేర పైప్‌లైన్‌లు ఉన్నాయి. వాటి సామర్థ్యం పూర్తిగా తగ్గిపోవడంతో వాటి స్థానంలో కొత్త పటిష్ఠమైన పైప్‌లైన్ నిర్మాణం జరగనుంది. అంతేకాక కొత్తగా 106 కిలోమీటర్ల పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో పట్టణంలోని 14 వేల నివాస గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వనున్నారు. రానున్న 5 దశాబ్దాల పాటు ప్రజలకు సేవలందించాల్సిన ఈ పథకం నిర్మాణ పనులను సమర్థత ఉన్న సంస్థకు అప్పగించాల్సి ఉంది. అనుభవం లేని రాజకీయ నేతలకు పనులు అప్పగించకుండా నాణ్యతా ప్రమాణాలపై అవగాహన, అధునాతన నిర్మాణ పరికరాలున్న కంపెనీలకు అప్పగించాలి.


బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో గొట్టిపాటి, అశోక్

జాతీయ బాడీ బిల్డింగ్ పోటీలకు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు

పెనమలూరు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్‌పూర్‌లో ఈనెల 29, 30న ఐబీబీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జూనియర్ నేషనల్ బాడీబిల్డింగ్ పోటీలకు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా నుంచి పలువురు క్రీడాకారులు హాజరు కానున్నారు. బుధవారం కానూరు అశోక్‌జిమ్‌లో క్రీడాకారులకు అభినందన సభ నిర్వహించారు. 55 కిలోల విభాగంలో దినేష్‌రెడ్డి, 60 కిలోల విభాగంలో దినేష్, 65 కిలోల విభాగంలో కే హరి, 75 కిలోల విభాగంలో గోపీచంద్ పోటీలకు ఎంపికైనట్లు జిమ్ నిర్వాహకుడు అశోక్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ఉమ్మడి జిల్లాల బాడీ బిల్డింగ్ అసోసియేషన్ చైర్మన్ గొట్టిపాటి వెంకట రామకృష్ణప్రసాద్, గౌరవాధ్యక్షుడు ఈడా రాజేష్, అధ్యక్షుడు మనోహర్, వేమూరి బాలకృష్ణ, వినోద్ అభినందించారు.

నగర క్రీడాకారిణికి స్వర్ణ, కాంస్య పతకాలు

విజయవాడ స్పోర్ట్స్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్‌లో జరిగిన 1వ సౌత్ ఏషియన్ సాఫ్ట్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో మహిళల టీమ్ విభాగంలో భారత జట్టు స్వర్ణపతకం సాధించింది. విజయవాడకు చెందిన క్రీడాకారిణి ఎన్.అనూష ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించిందని ఏపీ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. టీమ్ విభాగంలో బంగారు పతకం, డబుల్స్, విక్టిడ్ డబుల్స్ విభాగాల్లో రెండు కాంస్యాలు కైవసం చేసుకున్న అనూషను శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ దారం నవీన్ కుమార్ అభినందనలు తెలిపారు.

పీఎం అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

భారత ప్రభుత్వం, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆన్‌లైన్‌లో జాతీయ, అంతర్జాతీయ యోగా అభివృద్ధికి, ప్రమోషన్‌కు అత్యుత్తమ సహకారం అందించినందుకు 2025 సంవత్సరానికి గాను యోగాకు సంబంధించి ప్రధానమంత్రి అవార్డులకు దరఖాస్తులను కోరుతున్నట్టు శాప్ చైర్మన్, ఎండీ గిరిషా తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని అర్హులైనవారు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈనెల 30 లోపు పంపాలన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ మురళీకృష్ణ, ఎస్సై సందీప్, సురేష్ బాబు

మోటార్లు, కరెంటు వైర్లు,

ట్రాన్స్‌ఫారం దొంగల అరెస్టు

కంకిపాడు, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మోటార్లు, కరెంటు వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలను అదుపులోకి తీసుకుని కోర్టు ముందు హాజరు పరిచినట్లు గన్నవరం సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలాసాలకు అలవాటు పడి వంటి శ్రీను, ముత్యాల గోపాలకృష్ణ, వెన్న దుర్గాప్రసాద్ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో మోటార్లు వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను దొంగిలిస్తున్నారని తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకుని వీరి నుంచి 216 మోటార్లు, 7 ట్రాన్స్‌ఫార్మర్లు, 2400 మీటర్లు, 300 కేజీల రాగి వైరును స్వాధీన చేసుకున్నామన్నారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్న కంకిపాడు ఎస్సై డీ సందీప్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో సీఐ మురళీకృష్ణ, ఎస్సైలు డీ సందీప్, ఉయ్యూరు రూరల్ ఎస్సై సురేష్ బాబు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి: రామకృష్ణ

అమరావతి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'ను చేపట్టింది. అధికారుల అలసత్వంతో దాని లక్ష్యం నీరుగారిపోతోంది' అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఆయన లేఖ రాశారు. 'కొందరు అధికారులు ప్రజలిచ్చిన అర్జీలపై చర్యలు తీసుకోకుండానే 'మీ సమస్య పరిష్కరించబడింది' అంటూ సెల్‌ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారన్నారు. ఇలాంటి అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి' అని రామకృష్ణ డిమాండ్ చేశారు. మరో ప్రకటనలో.. పాస్టర్ పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై సీఐడీతో సమగ్ర విచారణ జరిపించాలని రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లిడ్‌క్యాప్ నుంచే కొనాలి..

రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖలు, విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అండర్‌టేకింగ్ సంస్థలు, ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు, మేజర్ మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు... వాటికి అవసరమైన లెదర్ వస్తువులను లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (లిడ్‌క్యాప్) నుంచి కొనుగోలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. 'ఆయా సంస్థలకు అవసరమైన లెదర్ వస్తువులు, చెప్పులు, బెల్టులను ఈ సంస్థ నుంచి మాత్రమే నుంచి కొనుగోలు చేయాలి. ప్రభుత్వ శాఖలు ఈ ఆదేశాలను ఉల్లంఘించకుండా చర్యలు తీసుకోవాలి' అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మంత్రి అచ్చెన్నకు సీఎం జన్మదిన శుభాకాంక్షలు

అమరావతి, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు బుధవారం సచివాలయంలో ఘనంగా జరిగాయి. ఐదో బ్లాక్‌లో కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీఎం చంద్రబాబు... మంత్రి అచ్చెన్నాయుడుకు పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి బర్త్ డే కేక్ కట్ చేయగా, చంద్రబాబు ఆయనకు కేక్ తినిపించారు. సహచర మంత్రులు, సీఎస్ విజయానంద్, ఇతర అధికారులు అచ్చెన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

నా పేరున పొలం లేదు.. ఐనా..

వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తమ పొలాన్ని కబ్జా చేశారంటూ బాధితురాలు టీడీపీ నేతలకు ఫిర్యాదు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజావినతుల స్వీకరణ జరిగింది. గ్రంథాలయ పరిషత్ చైర్మన్ జి.కోటేశ్వరరావు, ఏపీ కౌంన్ వెల్ఫేర్, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు పాల్గొని వినతులు స్వీకరించారు. కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన శేషారత్న కుమారి ఫిర్యాదు చేస్తూ.. 'నాకు ఎలాంటి పొలం లేదు. అయినా వైసీపీ ప్రభుత్వ హయాంలో 5.60 ఎకరాలు నా పేరున ఉన్నట్లు వీఆర్వో ఆన్‌లైన్‌లో ఎక్కించారు. దీంతో రేషన్ కార్డు మీద వచ్చే పథకాలు ఇవ్వడం లేదు. సెంటు భూమి లేకపోయినా ఆన్‌లైన్‌లో నా పేరున ఎక్కించిన పొలాన్ని రికార్డుల నుంచి తొలగించాలి. పథకాలను నాకు వర్తింపజేయండి' అని ఆమె కోరారు.

సీనియర్ సిటిజన్లకు డిజిటల్ కార్డు..!

● గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులోకి రానున్న కొత్త సర్వీసు



బెంజిసర్కిల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేట్ సేవలు పొందేందుకు 60 ఏళ్లు నిండిన వృద్ధులకు గుర్తింపుగా ఉండే సీనియర్ సిటిజన్ కార్డును ఇకపై రాష్ట్రప్రభుత్వం డిజిటల్ రూపంలో అందించనుంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ డిజిటల్ కార్డు అందించేలా కొత్త సర్వీస్ తీసుకువస్తున్నారు. ఇటీవల వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగిన సీనియర్ సిటిజన్ కౌన్సిల్, స్టేట్ అడ్వైజరీ బోర్డు అన్ డిజెబిలిటీ సమావేశం దీనిపై నిర్ణయం తీసుకోవటంతో సీనియర్ సిటిజన్ కార్డుల జారీకి మార్గం సుగమమైంది. ఈ కార్డుతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. అవేంటంటే..



ప్రయాణంలో రాయితీలు

ఇండియన్ రైల్వే సంస్థ రైలు ప్రయాణంలో 60 ఏళ్లు నిండిన పురుషులకు, 58 ఏళ్లు నిండిన మహిళలకు 40 శాతం టికెట్ రాయితీ, 80 ఏళ్లు నిండిన వారికి 50శాతం రాయితీ కల్పిస్తుంది. కొన్ని ప్రైవేట్ బస్ సర్వీసులు, ఎయిర్ లైన్స్ టికెట్ ధరలు తగ్గిస్తున్నాయి.

వైద్య సదుపాయాలు

ఆస్పత్రుల్లో ప్రత్యేక క్యూలు, రాయితీలకు అవకాశం ఉంది. మందులు, డయాగ్నోస్టిక్ టెస్టులపై ధరలు తగ్గుతాయి.

బ్యాంకింగ్, ఫైనాన్షియల్ ప్రయోజనాలు

సీనియర్ సిటిజన్లకు ఎఫ్‌డీ, ఎన్‌ఎస్‌ఎస్ సేవింగ్ స్కీమ్‌లపై అధిక వడ్డీ. ఇన్‌కం ట్యాక్స్ మినహాయింపు (80 ఏళ్ల పైబడినవారికి రూ.5లక్షల వరకు)

ప్రభుత్వ ప్రయోజనాలు, పెన్షన్లు

ఇందిరాగాంధీ నేషనల్ ఓల్డేజ్ పెన్షన్ స్కీమ్ వంటి పథకాలకు అర్హత. రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అదనపు సబ్సిడీలు

ఇతర సదుపాయాలు

మ్యూజియం, సినిమా హాళ్లు, పార్కుల్లో ప్రవేశ ఫీజులో రాయితీ, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలో తగ్గింపు

కార్డు లక్ష్యాలు

వృద్ధుల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొందించడం, ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత, ప్రభుత్వ యోజనాలను సులభంగా అందుబాటులోకి తీసుకురావడం.

8 నుంచి ఐఆర్‌సీటీసీ సప్త జ్యోతిర్లింగ దర్శనయాత్ర

వన్‌టౌన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ సౌత్ సెంట్రల్ జోన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8 నుంచి 19 వరకు 11 రాత్రులు, 12 రోజుల పాటు సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర సాగుతుంది. ఏప్రిల్ 8న విజయవాడలో బయలుదేరుతుంది. మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, నాగేశ్వర్, సోమనాథ్, భీమశంకర్, త్రయంబకేశ్వర్, ముష్నేశ్వర్‌లు విజయవాడ, ఖమ్మం, కాజీపేట, సికింద్రాబాద్ మీదుగా రైలు వెళుతుంది. స్లీపర్ ఎకానమీలో పెద్దలకు రూ.20,890, స్టాండర్డ్ త్రీ ఏసీలో రూ.33,735, కంఫర్ట్ టూ ఏసీలో రూ. 44,375 అవుతుంది. 5 నుంచి 11 ఏళ్ల పిల్లలకు ఎకానమీలో రూ.19,555, స్టాండర్డ్ త్రీ ఏసీలో రూ.32,160, కంఫర్ట్ టూ ఏసీలో రూ.42,485 చొప్పున చార్జీలు చెల్లించాలని ఐఆర్‌సీటీసీ విజయవాడ ఏరియా మేనేజర్ ఎం.రాజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుకింగ్ కోసం 9281495848, 9281030714 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని, విజయవాడ రైల్వేస్టేషన్‌లోని రిజర్వేషన్ రూమ్ వద్ద ఉన్న ఐఆర్‌సీటీసీ కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు. దీంతోపాటుగా ఆన్‌లైన్ బుకింగ్, మరిన్ని వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చునన్నారు. బడ్జెట్ హోటళ్లలో రాత్రిపూట బస ఉంటుందని చెప్పారు. నాన్ ఏసీ వెహికల్, ఎకానమీ స్టాండర్డ్ ప్రయాణికులకు, ఏసీ వెహికల్ కంఫర్ట్ ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఉదయం టీ, అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం శాఖాహారం మాత్రమే అందించబడుతుందన్నారు. ప్రయాణ బీమా, ఎస్కార్ట్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఐఆర్‌సీటీసీ టూర్ మేనేజర్లు ప్రయాణంలో మొత్తం అందుబాటులో ఉంటారన్నారు. దీనికి సంబంధించి పన్నులు వర్తిస్తాయని తెలిపారు.


ఆర్‌పీఎఫ్ మహిళా బెటాలియన్లకు నిర్మించిన బ్యారక్, ప్రారంభిస్తున్న ఆరోమా సింగ్ ఠాకూర్

ఆర్‌పీఎఫ్ మహిళా బెటాలియన్లకు

30 పడకల బ్యారక్

రైల్వే స్టేషన్, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) మహిళా బెటాలియన్లకు రూ.1.5కోట్ల వ్యయంతో విజయవాడ రైల్వేకోర్టు సమీపంలో నిర్మించిన బ్యారక్‌ను బుధవారం ప్రారంభించారు. ఆర్‌పీఎఫ్ మహిళా బెటాలియన్లకు చక్కని వాతావరణంలో విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ బ్యారక్‌ను సౌత్ సెంట్రల్ రైల్వే ఇన్స్‌పెక్టర్ జనరల్, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ ప్రారంభించారు. సౌర విద్యుత్ సదుపాయం, ఎంటర్‌టైన్‌మెంట్ రూమ్, భోజనశాల, వంటగది, తదితర సౌకర్యాలతో ఈ బ్యారక్‌ను నిర్మించారు. ఇదే సమయంలో రైల్వే ఆడిటోరియంలో ఏపీ స్టేట్ ఆర్‌పీఎఫ్ మానవ అక్రమ రవాణా నిరోధక గవర్నమెంట్ రైల్వే పోలీసు విభాగాలకు అవగాహన నిమిత్తం, మానవ అక్రమ రవాణాపై శిక్షణ తరగతిని నిర్వహించారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఐజీ ఆరోమా సింగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ ఫర్ వలంటరీ యాక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విజయవాడ, గుంటూరు, గుంతకల్, వాల్తేర్ విభాగాలకు చెందిన ఆర్‌పీఎఫ్ సిబ్బంది సహ జీఆర్‌పీ సిబ్బంది మొత్తం 125 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోమా సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి సౌకర్యవంతమైన జీవనం అందించేందుకు కొత్త బ్యారక్ ఉపకరిస్తుందన్నారు. ఇదే సమయంలో మానవ అక్రమ రవాణా నిరోధకతపై ఇచ్చిన శిక్షణ తరగతి కూడా ప్రభావాన్ని చూపుతుందన్నారు. నేరాలను ఎదుర్కొనడంలో మెళకువల కోసం ఇటువంటివి ఎంతో అవసరమన్నారు. ఏడీఆర్ఎం కొండా శ్రీనివాసరావు, వాల్తేర్ బీ శేఖర్, ఎస్‌వరుణ్‌బాబు, బీ నరేంద్ర వర్మ, టీ సురేష్, కే శ్రీధర్, జీ మధుసూదనరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కార్డుదారులకు ఈ-కేవైసీ తిప్పలు

● అప్పటి విధానంతో ఇప్పుడు కష్టాలు
● ఉమ్మడి జిల్లాలో 3 లక్షల మందికి పైగా..
● సచివాలయాల్లో పాత సమాచారంతో గందరగోళం



మొగల్రాజపురం, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణాజిల్లాలో కార్డుదారులకు ఈకేవైసీ కష్టాలు మామూలుగా లేవు. అధికారులు రేషన్ దుకాణదారులకిస్తున్న జాబితాలో ఎక్కువ మంది ఐదారేళ్ల పిల్లల పేర్లు, 80 ఏళ్ల దాటిన వృద్ధుల వారి పేర్లు వస్తున్నాయి. వీరందరి వేలిముద్రలు తీసుకుని ఈ కేవైసీ చేయాలని రేషన్ డీలర్లకు బాధ్యతలు అప్పగిస్తూ జాబితాలు అందజేశారు. ఆ జాబితాలోని కార్డుదారులు ఎవరెక్కడుంటారో తెలియడం లేదని డీలర్లు వాపోతున్నారు. ఇంకోవైపు, ఈ కేవైసీ ఎవరికి చేయించాలో సమాచారం లేక కార్డుదారులు కూడా పెద్దగా దీనిపై స్పందించడం లేదు.

ఉమ్మడి జిల్లాలో

ఎన్టీఆర్ జిల్లాలో 5,90,293 కార్డులుండగా కార్డుల్లో సభ్యుల సంఖ్య 17లక్ష 02 వేల 907 మంది ఉన్నారు. కృష్ణాజిల్లాలో 522622 కార్డులుండగా మొత్తం సభ్యుల సంఖ్య 14 లక్షల 41 వేల 385 మంది ఉన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో లక్షా 65వేల 592 మందికి, కృష్ణాజిల్లాలో లక్షా 32వేల 701 మందికి ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్నట్టు చూపిస్తోంది. వీరంతా సంబంధిత రేషన్ దుకాణాలకు ఆధార్ కార్డులు తీసుకుని వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాలి. కాని వీరికి సమాచారం ఎలా చేరుతుందనేది సమస్య.

మ్యాపింగ్‌తోనే అసలు సమస్య

ఉమ్మడి కృష్ణాజిల్లాలో 3 లక్షల మందికిపైగా ఈ కేవైసీ చేయాలి. వైసీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ తీసుకుని రావడంతో పౌరసరఫరాల కార్యాలయాలకు పనిలేకుండా పోయింది. సచివాలయ వ్యవస్థ వచ్చిన తరువాత కార్డులను ఆయా సచివాలయాలకు మ్యాపింగ్ చేశారు. ఈ మ్యాపింగ్ ఇప్పుడు తిప్పలు తెచ్చింది. సచివాలయ వ్యవస్థ పుట్టిన మొదట్లో మ్యాపింగ్ చేశారు. తరువాత పట్టించుకోలేదు. 50 శాతానికి పైగా కార్డుదారులు ఆయా సచివాలయాల పరిధి నుంచి మరో సచివాలయ పరిధిలోకి లేదంటే మరో మండలానికి, జిల్లాలో వెళ్లిపోయారు. సచివాలయంలోని వివరాల్లో ఇలా వలస వెళ్లిపోయిన వారి వివరాలు లేవు. వీరి కార్డులు మాత్రం సచివాలయ జాబితాలో ఉంటున్నాయి. దీని ప్రకారం ఈ కేవైసీ చేయాల్సిన పేర్ల వివరాలను సచివాలయం వారీగా రేషన్ డీలర్లకు ఇస్తున్నారు. ఆ జాబితాలో చిరునామాలు, ఫోన్ నెంబర్లు లేవు. దీంతో ఎం చేయాలో తెలియక డీలర్లు తలలు పట్టుకుంటున్నారు. మరోవక్క, ఈ కేవైసీ ఈ నెల 31లోగా పూర్తి చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు.

టీడీపీ హయాంలో..

గతంలో టీడీపీ హయాంలో రేషన్ కార్డుదారుల సమాచారమంతా పౌరసరఫరాల కార్యాలయంలో ఉండేది. ప్రతి నెల రేషన్ డీలర్లు కీ రిజిస్టర్లు ఇచ్చేవారు. కార్డుదారుల వివరాలు, ఫోన్ నెంబర్లు, కుటుంబ సభ్యుల, రేషన్ డీలర్లు నమోదు చేసుకునేవారు. దీంతో కార్డుదారులు బియ్యానికి రాకపోతే ఫోన్ చేసి పిలిపించుకుని ఇచ్చేవారు. వైసీపీ వచ్చిన తరువాత డోర్ డెలివరీ విధానం రావడంతో కార్డుదారులు రేషన్ డిపోలకు రావడం లేదు. దీంతో కార్డుదారుల సమాచారం అందుబాటులో లేదు. మరి ఈ ఈకేవైసీ ఎప్పటికి పూర్తవుతుందో అంతుబట్టని స్థితిలో ఉంది.



రేపు వంశీ బెయిల్‌పై తీర్పు

విజయవాడ కోర్టులో ముగిసిన వాదనలు


విజయవాడ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): విజయవాడ జిల్లా జైలులో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తయ్యాయి. శుక్రవారం న్యాయాధికారి తీర్పు ఇవ్వనున్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ న్యాయస్థానంలో ప్రాసిక్యూషన్ తరఫున జీవీ రాజేంద్రప్రసాద్ బుధవారం వాదనలు వినిపించారు. వంశీ తరఫున డాక్టర్ వీడీఈశ్వరరావు వాదనలు వినిపించారు. ఇద్దరి వాదనలను విన్న అనంతరం న్యాయాధికారి హిమబిందు తీర్పును ఈ నెల 28కు రిజర్వ్ చేశారు. మరో దుసూరి సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన కేసులో వంశీతో పాటు అరెస్టయిన వెలినేని శివరామకృష్ణప్రసాద్, నిమ్మ చలపతి, గంటా వీర్రాజు, వేల్పుల వం శీ బెయిల్‌పై తీర్పును ఏప్రిల్ ఒకటో తేదీకి వాయిదా వేశారు.

కస్టడీ పిటిషన్‌పై రేపటికి వాయిదా

గన్నవరం: వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కస్టడీ పిటిషన్‌పై బుధవారం వాదనలు జరిగాయి. వంశీ తరఫున న్యాయవాది సత్యశ్రీ, ప్రాసిక్యూషన్ తరఫున జాయింట్ డైరెక్టర్ ప్రాసిక్యూషన్స్ కల్యాణి వాదనలు వినిపించారు. పోర్జరీ సంతకాలు చేసి, బెదిరించి, కుట్రపూరితంగా నకిలీ పత్రాలు సృష్టించి ఒకరి భూమిని మరొకరి చేతుల్లో పెట్టి తనకు చెందాల్సిన కేసుపై మరింత సమాచారం కోసం 5 రోజులు కస్టడీకి ఇవ్వాలని కల్యాణి వాదనలు వినిపించారు. ఇది ఎప్పుడో జరిగింది, ఐదేళ్లతరువాతని కస్టడీకి ఇవ్వాల్సిన అవసరం లేదని సత్య శ్రీ వాదించారు. ఇరు వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును శుక్రవారానికి వాయిదా వేశారు.









చిత్రజ్యోతి

SINCE 1965

'చిరు'నవ్వుల 'పండగ' బొమ్మ!



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తను రూపొందించే చిత్రానికి సంబంధించిన లేటేస్ట్ అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు అనిల్ రావిపూడి. అద్భుతమైన కామెడీ టైమింగ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు పేరొందిన ఆయన ఈ సారి కూడా వినోదభరిత ఇతివృత్తాన్నే ఎన్నుకున్నారు. కామెడీ, ఎమోషన్, యాక్షన్ అంశాలు కలగలిసే ఈ చిత్రంలో తను ఇంతవరకూ చేయని పాత్రను చిరంజీవి పోషిస్తున్నారు. తన అసలు పేరు.తో, శివశంకర వరప్రసాద్ గానే చిరంజీవి ఇందులో కనిపించనుండడం విశేషం.ఈ సినిమా స్క్రిప్ట్ సిద్ధం కావడంతో చిరంజీవికి ఫైనల్ నేరేషన్ ఇచ్చారు అనిల్. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఇక షూటింగ్ ప్రారంభించడమే తరువాయి. అదే విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ 'స్క్రిప్ట్ వినిపించడం పూర్తయింది.. గ్రీన్ సిగ్నల్ వచ్చింది. చిరంజీవిగారికి నా కథలో పాత్ర 'శంకర్ వరప్రసాద్‌'ని పరిచయం చేశా. ఆయనకు ఆ రోల్ బాగా నచ్చింది. ఇంకెందుకు ఆలస్యం.. మంచి ముహూర్తంతో.. 'చిరు'నవ్వుల 'పండగ బొమ్మకి శ్రీకారం' అని పేర్కొన్నారు అనిల్ రావిపూడి. సాహు గారపాటి నిర్మించే ఈ చిత్రంలో ఇద్దరు హీరోయిన్లు ఉంటారని అంటున్నారు.

ఎంటర్‌టైన్ చేయబోతున్నాం

- నితిన్



"రాబిన్‌హుడ్ ఫైనల్ కాపీ చూశాం. మా కష్టానికి తగిన ప్రతిఫలం లభించిందనే సంతృప్తి కలిగింది. కథ విన్నప్పుడే సినిమా పెద్ద విజయం అందుకుంటుందనే నమ్మకం కలిగింది. గతంలో నేను హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన 'భీష్మ' చిత్రం సూపర్‌హిట్ అయింది. 'రాబిన్‌హుడ్' చిత్రం దానికి మించి ఉండబోతోంది. ప్రేక్షకులను ఫుల్‌గా ఎంటర్‌టైన్ చేయబోతున్నాం' అని హీరో నితిన్ అన్నారు. ఆయన కథానాయకుడిగా వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన 'రాబిన్‌హుడ్' చిత్రం ఈనెల 28న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా చిత్రబృందం బుధవారం మీడియా సమావేశం నిర్వహించింది. వెంకీ కుడుముల మాట్లాడుతూ 'సినిమా కోసం మా టీమ్ అంతా చాలా కష్టపడింది. తప్పకుండా 'రాబిన్‌హుడ్' ఘన విజయాన్ని అందుకుంటుంది. ప్రేక్షకులు మా సినిమాను బ్లాక్ బస్టర్ చేస్తారనే నమ్మకం ఉంది' అని చెప్పారు. నిర్మాత వై. రవిశంకర్ మాట్లాడుతూ 'రాబిన్‌హుడ్' ప్రచార చిత్రాలతోనే ప్రేక్షకుల్లోకి చొచ్చుకెళ్లింది. నిర్మాణ విలువలు బాగున్నాయి. మంచి పాటలు, ఆకట్టుకునే రొమాంటిక్ సన్నివేశాలు, అదరగొట్టే యాక్షన్ సీక్వెన్స్ ఈ చిత్రంలో మిళితమై ఉంటాయి. సినిమా ఆద్యంతం అలరిస్తుంది' అని చెప్పారు.

మునుపెన్నడూ చూడని మాస్ లుక్



కథానుగుణంగా పాత్రలో ఒదిగి అద్భుతంగా భావోద్వేగాలను పలికించగల అరుదైన నటుల్లో కథానాయకుడు నాని ఒకరు. ఆయన హీరోగా తెరకెక్కుతోన్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్ - రా స్టేట్‌మెంట్'. ఇప్పటివరకూ తెలుగులో రాని విభిన్న కథ, కథనాలతో ఈ సినిమా రూపొందుతోందని యూనిట్ తెలిపింది. శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది. థ్రిల్లింగ్ అంశాలతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగే ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు యూనిట్ ప్రకటించింది. విడుదలకు ఇంకా ఏడాది సమయం ఉన్న విషయాన్ని తెలుపుతూ బుధవారం నాని కొత్త లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. కండలు తిరిగిన దేహం, భుజాన తుపాకితో మునుపెన్నడూ చూడని మాస్ లుక్‌లో ఆయన ఆకట్టుకున్నారు. ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: అనిరుధ్ రవిచందర్, సినిమాటోగ్రఫీ: జీకే విష్ణు

భారీ ఓపెనింగ్స్ ఖాయం

నాగచైతన్య



'తనలోని ధైర్యమే నిర్మాతగా వంశీని ఈ స్థాయిలో నిలబెట్టింది. ఆయన జడ్జిమెంట్‌లో తిరుగుండదు. ప్రచార చిత్రాలతోనే 'మ్యాడ్ మాక్స్' సినిమా ప్రేక్షకులకు దగ్గరైంది. ఈ సినిమాకు భారీ ఓపెనింగ్స్ ఖాయం' అని హీరో నాగచైతన్య అన్నారు. బ్లాక్‌బస్టర్ చిత్రం 'మ్యాడ్'కు సీక్వెల్‌గా తెరకెక్కిన సినిమా 'మ్యాడ్ స్క్వేర్'. సంగీత్ శోభన్, నార్నే నితిన్, నితిన్ రామ్ ప్రధాన తారాగణం. కల్యాణ్ శంకర్ దర్శకుడు. నాగవంశీ సమర్పణలో హారికా సూర్యదేవర, సాయిసౌజన్య నిర్మించారు. ఈ నెల 28న ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా యూనిట్ బుధవారం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ముఖ్య అతిథిగా హాజరైన నాగచైతన్య మాట్లాడుతూ "మ్యాడ్ స్క్వేర్' లాంటి సినిమాలు మనసుకు ఉల్లాసం కలిగిస్తాయి. సానుకూల దృక్పథాన్ని పెంచుతాయి. 'సరదాగా 'మ్యాడ్' లాంటి సినిమాలు చూడండి' అని డాక్టర్లు కూడా తమ పేషంట్లకు సిఫారసు చేయాలి. పాత్రలు, కథ మన జీవితాలకు దగ్గరగా ఉంటాయి. ఇలాంటి సినిమాలను స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలసి చూడాలి. 'మ్యాడ్ స్క్వేర్' విడుదలయ్యాక నటీనటులు అంతా ప్రేక్షకుల కుటుంబంలో ఒకరవుతారు. తెరపై కామెడీ పండించడం అంత సులువు కాదు. నార్నే నితిన్, శోభన్, రామ్ అద్భుతంగా నటించారు. కల్యాణ్ దర్శకత్వం అద్భుతంగా ఉంటుంది' అని అన్నారు. నాగవంశీ మాట్లాడుతూ 'మ్యాడ్ స్క్వేర్' సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకులను ఆద్యంతం నవ్వుల్లో ముంచెత్తేలా ఉంటుంది. టికెట్ కోసం పెట్టిన ప్రతి రూపాయికీ న్యాయం జరిగిందని ప్రేక్షకులు భావిస్తారు' అని చెప్పారు. హారికా సూర్యదేవర మాట్లాడుతూ 'కామెడీ నేపథ్యంలో సాగే కథతో ఏకంగా ఫ్రాంఛైజీ చిత్రాలు చేస్తున్నారంటే అది మా దర్శకుడి గొప్పదనమే. ప్రచార చిత్రాల్లో కొంతే చూశారు. సినిమా మరింత అలరిస్తుంది' అని తెలిపారు. మన జీవితాలతో ముడిపడిన అంశాన్ని ఇతివృత్తంగా తీసుకొని తెరకెక్కిస్తున్న వినోదాత్మక చిత్రం ఇదని నార్నే నితిన్ అన్నారు. ఈ సినిమాలో కామెడీ చాలా కాలం పాటు ప్రేక్షకులకు గుర్తుండిపోతుందని సంగీత్ శోభన్ తెలిపారు.



మేలో భూల్ ఛుక్

అడివి శేష్ కథానాయకుడిగా నటిస్తున్న స్పై థ్రిల్లర్ 'గూఢచారి 2'తో కథానాయికగా తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నారు బాలీవుడ్ భామ వామికా గబ్బి. అయితే ఈ లోపులో ఓ హిందీ చిత్రంతో సందడి చేసేందుకు సిద్ధమయ్యారు వామిక. రాజ్‌కుమార్ రావుకు జోడీగా వామిక నటించిన 'భూల్ ఛుక్ మాఫ్' చిత్రం విడుదల తేదీ ఖరారైంది. మే 9న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు యూనిట్ బుధవారం తెలిపింది. ఈ సందర్భంగా మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ రొమాంటిక్ కామెడీకి కరణ్ శర్మ దర్శకుడు. వారాణసి నేపథ్యంలో సాగే ఓ మంచి ప్రేమకథతో ముడిపడిన చిత్రమిది. 'ఛావా' చిత్రంతో ఇండస్ట్రీ హిట్ కొట్టిన మడ్డోక్ ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండడం అంచనాలను పెంచింది.

మైత్రీ సంస్థ ద్విభాషా చిత్రం



'లవ్ టుడే, డ్రాగన్' చిత్రాలతో కథానాయకుడిగా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు ప్రదీప్ రంగనాథన్. ఇప్పుడు ఆయనతో ప్రముఖ టాలీవుడ్ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు, తమిళ భాషల్లో ఓ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'ప్రేమలు' చిత్రంతో యువతను మెప్పించిన మమితాబైజు ప్రదీప్‌కు జోడీగా నటిస్తున్నారు. కీర్తిశ్వరన్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. బుధవారం పూజా కార్యక్రమాలతో చిత్రీకరణ ప్రారంభించారు. శరత్‌కుమార్ కీలకపాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: నికేత్ బొమ్మి, ఎడిటర్: భరత్ విక్రమన్.

నాలో ఏదో మొదలైందని...



విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సంతాన ప్రాప్తిరస్తు'. సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా 'నాలో ఏదో మొదలైందనీ.. నీ చెలిమే రుజువైందని..' అంటూ సాగే పాటను బుధవారం విడుదల చేశారు. శ్రీజో రాసిన ఈ పాటను దినకర్, అదితి పాడారు. సునీల్ కశ్యప్ స్వరాలు అందించారు. విక్రాంత్, చాందినీ చౌదరిపై ఈ పాట చిత్రీకరించారు. ఈ సందర్భంగా హీరో విక్రాంత్ మాట్లాడుతూ 'చాలా ఎంజాయ్ చేస్తూ ఈ సినిమాకు పని చేశాం. 'నాలో ఏదో' పాట అద్భుతంగా ఉంటుంది. ఈ పాటను మీరంతా ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు.

నిర్మాత మధుర శ్రీధరరెడ్డి మాట్లాడుతూ 'మా సంస్థకు సునీల్ గుర్తుండిపోయే పాటలు ఎన్నో ఇచ్చారు. అలాగే 'నాలో ఏదో..' పాట కూడా టాప్ టెన్ ఛాట్ బస్టర్స్‌లో ఉంటుందని నా నమ్మకం' అన్నారు. 'హీరో హీరోయిన్ల లవ్‌జర్నీని చూపించే పాట ఇది. మ్యూజిక్ లవర్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉంటుంది. ప్రస్తుత సమాజంలోని ఒక సమస్యను తీసుకుని యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా 'సంతాన ప్రాప్తిరస్తు' చిత్రాన్ని రూపొందించాం' అని చెప్పారు దర్శకుడు సంజీవ్‌రెడ్డి.

అందులో తప్పేముంది?

- మోహన్‌లాల్



మలయాళ చిత్ర కథనాయకుడు మోహన్‌లాల్ ఇటీవల శబరిమల అయ్యప్ప క్షేత్రాన్ని సందర్శించారు. తన ఆప్త మిత్రుడు, నటుడు మమ్ముట్టి కోసం ప్రత్యేక పూజలు జరిపించారు. మమ్ముట్టి అసలు పేరు మహమ్మద్ కుట్టి కనుక ఆ పేరుతోనే మోహన్‌లాల్ పూజలు చేయించడం విమర్శలకు కారణమైంది. అలా ఎలా చేస్తారని చాలా మంది సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. దానిపై ఆయన స్పందిస్తూ అందులో తప్పేముందని ప్రశ్నించారు. 'మమ్ముట్టి కోసం పూజలు జరిపించడం నా వ్యక్తిగత విషయం. ఇటీవల ఆయన స్వల్ప అనారోగ్యానికి గురయ్యారు. ఇప్పుడు బాగానే ఉంది. ఆయన ఆరోగ్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' అని మోహన్‌లాల్ తెలిపారు.

ఇక్కడే స్థిరపడాలని అనిపిస్తోంది

సన్నీ డియోల్



టాలీవుడ్‌లో స్థిరపడాలని ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్. ఆయన హీరోగా తెలుగు దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'జాట్'. తెలుగు నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్స్ మీడియా సంయుక్తంగా నిర్మించాయి. ఏప్రిల్ 10న విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌ని ముంబైలో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో సన్నీ డియోల్ మాట్లాడుతూ 'బాలీవుడ్ నిర్మాతలు టాలీవుడ్ వాళ్లని చూసి నేర్చుకోవాలి. ఎందుకంటే ఒకసారి స్క్రిప్ట్ లాక్ అయితే పూర్తిగా దర్శకుడిపైనే నమ్మకం ఉంచుతారు. టాలీవుడ్ వాళ్లతో కలసి పనిచేయడం నాకు నచ్చింది. నేను సౌత్ వాళ్లతో మరో సినిమా చేయాలనుకుంటున్నా. ఇక్కడే స్థిరపడాలని కూడా అనిపిస్తోంది' అని అన్నారు.



బెంగళూరు-భువనేశ్వర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు పచ్చజెండా చూపుతున్న డీఆర్ఎం లలిత్ బొహ్రా, ఇతర ఉన్నతాధికారులు

విద్యుత్ రైలుకు వందేళ్లు

విద్యుత్ రైలును ప్రారంభించి వందేళ్ల పూర్తయిన నేపథ్యంలో వాల్తేరు డివిజన్‌లో బుధవారం శతాబ్ది వేడుకలు నిర్వహించారు. విద్యుత్ లోకోషెడ్‌లో త్రివర్ణ పతాకం థీమ్‌తో బెంగళూరు-భువనేశ్వర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ లోకో (ఇంజన్)ను తీర్చిదిద్దారు. ఈ రైలుకు డీఆర్ఎం లలిత్ బొహ్రా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ 1925 ఫిబ్రవరి 3న బాంబే విక్టోరియా టెర్మినస్-కుర్లా మధ్య తొలి విద్యుత్ రైలు నడిచిందన్నారు. విద్యుదీకరణతో రైల్వే రంగంలో అద్భుతమైన మార్పులు వచ్చాయన్నారు. ఏడీఆర్ఎం శాంతారామ్, సీనియర్ డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్) బి.షణ్ముఖరావు, సీనియర్ డీసీఎం కె.సందీప్, ఎలక్ట్రికల్ శాఖ అధికారులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు. - విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి



కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి

▸ తెలుగు ఎంపీల డిమాండ్.. జంతర్‌మంతర్ వద్ద ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 26(ఆంధ్రజ్యోతి): రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని తెలుగు రాష్ట్రాల ఎంపీలు డిమాండ్ చేశారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బుధవారం కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో సాధన సమితి అధ్యక్షుడు జెరిపోతుల పరశురామ్, జాతీయ సలహాదారు ఆళ్ల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ధూంధాం సభకు టీడీపీ ఎంపీలు బీద మస్తాన్‌రావు, కలిశెట్టి అప్పలనాయుడు, బీజేపీ ఎంపీలు ఆర్.కృష్ణయ్య, ఈటల రాజేందర్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ ఫొటో ముద్రించినప్పుడే రాజ్యాంగాన్ని గౌరవించినట్టు అవుతుందన్నారు. నాడు అంబేడ్కర్ లేకుంటే నేడు ఆర్బీఐ లేదని ఆర్.కృష్ణయ్య అన్నారు.

ఉత్తర కోస్తాలో వర్షం.. నేటి నుంచి ఎండలు

విశాఖపట్నం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. దీని ప్రభావంతో బుధవారం ఉత్తరకోస్తాలో అక్కడక్కడా వర్షాలు కురిశాయి. కోస్తా, రాయలసీమల్లో అనేకచోట్ల ఎండ తీవ్రత కొనసాగింది. నంద్యాలలో 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కాగా రానున్న 24గంటల్లో రాష్ట్రంలో ఎండ తీవ్రత పెరుగుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

జడ్పీ చైర్మన్, ఎంపీపీల ఎన్నికల నిలిపివేతకు హైకోర్టు నో

అమరావతి: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జడ్పీ చైర్‌పర్సన్, ఎంపీపీ ఎన్నిక కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్‌లో జోక్యం చేసుకొనేందుకు హైకోర్టు నిరాకరించింది. అయితే, ఎన్నిక ఫలితాలు కోర్టు ఇచ్చే తుదితీర్పునకు లోబడి ఉం టాయని స్పష్టం చేసింది. విచారణను 1వ తేదీకి వాయిదా వేసింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఖాళీలు భర్తీ చేయకుండా అధ్యక్షుల ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయడంపై కౌంటర్ దాఖలు చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ బుధవారం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి X @SCRailwayindia
ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

టెండరు ప్రకటన నం. 17 to 18_DRM_W_HYB_25 తేది: 25.03.2025

భారత రాష్ట్రపతి తరఫున డివిజనల్ రైల్వే మేనేజర్ / పనులు / హైదరాబాద్ డివిజన్ దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు 16.04.2025న 15.00 గం.ల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1, టెండరు నం.17_DRM_W_HYB_25, పనిపేరు : HYB Div: మాసాయిపేట వద్ద కొత్త గూడ్స్ షెడ్ అభివృద్ధి: a. 700*16 మీటర్ల స్లీపర్ మ్యాట్టింగ్‌తో గూడ్స్ ప్లాట్‌ఫారం. b. లైటింగ్ ఫెసిలిటీ మరియు కాంక్రీట్ పేవ్‌మెంట్‌తో విడి ఎంట్రీ మరియు ఎగ్జిట్ కొరకు 8 మీటర్ల వెడల్పు రెండు అప్రోచ్ రోడ్లు. c. రీటైనింగ్ వాల్ మరియు డ్రైన్ ఏర్పాటు. d. PF లోడింగ్/ అన్‌లోడింగ్‌తో పాటు 8 హైమాస్ట్ లైట్లు. సుమారు విలువ రూ. : 7,11,37,190/-, బయానా రూ.5,05,700/-.

క్ర.సం.2, టెండరు నం.17_DRM_W_HYB_25 పనిపేరు: SC-DHNE సెక్షన్: కాచిగూడ: పిట్‌లైన్ నం.2&3 ట్రాక్ స్ట్రక్చర్ యొక్క పాత ఫిట్‌మెంట్ ప్రతిపాదించబడినది. సుమారు విలువ రూ. : 1,88,59,884/-, బయానా రూ.2,44,300/-

తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ : www.ireps.gov.in దర్శించగలరు.
Sr.DEN/Co-ord/HYB

ఇ-టెండరు ప్రకటన నం. 460/ DRM/W/GNT

దిగువ పనుల కొరకు దిగువ సంతకందారు 16.04.2025న 15:30 గం.ల వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.: 01, టెండరు ఐడి: 2759 Sr.DEN/DEN: నార్త్, పని వివరణ: GNT డివిజన్: PFDP-NDKD సెక్షన్- 9.84 కి.మీ సరిహద్దు పొడవు (ఫేజ్-II) కోసం 130 KMPH మరియు అంతకంటే ఎక్కువ వేగంతో ట్రాక్ వెంబడి సరిహద్దు గోడ ఏర్పాటు సుమారు విలువ:రూ.9,77,37,741/-, బిడ్ సెక్యూరిటీ: రూ.6,38,700/-

క్ర.సం.: 02, టెండరు ఐడి: 2760, Sr.DEN/DEN: నార్త్, పని వివరణ: GNT డివిజన్: PFDP-NDKD సెక్షన్- 7.56 కి.మీ సరిహద్దు పొడవు (ఫేజ్-II) కోసం 130 KMPH మరియు అంతకంటే ఎక్కువ వేగంతో ట్రాక్ వెంబడి సరిహద్దు గోడ ఏర్పాటు. సుమారు విలువ: రూ.7,53,71,478/-, బిడ్ సెక్యూరిటీ: రూ.5,26,900/-

1.ఆన్‌లైన్ ఇ-బిడ్ల దాఖలుకు చివరి తేది 16.04.2025న 15.30 గం.ల వరకు. సవివర సమాచారం కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in కు లాగిన్ కాగలరు.
2.ఏదేని తదుపరి సమాచారం / సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడుతుంది.
డివిజనల్ రైల్వే మేనేజర్, (పనులు), గుంటూరు

బహిరంగ టెండరు ప్రకటన నం. B-E29-TRD-TNDR-25-24-25 తేది. 24.03.2025

దిగువ సంతకందారు దిగువ పనులకు IREPS లో టెండర్లు కోరడమైనది.

టెండరు నం.: B-E29-TRD-TNDR-25-2024-25 పని పేరు: విజయవాడ డివిజన్ - GDR-BZA సెక్షన్‌లో భద్రతకు సంబంధించి లీనింగ్ OHE నిర్మాణాల భర్తీ. సుమారు విలువ: రూ. 1,18,38,316.50, పూర్తి చేయు కాలం: 12 నెలలు. బిడ్ సెక్యూరిటీ (EMD): రూ.2,09,200/-, ముగింపు తేది: 17.04.2025న 15.00 గం.లకు. టెండరు ఫారమ్ ధర (రూ.): లేదు
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TrD, విజయవాడ

బహిరంగ టెండరు ప్రకటన నం. B-E29-TRD-TNDR-26-24-25 తేది. 25.03.2025

దిగువ సంతకందారు దిగువ పనులకు IREPS లో టెండర్లు కోరడమైనది.

టెండరు నం.: B-E29-TRD-TNDR-26-2024-25 పని పేరు: విజయవాడ డివిజన్ - GDR-BZA సెక్షన్‌లో భద్రతకు సంబంధించి ట్రాక్‌ను పెంచడం వలన OHE నిర్మాణాల తక్కువ కాంటాక్ట్ వైర్ ఎత్తు మరియు OHE నిర్మాణాలు క్రిటికల్ ఇంప్లాంటేషన్ భర్తీ. సుమారు విలువ: రూ. 2,51,63,874.03, పూర్తి చేయు కాలం: 12 నెలలు. బిడ్ సెక్యూరిటీ (EMD): రూ.2,75,800/-. ముగింపు తేది: 21.04.2025న 15.00 గం.లకు. టెండరు ఫారమ్ ధర (రూ.): లేదు
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TrD, విజయవాడ

టెండరు నం.GTL-EM-48-2024-25 తేది: 24.03.2025

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/ గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.
టెండరు నెం: GTL-EM-48-2024-25, పని పేరు: గుంతకల్ స్టేషన్: గుంతకల్ స్టేషన్ వద్ద కోచ్ వాటరింగ్ ఏర్పాట్లు మరియు క్విక్ వాటరింగ్ సౌకర్యాల స్థాయి పెంపుదల-విద్యుత్ ఏర్పాట్లు. సుమారు విలువ: రూ.3,04,81,162.30/- ముగింపు తేది మరియు సమయం: 15.04.2025న 15.00 గం.లకు.
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ కాగలరు. టెండరుకు ఏదైనా సవరణ ఉంటే అది ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండరు డాక్యుమెంట్లను టెండరుదారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
గమనిక: ఇ-టెండరులో పాల్గొనుటకు/బిడ్ వేయుటకు టెండరుదారు చెల్లుబాటులో కలిగిన డిఎస్‌సి (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగియుండవలెను.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ,గుంతకల్

ఇ-టెండరు ప్రకటన నం.10-2025 తేది: 25.03.2025

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ ఇంజినీర్/ కో-ఆర్డినేషన్/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.: 01, టెండరు నం: Engg-GTL-Co-ord-1802, పని వివరణ: గుంతకల్ డివిజన్, గుంతకల్ స్టేషన్ - గుంతకల్ స్టేషన్ వద్ద క్విక్ వాటరింగ్ సదుపాయాలు మరియు కోచ్ వాటరింగ్ ఏర్పాట్ల స్థాయి పెంపుదల. ప్రకటిత విలువ: రూ.8,54,25,297.63 బయానా: రూ.5,77,100.00

క్ర.సం.: 02, టెండరు నం: Engg-GTL-North-1803, పని వివరణ: గుంతకల్ డివిజన్- ADEN/RC సబ్ డివిజన్ క్రింద SW-I: కృష్ణ - స్టేషన్‌లో ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకులు 2.25 లక్షల లీటర్ల సామర్థ్య ఆర్‌సిసి ట్యాంక్ ఏర్పాటు. SW-II: నల్వార్ - 50,000 లీటర్ల జిఆర్‌పి ట్యాంక్ మరియు SW-III: జివెల్‌ఆర్ సమీపాన 50,000 లీటర్ల సామర్థ్య జిఆర్‌పి ట్యాంక్ మరియు స్టేషన్‌లో 2.25 లక్షల లీటర్ల సామర్థ్య ఆర్‌సిసి ట్యాంక్. ప్రకటిత విలువ: రూ.4,19,05,798.74 బయానా: రూ.3,59,500.00

క్ర.సం.: 03, టెండరు నం: Engg-GTL-West-1804, పని వివరణ: గుంతకల్ డివిజన్- (SW-I) తిరుపతి-TPTY యార్డులో పాడైన వాటర్ పైప్‌లైన్లకు మరమ్మతులు. (SW-II) తిరుపతి-TPTY యార్డు వద్ద సిహెచ్: 90/24 నుండి 92/10 వద్ద యార్డు డ్రైన్ కు మరమ్మతులు ప్రకటిత విలువ: రూ.83,77,928.69 బయానా: రూ.1,67,600.00

క్ర.సం.: 04, టెండరు నం: Engg-GTL-Bridges-1805, పని వివరణ: గుంతకల్ డివిజన్- GTL డివిజన్‌లో BRI/SOUTH & BRI/RENIGUNTA అధికార పరిధిలో గల ROBs తనిఖీ మరియు PSC గిర్డర్లపై క్రాడిల్ అరేంజ్‌మెంట్ ఏర్పాటు. ప్రకటిత విలువ: రూ.4,55,31,345.70 బయానా: రూ.3,77,700.00

క్ర.సం.: 05, టెండరు నం: Engg-GTL-Bridges-1806, పని వివరణ: గుంతకల్ డివిజన్- GTL డివిజన్‌లో BRI/NORTH & BRI/CENTRAL అధికార పరిధిలో గల ROBs తనిఖీ మరియు PSC గిర్డర్లపై క్రాడిల్ అరేంజ్‌మెంట్ ఏర్పాటు. ప్రకటిత విలువ: రూ.3,06,13,534.61 బయానా: రూ.3,03,100.00

క్ర.సం.: 06, టెండరు నం: Engg-GTL-North-1807, పని వివరణ: గుంతకల్ డివిజన్: SW-I: గుంతకల్ డివిజన్: DEN/North అధికార పరిధి: GY-WD, KLU-GTL & BAY - GTL సెక్షన్ (UP/DN): ADEN/North సబ్ డివిజన్ల యొక్క SSE/P.Way/BG/GTL,Central/GTL, BAY సెక్షన్‌లో స్టేషన్ యార్డ్ లైన్లు కలుపుకుని భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు ప్రతిపాదించబడినవి. SW-II: GTL-WADI (UP):1.000 Km (UP 456 నుండి 457 Km) పొడవు కొరకు PSC 6 స్లీపర్‌పై కొత్త 60kg/ R260 రైల్‌తో exg.60kg/90 UTS యొక్క త్రూ రైల్ రెన్యువల్ (ప్రైమరీ). TRR (P) ప్రకటిత విలువ: రూ.3,01,63,568.40 బయానా: రూ.3,00,800.00

క్ర.సం.: 07, టెండరు నం: Engg-GTL-North-1808, పని వివరణ: గుంతకల్ డివిజన్: SW-I: గుంతకల్ డివిజన్: DEN/North అధికార పరిధి: GY-WD సెక్షన్ (UP/DN): ADEN/AD, సబ్ డివిజన్ యొక్క SSE/P.Way/AD,MALM సెక్షన్‌లో స్టేషన్ యార్డ్ లైన్లు కలుపుకుని భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు ప్రతిపాదించబడినవి. SW-II: GTL-WADI (UP):1.64 Km (UP 477.360 నుండి 479.000 Km) పొడవు కొరకు PSC 6 స్లీపర్‌పై కొత్త 60kg/ R260 రైల్‌తో exg.60kg/90 UTS యొక్క త్రూ రైల్ రెన్యువల్ (ప్రైమరీ). TRR (P). SW-III: GTL-WADI (UP):1.50 Km (UP 479.000 నుండి 480.500 Km) పొడవు కొరకు PSC 6 స్లీపర్‌పై కొత్త 60kg/ R260 రైల్‌తో exg.60kg/90 UTS యొక్క త్రూ రైల్ రెన్యువల్ (ప్రైమరీ). TRR (P). SW-IV: GTL-WADI (UP):0.77 Km (UP 480.500 నుండి 481.270 Km) పొడవు కొరకు PSC 6 స్లీపర్‌పై కొత్త 60kg/ R260 రైల్‌తో exg.60kg/90 UTS యొక్క త్రూ రైల్ రెన్యువల్ (ప్రైమరీ). TRR (P). SW-V : GTL-WADI (UP):0.145 Km (UP 538.260 నుండి 538.405 Km) పొడవు కొరకు PSC 6 స్లీపర్‌పై కొత్త 60kg/ R260 రైల్‌తో exg.60kg/90 UTS యొక్క త్రూ రైల్ రెన్యువల్ (ప్రైమరీ). TRR (P) ప్రకటిత విలువ: రూ.3,69,13,179.75 బయానా: రూ.3,34,600.00

క్ర.సం.: 08, టెండరు నం: Engg-GTL-North-1809, పని వివరణ: గుంతకల్ డివిజన్- DEN/North అధికార పరిధి: GY-WD సెక్షన్ (UP/DN): ADEN/RC సబ్ డివిజన్లలో SSE/P.Way/RC & YG సెక్షన్లలో స్టేషన్ యార్డ్‌లైన్లు కలుపుకుని భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు ప్రతిపాదించబడినవి. ప్రకటిత విలువ: రూ.3,29,35,535.78 బయానా: రూ.3,14,700.00

ముగింపు తేది & సమయం: 22.04.2025న 15.00 గం.లకు
ఏవేని సవరణలు ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును.
A0382 డివిజనల్ రైల్వే మేనేజర్/ పనులు/ గుంతకల్

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దర్శించండి వెబ్‌సైట్ : www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in

గుండె ఆగిపోతోంది..!

దేశంలో పెరుగుతున్న గుండెపోటు మరణాలు.. ప్రపంచవ్యాప్తంగా 38 సెకన్లకు ఒకరు మృతి



▸ రాష్ట్రంలోనూ అధికమైన ఆకస్మిక మరణాలు
▸ కొవిడ్ తర్వాత పెరిగిన హార్ట్ ఎటాక్‌లు
▸ అధిక స్టెరాయిడ్స్ వాడకంతో గడ్డకడుతున్న రక్తం
▸ సీపీఆర్‌పై శిక్షణ ఇవ్వాలని గుండె వైద్యుల సూచన

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో ఇటీవల సంభవించిన ఆకస్మిక గుండెపోటు మరణాలను పరిశీలిస్తే ఎలాంటి ముందస్తు లక్షణాలు లేకుండా మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది. సాధారణంగా గుండెపోటు వచ్చే ముందు ఛాతిలో విపరీతమైన నొప్పి, గుండెల్లో, గొంతులో మంట, కొంతదూరం నడిచినా ఆయాసం రావడం, ఎడమ చేయి బాగా లాగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే 40 శాతం మందిలో ఈ లక్షణాలేమీ లేకుండానే గుండెపోటుకు గురవుతున్నారు. 15 శాతం మంది మాత్రం జన్యుపరమైన సమస్యలతో గుండెపోటుకు గురవుతున్నారు. అయితే చాలామంది బీపీ, షుగర్ ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ఆహార నియంత్రణ లేకపోవడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, వ్యాయామం లేకపోవడం, ధూమ, మద్యపానం కారణంగా సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు. ఈ కారణాలతో ఆకస్మిక గుండెపోటు కేసులు పెరుగుతున్నాయి. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోతే భవిష్యత్తులో గుండెపోటు మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని వైద్యనిపుణులు చెబుతున్నారు.

కొవిడ్ ఒక కారణం...

కొవిడ్ తర్వాత గుండె సమస్యలు పెరిగాయని వైద్యులు నిర్ధారిస్తున్నారు. కొవిడ్ బారినపడిన వారిలో, వ్యాక్సిన్లు వేయించుకున్న కొద్ది మందిలో గుండె సమస్యలు తలెత్తుతున్నాయి. మరోవైపు కొవిడ్ సమయంలో అధిక మోతాదులో స్టెరాయిడ్స్ ఉపయోగించడం కూడా పెద్ద సమస్యగా మారింది. స్టెరాయిడ్స్ తీసుకున్నవారికి షుగర్, బీపీ వంటి సమస్యలు వచ్చాయి. ఈ విషయం తెలియక చాలా మంది ఎప్పటిలానే సాధారణ జీవితాన్ని గడుపుతున్నారు. ఇలాంటి వారిలో రక్తం చిక్కగా మారి అకస్మాత్తుగా గడ్డకడుతోంది. దీంతో ఆ భారం గుండెపై పడి చాలా మంది మృత్యువాతపడుతున్నారు. ఇలాంటి వాటిని నివారించాలంటే ప్రతి ఏటా కచ్చితంగా హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద లక్ష్మీపురం గ్రామస్థులు ఆన్‌లైన్ విషయమై సర్వేయర్‌తో వాగ్వాదానికి దిగారు. ఆ సమయంలో పొలం యజమాని వెంకటరావుకు(47) అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మరణించారు.

తిరుపతి జిల్లా వడమాలపేట ఏఎస్సై... బైక్‌పై వస్తుండగా ఉన్నట్టుండి గుండె పోటు వచ్చింది. దీంతో డ్రైవింగ్ చేస్తున్న కానిస్టేబుల్ బైక్‌ను కంట్రోల్ చేయలేక ఇద్దరూ కిందపడిపోయారు. అంబులెన్స్ వచ్చేలోపు ఏఎస్సై మరణించారు.

కానిస్టేబుల్ సెలెక్షన్స్‌లో భాగంగా నిర్వహించిన పరుగు పందెంలో ఒక అభ్యర్థి పరిగెత్తుతూ గుండెపోటుకు గురై ప్రాణాలు విడిచారు.

వ్యాయామంతో చెక్..

గుండెపోటు, గుండె సంబంధిత వ్యాధుల నివారణకు వ్యాయామం తొలి మందు. ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ వ్యాయామంతో పాటు వాకింగ్ చేయాలి. వాకింగ్ చేసేవారి రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ బ్లాక్స్ పెరిగే అవకాశం తక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా షుగర్ వ్యాధిగ్రస్తుల్లో రక్తనాళాలు సన్నబడి రక్తప్రసరణకు అవరోధం ఏర్పడుతుంది. షుగర్ రోగులు ప్రతి రోజు 45 నిముషాల పాటు వ్యాయామం చేయాలని, అలా చేస్తే బ్లాక్స్ ఏర్పడే అవకాశం తగ్గుతుందని సూచిస్తున్నారు.

గుండెపోటు మరణాలకు భారత్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది! ప్రపంచవ్యాప్తంగా ఏటా 1.86 కోట్ల మంది గుండెపోటుతో మరణిస్తుంటే.. అందులో భారత్‌లోనే 25 శాతం మంది ఉంటున్నారు. వీరిలో 40 ఏళ్లలోపు వారు అధికంగా ఉంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే ప్రతి 38 సెకన్లకు ఒకరు గుండెపోటుతో మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఏపీలోనూ మరణాలుపెరుగుతున్నాయి.

బేసిక్ సీపీఆర్‌పై శిక్షణ..

గుండెపోటుకు గురైన వారిని సీపీఆర్ ద్వారా కొంత వరకూ రక్షించవచ్చు. దీనివల్ల ఆకస్మిక మరణాలను తగ్గించే అవకాశం ఉంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి ఒక్కరికీ బేసిక్ సీపీఆర్ శిక్షణ ఇస్తారు. భారత్‌లో దీనిపై అవగాహన కల్పించడం లేదు. గుండెపోటుకు గురైనవారికి ఛాతిపై నొక్కుతూ నోటి ద్వారా గాలిని అందిస్తే ఆగిపోయిన గుండెను తిరిగి కొట్టుకునేలా చేయవచ్చు. బేసిక్ సీపీఆర్ శిక్షణపై ప్రభుత్వాలు అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

వ్యక్తిగత జాగ్రత్తలు

ప్రస్తుతం ఉద్యోగ, వ్యాపారాల్లో పని ఒత్తిడి అధికంగా ఉంటోంది. గుండె సంబంధిత సమస్యలకు దూరంగా ఉండాలంటే పనిఒత్తిడి తగ్గించుకోవాలి. ఒత్తిడి నివారణ వ్యాయామం చేయాలి. తగినంత సమయం నిద్రకు కేటాయించాలి. ధూమ, మద్యపానం అలవాటు తగ్గించుకోవాలి. ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. మాంసాహారం తక్కువ తినాలి. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. నూనె తగ్గించాలి.

గుండెపోటుకు కారణాలు..

- వయసు పెరగడం, కొలెస్ట్రాల్ ఎక్కువవడం, ఊబకాయం.
- వారసత్వంగా వచ్చే సమస్యలు
- ధూమపానం, మద్యపానం చేయడం
- కొవిడ్ ప్రభావం, స్టెరాయిడ్స్ అధిక వినియోగం
- ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో మార్పులు, ప్రొటీన్ తగ్గుదల

గుండె సమస్యను గ్యాస్ అనుకోవద్దు



చాలామంది గుండె సమస్యను గ్యాస్ అనుకుని ఇంటి వద్ద వాకింగ్ చేస్తూ, గ్యాస్ నియంత్రణ మాత్రలు వేసుకుంటున్నారు. గోల్డెన్ అవర్ అనేది చాలా కీలకం. ఆ సమయంలో ప్రాథమిక చికిత్స అందించకపోతే హార్ట్‌లో మజిల్ డ్యామేజ్ అవుతుంది. గుండెపోటు వచ్చిన గంటలోపు ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలి. గోల్డెన్ అవర్‌లో ప్రైమరీ యాంజియో ప్లాస్టీ చేస్తే గుండెకు రక్షణ కలగడంతో పాటు జీవన ప్రమాణం పెరుగుతుంది. క్రీడాకారులకు, కానిస్టేబుల్, ఎస్సై ఎంపికలో నిర్వహించే పరీక్షలకు ముందు ప్రతి ఒక్కరికీ ఈసీజీతో పాటు గుండె పరీక్షలు చేయాల్సిన అవసరం ఉంది. దీని వల్ల ఆకస్మిక మరణాలను నివారించవచ్చు.

డా. శ్రీమన్నారాయణ, చీఫ్ కార్డియాలజిస్ట్, సెంటిని హాస్పిటల్స్, విజయవాడ

ఇకపై డిగ్రీలో రెండు సబ్జెక్టులు!

▸ ఒకే సబ్జెక్టు స్థానంలో తెచ్చే యోచన
▸ ప్రస్తుత విధానంపై అధ్యయనానికి కమిటీ
▸ 3 వారాల్లోగా ప్రభుత్వానికి నివేదిక
▸ 2025-26 నుంచే మార్పు దిశగా అడుగులు
▸ ఒకే ప్రధాన సబ్జెక్టుతో నష్టపోతున్న విద్యార్థులు
▸ హడావుడిగా తీసుకొచ్చిన వైసీపీ ప్రభుత్వం



అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): డిగ్రీ విద్యలో సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇక నుంచి డిగ్రీలో రెండు ప్రధాన సబ్జెక్టులను(టూ మేజర్) బోధించేందుకు వీలుగా కసరత్తు చేస్తోంది. వైసీపీ హయాంలో అప్పటి వరకు ఉన్న మూడు ప్రధాన సబ్జెక్టుల విధానాన్ని మార్చి.. ఒకే సబ్జెక్టు(సింగిల్ మేజర్)కు డిగ్రీని కుదించారు. అయితే.. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపడంతోపాటు ఒకే సబ్జెక్టులో పాఠ్యాంశాలను(సిలబస్) భారీగా పెంచడంతో అధ్యాపకుల కొరత కూడా ఏర్పడింది. ఫలితంగా ఒకే ప్రధాన సబ్జెక్టు విధానంపై విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత ప్రభుత్వం డిగ్రీలో రెండు ప్రధాన సబ్జెక్టులను ప్రవేశ పెట్టాలని భావిస్తోంది. ఈ క్రమంలో వైసీపీ ప్రభుత్వం హడావుడిగా తీసుకొచ్చిన సింగిల్ మేజర్ డిగ్రీపై అధ్యయనానికి కమిటీని నియమించింది. మూడు వారాల్లోగా డిగ్రీ విధానంలో మార్పులపై నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించింది. రెండు ప్రధాన సబ్జెక్టులతో కూడిన 'టూ మేజర్' డిగ్రీ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు అవసరమైన మార్పులను సూచించాలని స్పష్టం చేసింది. దీంతో వచ్చే విద్యా సంవత్సరం(2025-26) నుంచే టూ మేజర్ విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. జూలైలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమవుతాయి. అప్పటిలోగా కొత్త పాఠ్యాంశాల ప్రణాళికకు తుది రూపం ఇవ్వాలని కూడా ఉన్నత విద్యామండలి ప్రయత్నిస్తోంది. అలాగే 2024-25లో డిగ్రీలో చేరిన విద్యార్థులు ఒకే ప్రధాన సబ్జెక్టు విధానంలో ఉండగా, వారిని కూడా రెండు ప్రధాన సబ్జెక్టుల విధానంలోకి మార్చే అవకాశాలపై దృష్టి సారించింది.

ఇతర సబ్జెక్టులు ఉంటాయా?

కొత్త డిగ్రీలో రెండు ప్రధాన సబ్జెక్టులు ఉన్నా వీటికి అనుబంధంగా ఇతర సబ్జెక్టులు ఉంటాయా? లేదా? అనేది కూడా కీలకం కానుంది. ప్రస్తుత సింగిల్ మేజర్ డిగ్రీ విధానంలో ఒక మైనర్ సబ్జెక్టు ఉంది. దీనిలో సోషియాలజీ, హిస్టరీ, సోషల్ వర్కర్ తదితర సబ్జెక్టులు ఉంటాయి. విద్యార్థి ఒక మేజర్ సబ్జెక్టుతో పాటు ఒక మైనర్ సబ్జెక్టును కూడా ఎంపిక చేసుకోవాలి. అయితే, డిగ్రీ కోర్సు అంతా ఎక్కువగా మేజర్ సబ్జెక్టుపైనే ఉంటుంది. మైనర్ సబ్జెక్టుకు తక్కువ ప్రాధాన్యత ఉంటుంది. గతంలో డిగ్రీ విధానం 'త్రీ మేజర్' విధానంలో ఉండేది. అంటే మూడు సబ్జెక్టులు ఎంపిక చేసుకునే వారు. సింగిల్ మేజర్ డిగ్రీ విధానంలో నాలుగేళ్లకు విద్యార్థులకు 160 క్రెడిట్లు ఇస్తున్నారు. దీనిలో కమ్యూనిటీ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. మేజర్‌కు 84, మైనర్‌కు 24, భాషా సబ్జెక్టులకు 12, మల్టీ డిసిప్లినరీ కోర్సులకు 6, స్కిల్ కోర్సులకు 28, ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులకు 4, కామన్ వాల్యూ యాడెడ్ కోర్సులకు 2 క్రెడిట్లు ఇస్తున్నారు. ఇప్పుడు 'టూ మేజర్' విధానం అమలు చేస్తే మేజర్ సబ్జెక్టులకు సమానంగా క్రెడిట్లు ఇవ్వాలి. మైనర్ సబ్జెక్టుకు క్రెడిట్లు కేటాయించడం సాధ్యం కాదు. దీంతో మైనర్ సబ్జెక్టు ఉంచుతారా? తొలగిస్తారా? అనేది చూడాలి.

వైసీపీ హయాంలో సన్నద్ధత లేకుండా

రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా మూడు సబ్జెక్టుల డిగ్రీ విధానం అమల్లో ఉంది. జాతీయ విద్యా విధానం అమలు పేరుతో 2022-23 నుంచి వైసీపీ ప్రభుత్వం హడావుడిగా ఒకే ప్రధాన సబ్జెక్టుతో కూడిన సింగిల్ మేజర్ డిగ్రీ విధానం తెచ్చింది.

టూ మేజర్ మేలు: అధ్యాపకులు

గత ప్రభుత్వం అనాలోచితంగా సింగిల్ మేజర్ డిగ్రీని ప్రవేశపెట్టిందని, ఆ విధానం కళాశాల విద్యను నాశనం చేసిందని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల అధ్యాపకుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. రాఘవరెడ్డి, ఎం. శ్యాంబాబు తెలిపారు. టూ మేజర్ డిగ్రీని అమలు చేసేందుకు కమిటీని నియమించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఈ విధానం విద్యార్థులకు ఉపయోగపడుతుందని, నైపుణ్యాలను పెంచుకునే అవకాశం లభిస్తుందని వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



ఐదు శాసనసభా కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ, వివిధ కమిటీల సభ్యులు మండలి, కామినేని, పితాని, పల్లా, విష్ణు, కొణతల తదితరులు

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయండి

▸ శాసనసభ కమిటీలకు స్పీకర్ అయ్యన్న దిశానిర్దేశం

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): శాసనసభ కమిటీల ద్వారా ప్రజాసమస్యల పరిష్కారానికి, సభ్యుల హక్కుల పరిరక్షణకు పాటుపడాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దిశానిర్దేశం చేశారు. ఇటీవల ఏర్పాటు చేసిన ఐదు శాసనసభ కమిటీల అధ్యక్షులు, సభ్యులతో బుధవారం స్పీకర్ సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం లేదన్న అలసత్వం కూడదని, సీఎం చంద్రబాబు సూచించినట్లు సభ్యులు తమ విధి నిర్వహణలో నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర కూడా పోషించాలని స్పీకర్ సూచించారు. డిప్యూటీ స్పీకర్, అర్జీల కమిటీ అధ్యక్షుడు రఘురామ కృష్ణంరాజు, విశేషాధికారాల కమిటీ అధ్యక్షుడు పితాని సత్యనారాయణ, ప్రభుత్వ హామీల కమిటీ అధ్యక్షుడు కామినేని శ్రీనివాస్, నైతిక విలువల కమిటీ అధ్యక్షుడు మండలి బుద్ధ ప్రసాద్ కూడా సమావేశంలో మాట్లాడారు. కాగా, బడ్జెట్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అసెంబ్లీ ఉద్యోగులను శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు అభినందించారు. బుధవారం అసెంబ్లీ ఉద్యోగులతో వీరు సమావేశమయ్యారు.

2న రాష్ట్రానికి అనంత్ అంబానీ

▸ లోకేశ్‌తో కలసి కనిగిరిలో సీబీజీ ప్లాంట్‌కు శంకుస్థాపన

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): రిలయన్స్ సంస్థల ఎనర్జీ విభాగంలో వ్యాపార వ్యవహారాలను చూస్తున్న అనంత్ అంబానీ ఏప్రిల్ 2న రాష్ట్రానికి రానున్నారు. రాష్ట్రంలో రూ.65,000 కోట్ల పెట్టుబడితో ప్రకాశం, కడప, శ్రీసత్యసాయి, అన్నమయ్య, అనంతపురం, పార్వతీపురం, తిరుపతి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కంప్రెస్డ్ బయో గ్యాస్ సీబీజీ)ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో రిలయన్స్ సంస్థ ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం మేరకు రాష్ట్రంలో ఐదేళ్లలో 11,000 మెట్రిక్ టన్నుల సీబీజీని ఉత్పత్తి చేస్తామని, మూడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రిలయన్స్ స్పష్టం చేసింది. ఒప్పందంలో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పరిధిలో రూ.139 కోట్లతో రిలయన్స్ ప్లాంటును నిర్మిస్తోంది. ఈ సీబీజీ ప్లాంటుకు రాష్ట్ర మంత్రి లోకేశ్‌తో కలసి ఏప్రిల్ 2న అనంత్ అంబానీ శంకుస్థాపన చేస్తారు.

సర్కారుకు.. ఎర్రచం'ధనం'!

▸ అమ్మకానికి 905 టన్నులు సిద్ధం
▸ నేడు ప్రపంచస్థాయి టెండర్లు
▸ రూ.200 కోట్లు సమకూరే అవకాశం



మంగళం, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఆర్థిక కష్టాల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఎర్రచందనం అమ్మకాల ద్వారా కొంత ఊరట పొందాలనే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలో తిరుపతిలోని తిమ్మినాయుడుపాళెంలోని సెంట్రల్ గోదాములో ఉన్న 5,300 టన్నుల్లో 905.71 టన్నులకు గురువారం ప్రపంచస్థాయి(గ్లోబల్)లో వేలం వేసేందుకు సిద్ధమైంది. తద్వారా దాదాపు రూ.200 కోట్లు చేకూర్చుకోవచ్చని ప్రభుత్వం లెక్కలు వేసుకుంది. గత ఏడాది నవంబరులో నిర్వహించిన గ్లోబల్ టెండర్లకు స్పందన కరువైంది. కరోనా కారణంగా చైనాలో ఎర్రచందనం ఆధారిత పరిశ్రమలు మూతపడడంతో చందనం కొనుగోలు దారులు పెద్దగా స్పందించలేదు. తాజాగా ఎర్రచందనంతో తయారు చేసే వస్తువుల ఉత్పత్తి పరిశ్రమలు పుంజుకుంటున్న నేపథ్యంలో దాదాపు 905.71 టన్నుల ఎర్రచందనాన్ని విక్రయించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఎర్రచందనం దుంగలను 3 గ్రేడ్లుగా విభజిస్తారు. ఎలాంటి వంపులు లేకుండా నిటారుగా ఉన్న, చేవ(నాణ్యత) కలిగిన ఎర్రచందనాన్ని 'ఏ గ్రేడ్'గా పరిగణిస్తారు. ఇది దాదాపు 20 నుంచి 30 సంవత్సరాల వయసున్న వృక్షాల ద్వారానే లభ్యమవుతుంది. ఎర్రచందనం కాండం(మొదలు) సైజును బట్టి దాని నాణ్యతను నిర్ణయిస్తారు. దీనికన్నా తక్కువ నాణ్యత ఉన్న దాన్ని 'బీ గ్రేడ్'గా పరిగణిస్తారు. వంపులు తిరిగి చేవ తక్కువగా ఉన్న దానిని 'సీ గ్రేడ్'గా లెక్కిస్తారు. ఆయా దుంగల నాణ్యత, వయసు ఆధారంగా ధరలను నిర్ణయిస్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా గత నెల 28న నిర్వహించాల్సిన ఎర్రచందనం గ్లోబల్ టెండర్లు వాయిదా పడ్డాయి. ఈ క్రమంలో గురువారం నిర్వహించనున్న టెండర్లలో ఏ గ్రేడ్ ఎర్రచందనం 10, బీ గ్రేడ్ 10 దుంగలు, సీ గ్రేడ్ 30 దుంగలను విక్రయించనున్నారు.

రూ.48.05 లక్షల డిపాజిట్

టెండర్లలో పాల్గొనే వారు రూ.48.05 లక్షలు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. వేలంలో పాల్గొన్న వారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ ధరకు కోట్ చేసి.. దుంగలను దక్కించుకుంటే డిపాజిట్ సొమ్ము మినహా మిగిలిన సొమ్మును చెల్లించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో డిపాజిట్ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. తాజా టెండర్లకు కొనుగోలుదారుల నుంచి మంచి స్పందన లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా చైనా, జపాన్, మలేషియా, థాయ్‌లాండ్ దేశాలకు చెందిన వ్యాపారులు రావచ్చని అంచనా వేసింది. ఇదే జరిగితే ప్రభుత్వానికి రూ.200 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

పొదుపు సొమ్ము టచ్ చేయొద్దు!


సహకార శాఖ కార్యదర్శిగా ఉన్న అహ్మద్ బాబు ఆ రంగంలోని బ్యాంకులను కంప్యూటరైజ్ చేశారని, అద్భుతమైన వర్క్ చేశారని సీనియర్ ఐఏఎస్ రాజశేఖర్ పొగడ్తలు కురిపించారు. ప్రైవేటు, కమర్షియల్ బ్యాంకుల్లో ఉన్న స్వయం సహాయక సంఘాల పొదుపు సొమ్ము రూ.24వేల కోట్లను సహకార బ్యాంకులకు మార్చాలని, అలాగైతే బ్యాంకులు స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇస్తాయని ప్రతిపాదించారు. సీఎం చంద్రబాబు ఇందులో ఏదో అంతరార్థం ఉన్నట్లు భావించినట్లున్నారు. అప్పటికప్పుడు ఆ ప్రతిపాదనను తోసిపుచ్చారు. "పొదుపు సొమ్ము 30 ఏళ్ల కష్టం. దీనిని సహకార బ్యాంకుల్లో పెట్టాలన్న ఆలోచనలు మంచివికావు. పొదుపు సొమ్మును టచ్ చేయవద్దు. తిరుమలలో వేల కోట్లు ఉన్నాయని, వాటిని రాష్ట్ర అభివృద్ధికి వాడుకోవచ్చని కూడా కొందరు చెబుతారు. ఆ అప్పు తర్వాత తీర్చాలి కదా. ఆ డబ్బును వాడుకుంటే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. పొదుపు సొమ్మును టచ్‌చేయడానికి వీల్లేదు" అని సీఎం స్పష్టంగా చెప్పారు.

హామీలు వద్దు... చేతలు కావాలి!

విజయనగరం జిల్లాలో ఆర్థికాభివృద్ధిని పెంచుతామని, జిల్లా నుంచి ఆదాయాన్ని తీసుకొస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు. సీఎం స్పందిస్తూ... "మీ హామీలు నాకు వద్దు తల్లీ. నాకు ముడిపదార్థంలాంటి మెటీరియల్ ఇస్తున్నారు. అందులో ఫలితాలు కనిపించడం లేదు. ఇప్పటికే 9 నెలల సమయం గడిచిపోయింది. మీ ప్రోగ్రెస్ లెక్కలు ఇక్కడున్నాయి. ఏదైనా చేతల్లో చూపించండి" అని సూటిగా, స్పష్టంగా చెప్పారు.

కేబినెట్ నిర్ణయం తీసుకున్నా అంతేనా?

విశాఖలో పంచ గ్రామాల సమస్యను పరిష్కరిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నా ఇంకా అమల్లోకి ఎందుకు రాలేదని విశాఖ కలెక్టర్‌ను సీఎం ప్రశ్నించారు. సంబంధిత ఫైలు న్యాయశాఖ, ఏజీ పరిశీలనలో ఉందని బదులిచ్చారు. దీనిపై న్యాయశాఖ కార్యదర్శిని సీఎం ప్రశ్నించారు. "ఒకసారి మంత్రివర్గం నిర్ణయం తీసుకుందంటే దాని అమలుకు అన్ని శాఖలు చకచకా పనిచేయాలి. పెండింగ్ ఎందుకు పెట్టారు? ప్రతీదశలో మేం ఫోన్‌చేసి ఫలానా ఫైలు ఏమైందని అడగాలా? ఫైల్ కిందకు పైకి తిరిగితే పనైనట్లా? ఇలాంటివి సత్వరమే అమల్లోకి వచ్చేలా సీఎస్ విధాన నిర్ణయం తీసుకురావాలి. ఈ విషయంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఏం చేస్తున్నారు?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.





కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, పాల్గొన్న కలెక్టర్లు వినోద్‌కుమార్, అంబేడ్కర్, అరుణ్‌కుమార్ తదితరులు

మారిపోయారు సార్!



చంద్రబాబు తీరుపై కలెక్టర్లు, అధికారులు షాక్

ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో గతానికి భిన్నంగా సూటిగా, స్పష్టంగా వ్యవహరించారు. మొహమాటాలకు పోకుండా... నిష్కర్షగా తాను చెప్పాలనుకున్నది చెప్పారు. అధికారులు చేసిన కొన్ని అసంబద్ధ ప్రతిపాదనలను అప్పటికప్పుడే తోసిపుచ్చారు. అందుకు కారణాలనూ వివరించారు. 'ఫలితం' ముఖ్యమని... మాటలు వద్దని నేరుగా హోంమంత్రి అనితకు కూడా చెప్పారు. విజ్ఞాన ప్రదర్శన చేయొద్దని కొందరు అధికారులను ఉద్దేశించి ఘాటుగా వ్యాఖ్యానించారు. పని చేయకుండా, ఫలితాలు సాధించకుండా... కేవలం మెచ్చుకోలు మాటలతో మభ్యపెట్టలేరని సంకేతాలు పంపారు.

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

సీఎం చంద్రబాబు అంటే అధికారులకు బాగా ఇష్టం. ఎందుకంటే ఆయన వారెవరినీ పల్లెత్తు మాటనరు. ఎన్ని తప్పులు చేసినా గట్టిగా మందలించరు. దీంతో ఆయన్ను ఆకట్టుకుంటే చాలు.. ఇంకెవరికీ భయపడాల్సిన పనిలేదని కొందరు అధికారులు భావిస్తుంటారు. ఆయన దృష్టిలో పడి మార్కులు కొట్టేయాలని తెగ ఆరాటపడుతుంటారు. కొందరు సీనియర్ అధికారులైతే.. ఆయనకు మేమెంత చెబితే అంతే. మా మాటను కాదనరన్న ధీమా ఉంటుంది. అయితే మంగళ, బుధవారాల్లో జరిగిన కలెక్టర్ల సదస్సు.. అదంతా గతమని తేల్చేసింది. ఈ రెండ్రోజుల్లో చంద్రబాబు తనలో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. పనిచేయని.. ఫలితాలు చూపని అధికారులపై మాటల తూటాలు పేల్చారు. తన సహజ వైఖరికి భిన్నంగా.. తన మార్కు సుదీర్ఘ ప్రసంగాలు, చర్చలను పక్కనపెట్టి సుత్తిలేకుండా సూటిగా, కటువుగా వ్యవహరించారు. అధికారులతో పాటు మంత్రులకూ షాకులిచ్చారు. ఈయన మన చంద్రబాబేనా..? ఇలా మందలిస్తున్నారేంటి..? ఇన్ని ప్రశ్నలు వేసి నిలదీస్తున్నారేంటి.. ఇంత కటువుగా మాట్లాడుతున్నారేంటని అధికారులు విస్మయానికి లోనయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో తొమ్మిదేళ్లు, నవ్యాంధ్రలో ఐదేళ్లు సీఎంగా పనిచేసినప్పుడు.. ఏనాడూ ఆయన ఒక్క అధికారిని కూడా ఇబ్బందిపెట్టేలా మాట్లాడలేదు. వారితో కొన్ని వేల సమావేశాలు నిర్వహించి ఉంటారు. ఎప్పుడూ సుతిమెత్తగానైనా మందలించేవారు కాదు. మంత్రులు, ప్రజాప్రతినిధులపై ఫిర్యాదులు వచ్చినా ఆగ్రహించేవారు కాదు. అయితే ఇప్పుడాయన 'రివర్స్' అయ్యారు. కలెక్టర్ల సదస్సులో సీనియర్ అధికారులు, కలెక్టర్లు ఏం చెబుతున్నారో.. ఎలాంటి ప్రతిపాదనలు తన ముందు పెట్టి చర్చించదలిచారో.. శాఖలు, జిల్లాల ప్రజెంటేషన్లలో పేర్కొన్న అంశాలపై ఆయన ముందుగానే లోతైన అధ్యయనం చేశారు. గతంలో సీనియర్ అధికారులు ఎలాంటి ప్రతిపాదనలు ఇచ్చినా వెంటనే నమ్మి.. దానినే ఆచరించాలని మిగతా వారికి చెప్పేవారు. దీనివల్ల అనేక ఇబ్బందులు వచ్చాయి. తామేది చెప్పినా చంద్రబాబు వింటారని.. ఏమాత్రం ఆలోచించకుండా ఆచరణలోకి తీసుకొస్తారన్న ధీమా వారిలో కలిగేలా ఆయన వ్యవహార శైలి ఉండేది. ఇప్పుడు ఇలాంటి వాటికి ఆయన స్వస్తిపలికారని అధికారులే చెబుతున్నారు. జిల్లాల్లో అమలు చేయకుండా తనకు ఊరకే సోది చెబితే అంగీకరించేది లేదని ఆయన కలెక్టర్లకు తేల్చిచెప్పారు. 'ఏం చేశారో అది మాత్రమే ప్రజెంటేషన్ లో ఉండాలి. నాకు థియరీ క్లాసులు ఇస్తున్నారా' అని మందలించారు. అయినా కొందరు ఆయన మాటల్లోని తీవ్రతను, ఆలోచనను అర్థం చేసుకోకుండా.. వెంట తెచ్చుకున్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్లను అక్షరం పొల్లుపోకుండా చదవడం మొదలుపెట్టడంతో ఆయన మరింత అసహనానికి గురై స్వరం పెంచారు. 'ఇప్పటిదాకా జిల్లాల్లో ఏం చేశారో.. ఏం చేయబోతున్నారో వివరించండి. అంతేతప్ప కథలు, కహానీలు చెప్పొద్దు. నా వద్ద విజ్ఞాన ప్రదర్శనలు వద్దు' అని గట్టిగానే హెచ్చరించారు. అధికారులు ప్రజల నుంచి నేర్చుకుంటేనే నిజమైన ఫలితాలు సాధించగలరని చెప్పారు. ఇందుకోసం ఏప్రిల్ నుంచి అధికారులు విధిగా గ్రామాలకు తరలివెళ్లాలని, ఒకరోజు అక్కడే మకాం వేసి అధ్యయనం చేయాలని ఆదేశించారు. మంత్రులను కూడా ఆయన వదల్లేదు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిపై చర్చ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు గట్టిగానే క్లాస్ తీసుకున్నారు. శ్రీకాకుళం అభివృద్ధి, సమస్యల గురించి మంత్రి ప్రస్తావించారు. కొన్ని సమస్యలను ఏకరువుపెట్టారు. అంతే.. సీఎం సీరియస్‌గా స్పందించారు. జిల్లా స్థాయిలో చర్చించి అక్కడే నిర్ణయాలు తీసుకుని అమలు చేయాల్సిన అంశాలను ఇంతకాలం ఎందుకు చర్చచేయలేదు.. ఇక్కడిదాకా ఎందుకు తీసుకొచ్చారని ఆయన్ను ప్రశ్నించారు.

ఆర్థికాభివృద్ధి, ఆదాయం పెంపుదల మార్గాల గురించి కాకుండా సాదాసీదాగా కలెక్టర్ల ప్రజెంటేషన్లు ఉండడంతో సీఎం అసంతృప్తి వ్యక్తంచేశారు. 'మీరు హానరరీ సిటిజెన్స్‌లాగా వస్తున్నారు. నన్ను ఇంప్రెస్ చేసేలా మీ ప్రజెంటేషన్లు ఉంటున్నాయి. అంతేతప్ప మీ పనితీరు ఎలా ఉందో చెప్పే నివేదికలు ఇవ్వడం లేదు.

మీకంటే ఐపీఎస్‌లు బెటరు!

మీకంటే కొందరు ఐపీఎస్‌లు చాలా బెటర్‌గా ఉన్నారు. విధి నిర్వహణలో బాగా పనిచేస్తూ కొత్త కొత్త యాప్స్‌ను వారే తయారు చేస్తున్నారు. మీరు పరిపాలనా సర్వీసులో ఉండి కూడా ఆ పనిచేయలేకపోతున్నారు. ఇప్పటిదాకా జిల్లాలో ఏం చేశారో.. ఏం చేయబోతున్నారో వివరించండి. అంతేతప్ప కథలు, కహానీలు వంటివి చెప్పొద్దు. నా వద్ద విజ్ఞాన ప్రదర్శనలు వద్దు' అని గట్టిగానే హెచ్చరించారు.

ఏం చేశారు.. ఏం చేస్తారు?

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లు వస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. ఐపీఎస్‌ల్లో కొందరు చాలా కొత్తగా, సృజనాత్మకంగా ఆలోచిస్తున్నారని, కొత్త యాప్స్ తీసుకొస్తున్నారన్నారు. కానీ, ఐఏఎస్‌లు అలా ఉండటం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. "మీరు అడ్మినిస్ట్రేషన్ సర్వీస్‌లో ఉన్నారు. కానీ, మెరుగ్గా పనిచేయడం లేదు. మీ నాలెడ్జ్ ఇక్కడ చూపిస్తున్నారు. నాకు కావాల్సింది అది కాదు. మీరు ఏమి చేశారో చెప్పండి. ఇక్కడ విజ్ఞాన ప్రదర్శనలు వద్దు. ఏం చేయబోతున్నారో చెప్పండి" అంటూ కలెక్టర్లకు చంద్రబాబు క్లాసు తీసుకున్నారు. కలెక్టర్ల సదస్సు చివరి రోజు బుధవారం జిల్లాల వారీగా సీఎం సమీక్షలు నిర్వహించారు. "ఏప్రిల్ నుంచి గ్రామాలకు సీనియర్ అధికారులు వెళ్లి ప్రజల జీవన ప్రమాణాలు తదితర అంశాలపై అధ్యయనం చేయాలి. అసలు గ్రామంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడమే సదస్సు ఉద్దేశం." అని చంద్రబాబు వివరించారు.

సిద్ధాంతాలు చెప్పొద్దు.. ఏం చేశారో చెప్పండి

వ్యవసాయ, ఉద్యానవన రంగాల్లో డ్రోన్ల వినియోగంపై కర్నూల్ కలెక్టర్ రంజిత్ బాషా చెప్తుండగా, ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారు. ఇక్కడ సిద్ధాంతాలు చెప్పొద్దు. ప్రాక్టికల్‌గా ఏం చేశారో చెప్పండి అని సూటిగా అడిగారు. "డ్రోన్ల వినియోగం గురించి చెప్పి ఏడాది కావొస్తోంది. ఒక్కరు కూడా చెప్పింది చేయకపోతే ఎలా ? మీరు రాజకీయనాయకుల కంటే మెరుగైన ఐఏఎస్ అనే స్థాయిలో ఉన్నారు. మీరు చెప్పింది చేయకపోతే ఎలా? మీ మెదడుకు పదును పెట్టండి. నాకు కథలు, మీ భావాలు వద్దు. రొటీన్ మీటింగులు వద్దు. నన్ను ఇంప్రెస్ చేయడానికి మాట్లాడుతున్నారు తప్ప ఫలితాలు సాధించేలా మాత్రం పని చేయడం లేదు." అని చంద్రబాబు అన్నారు.

ఆరోగ్యం, ఆదాయంపై దృష్టి పెట్టండి..

"మీ ధ్యాస ప్రజల ఆదాయం, ఆరోగ్యంపై నిలపండి" అని చంద్రబాబు నిర్దేశించారు. చిత్తూరులో 3.50 లక్షల మంది రైతులుంటే, 15 వేల మంది ఆవులు లేనివారున్నారు. దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. జోనల్ వారీగా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలు ఇస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ దగ్గర నుంచి ఉద్యోగం వరకూ 175 జాబ్ మేళాలు పెట్టాలని, మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. కాగా, ఫ్రూట్ కవర్ ఇవ్వడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని, ఒక హెక్టార్‌కు 10 వేల కవర్లు ఇస్తున్నాని అన్నమయ్య కలెక్టరు వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుంటూ.. రాయలసీమలో ఏఏ పంటల్లో ఇది అవసరం..ఖర్చు ఎంత అని ఆసక్తిగా ఆరా తీశారు.

జిల్లా తలసరి ఆదాయం ఎంతో తెలుసా?

"మీరు ఏం చేశారో చెప్పవద్దు. మీ బెస్ట్ ప్రాక్టీస్ ఉంటే చెప్పండి. ఉపన్యాసాలు వద్దు. మీ జిల్లా తలసరి ఆదాయం ఎంత." అని ఉమ్మడి గోదావరి జిల్లాల కలెక్టర్లను చంద్రబాబు ప్రశ్నించారు. "మీ తలసరి ఆదాయం తగ్గుతోంది. మీ ఐదు జిల్లాల్లో ఏలూరు బెస్ట్, నన్ను కన్విన్స్ చేయవద్దు. నా లెక్కలు నాకు ఉన్నాయి. మీ ఆలోచనలు, విధానం మారాలి. ప్రజల్లో సంతృప్తి రావాలి. మీరు ఇక్కడ ఏం నేర్చుకుంటున్నారు.? ఇక్కడకి వచ్చిన తర్వాత నేర్చుకుని వెళ్లాలి. సమస్య వాళ్లు చెబితే మంత్రులు పరిష్కారం చూపించాలి. బయో వేస్ట్‌పై ఒక్క కలెక్టర్ మాట్లాడలేదు."

ఆ అధికారికి ఇంతకుమించిన పనేముంది?

అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జ్ అధికారి గిరీష సమావేశానికి రాకపోవడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇంతకంటే ముఖ్యమైన మీటింగులు ఏమున్నాయి ఆయనకు. సీఎస్ గారు ఆయన్ను పిలిచి మాట్లాడండి' అని ఆదేశించారు. అధికారులు, ఉద్యోగులు పనిచేసే చోట నివాసం ఉండాలని, దీన్నొక పాలసీగా తీసుకురావాలని కోరారు.

ఇష్టానుసారం విభజనతోనే జిల్లాల్లో సమస్యలు..

కొత్త జిల్లాల్లో అనేక సమస్యలు ఉన్నాయని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ రిటైర్డ్ ఐఏఎస్ రాజశేఖర్ తెలిపారు. దీనిపై సీఎం స్పందిస్తూ...జిల్లాలను గతంలో ఇష్టానుసారంగా విభజించడం వల్లే సమస్యలు వస్తున్నాయని తెలిపారు. "అన్ని జిల్లాల్లో, శాఖల్లో క్రమబద్ధీకరణ చేపట్టాలి. ఉద్యోగ ఖాళీలను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలి. కీలక నిర్ణయాలు తీసుకోవడానికి పాత జిల్లా హెడ్‌క్వార్టర్‌కు వెళ్లే పరిస్థితి ఉండకూడదు. ఏ జిల్లా నిర్ణయాలు ఆ జిల్లాలోనే తీసుకోవాలి. పెద్ద పోస్టులు ఖాళీగా ఉంటే తర్వాతి అధికారికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పజెప్పండి." అని చంద్రబాబు సూచించారు. కలెక్టర్లు వేసవిని దృష్టిలో ఉంచుకుని భూగర్భ జలాలపై శ్రద్ధ పెట్టాలన్నారు.

ఇలా అయితే ఎలా?

నాలుగైదు జిల్లాల్లో ఉద్యానవన, పశుసంవర్ధక విభాగాలు ప్రైవేటు సంస్థలతో కలవడం, మార్కెట్‌కు అనుసంధానం చేయాల్సి ఉండగా, ఆ పనిలో పురోగతి లేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఉద్యానవన శాఖ కమిషనర్ ఏం చేస్తున్నారు? ఎంతమంది ఉన్నారు. అరటికి సరిగ్గా మార్కెటింగ్ చేయట్లేదు. ఇలా అయితే ఎలా? మీరు వేగంగా ముందుకు వెళ్లడం లేదు. అందుకే రేట్లు పడిపోతున్నాయి. స్థిరత్వం తీసుకురాలేకపోతున్నారు. కలెక్టర్లు కూడా అక్కడే విఫలమవుతున్నాయి. మార్కెట్ వాళ్లతో కలెక్టర్లు మాట్లాడాలి. కోల్డ్‌చైన్ లింక్ ఎంత ఉంది ? మీ దగ్గర ఏమైనా డేటా ఉందా ? రైతులు పంపిస్తున్నారు, అమ్ముతున్నారు అంతేనా ? ఉద్యానవన విభాగం ప్రొయాక్టివ్ కావాలి. ఉద్యానవన రంగంలో మనమే నెంబర్ 1. దీనిపై ప్రత్యేక హోం వర్క్ చేయాలి. రాష్ట్రంలో ఆక్వా రైతులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించాలి. ఆ ప్రక్రియ పూర్తి కాగానే ఆక్వాసాగుకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తాం." అని చంద్రబాబు నిర్దేశించారు.

సత్యసాయి బాబా వందేళ్ల సంబరాలు చేస్తాం

సత్యసాయి, అనంతపురం, కడప, నంద్యాల, కర్నూలు జోన్ గురంచి సీఎం మాట్లాడుతూ..బెంగళూరు విమానాశ్రయం వల్ల సత్యసాయి, అనంతజిల్లాకు ఉపయోగకరంగా ఉందని, కియా వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని అన్నారు. "ఈ జోన్ లో సత్యసాయి జిల్లానే మెరుగ్గా ఉంది. రెండోస్థానంలో అనంతపురం ఉంది. సత్యసాయి, నంద్యాల మినహా మిగిలిన జిల్లాల్లో వృద్ధి బాగోలేదు. ఉద్యానవన పంటలే ఈ జిల్లాల బలం. వృద్ధికి అదే కారణం. ఈ జోన్‌లో చాలా మంచి అవకాశాలున్నాయి. సత్యసాయి బాబా 100 ఏళ్ల సంబరాలు (నూరో జయంతి) చేస్తాం. హంద్రీనీవా గేమ్‌చేంజర్ అవుతుంది. నంద్యాల మెడికల్ కాలేజీకి ఫండ్ టైఅప్ లేదు. ఆ పని పూర్తిచేసి వెంటనే ఆ కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పించండి. కడప ఉక్కుకర్మాగారం పనులు జిందాల్ కంపెనీ పూర్తి చేస్తుంది. కలెక్టర్ చొరవ తీసుకోవాలి." అని సీఎం కోరారు.

మంత్రులు ఉన్నా ఉపయోగం లేదు..

ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లో తలసరి ఆదాయంలో విశాఖ టాప్‌లో ఉన్నదని సీఎం అన్నారు. ఆరో స్థానంలో శ్రీకాకుళం ఉందని తెలిపారు."శ్రీకాకుళంలో మంత్రులు ఉన్నా ఉపయోగం లేదు. జిల్లా అభివృద్ధి కావడం లేదు. గిరిజన ప్రాంతాల కంటే కూడా దిగువన ఉంది. అక్కడ రాజకీయనాయకులు, అధికారులు కలిసి పనిచేయాలి. ఇరిగేషన్‌లో ఉత్తరాంధ్రపై ఎక్కువ ఫోకస్ పెట్టాలి. విశాఖలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఈ నెల్లోనే ప్రారంభిస్తాం. అక్కడ ఒక పోర్టు ప్రారంభిస్తున్నాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

కుంకీ ఏనుగులు ఏవీ?



కుంకీ ఏనుగులు ఇంకా ఎందుకు రాలేదని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. "రాష్ట్రంలో ఇప్పటికీ ఏనుగుల దాడులు జరుగుతూనే ఉన్నాయి. మా సొంత గ్రామంలో ఏనుగులు ఒక మనిషిని చంపేశాయి. ఎట్టిపరిస్థితుల్లో ఈ సమస్య పరిష్కారం కావాలి." అని స్పష్టం చేశారు. తిరుపతిలో మరికొన్ని పంచాయతీలను కలిపి మరో హబ్‌గా మార్చుతున్నామని, అనంత - హిందూపూర్ - కర్నూలు అభివృద్ధి చేసి అనంతపురం హబ్‌గా చేయాలని ఆలోచన చేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లాకు ఏం చేయాలో ఆలోచించాలని కలెక్టర్లను కోరారు. "కలెక్టర్లు ఎక్కడ కూడా టవర్ల అనుమతులకు ఆలస్యం చేయకూడదు. గతంలో టవర్స్ పెట్టాలంటే ప్రభుత్వ భవనాలు ఇచ్చాం. టవర్స్‌ను ప్రమోట్ చేయాలి. ఇది అందరికీ క్లియర్‌గా చెప్తున్నాం. " అని చంద్రబాబు స్పష్టం చేశారు. కాగా, వాకింగ్ కూలర్స్‌ను తక్కువ ధరలో కొనుగోలు చేసి రైతు బజార్‌లో పెడుతున్నామని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ రిటైర్డ్ ఐఏఎస్ రాజశేఖర్ సీఎంకు వివరించారు.

హోటళ్లు పెంచండి..

తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల కలెక్టర్లతో సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిపాదించిన ముఖ్యమైన సెంటర్లల్లో ఐదు వేల రూములు, మిగిలిన నగరాల్లో 2500 హోటల్ రూములు ఉండాలని ఆదేశించారు. రాజమండ్రి పుష్కరాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలనీ, ఇప్పటి నుంచే ఏర్పాట్లు పర్యవేక్షణ, ప్లానింగ్ చేయాలని కోరారు. సీఎం ఆదేశాల మేరకు సీఎంవో అధికారులు.. ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజులను పుష్కరాల ప్రత్యేక అధికారులుగా నియమించారు.

అభివృద్ధిపై దృష్టి పెట్టండి: చంద్రబాబు

మీ సొంత పనుంటే నాకు చెబుతారా?

మంత్రి కొల్లు రవీంద్రపై సీఎం సెటైర్లు

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఉద్యాన పంటలు, మత్స్య, పర్యాటక రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. జిల్లా సమస్యలపై మంత్రులు కూడా దృష్టిపెట్టి పరిష్కారాలు చూపించాలన్నారు. చిన్నచిన్న మొత్తాల్లో నిధులను వెంటనే విడుదల చేయాలని ఆర్థికశాఖను ఆదేశించారు. కాగా, మచిలీపట్నంలో ఒక సమస్యపై కోర్టులో కేసులున్నాయని మంత్రి కొల్లు రవీంద్ర సీఎంకు చెప్పారు. దానిపై సీఎం స్పందిస్తూ... 'సమస్య ఉందంటే ఎలా? మీరే కూర్చొని పరిష్కరించుకోవాలి. మీ సొంత పని ఉందంటే ఏం చేస్తావు... నాకు చెబుతావా? అలాగే ప్రభుత్వ సమస్యలూ వెంటనే పరిష్కరించేలా బాధ్యత తీసుకోవాలి' అన్నారు. కాగా, కలెక్టర్ల సదస్సును ఈ-కాన్ఫరెన్స్ తరహాలో నిర్వహించారు. ఈసారి ప్రింట్లతో పనిలేకుండా మంత్రులతో సహా అందరూ తమవెంట తెచ్చుకున్న ల్యాప్‌టాప్‌ల్లోనే ప్రజెంటేషన్లు చూశారు.

ఒక్క పాఠశాలనూ మూసేయం: లోకేశ్

జీవో 117కు ప్రత్యామ్నాయంగా మరో మోడల్ సిద్ధం చేసి, జిల్లా కలెక్టర్లకు పంపించామని మంత్రి లోకేశ్ తెలిపారు. దీనిపై ఏప్రిల్ మొదటి వారంలో మోడల్‌పై కలెక్టర్లు రిపోర్టులు పంపిస్తే, ఆ తర్వాత టీచర్ల బదిలీలు చేస్తామని వివరించారు. కలెక్టర్ల సదస్సులో బుధవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఒక్క ప్రభుత్వ పాఠశాల కూడా మూసివేయకూడదన్న నిర్ణయంతో ఉన్నామని లోకేశ్ స్పష్టం చేశారు.

ఈకేవైసీ త్వరగా పూర్తిచేయాలి:నాదెండ్ల

కలెక్టర్లంతా ఈకేవైసీని త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. ఇప్పటికీ కొన్ని జిల్లాలు 80 శాతమే పూర్తిచేశాయని, ఏప్రిల్ నాటికి అన్ని జిల్లాలూ 100శాతం ఈకేవీసీ చేయాలని పేర్కొన్నారు.

అభివృద్ధిలో అల్లూరి టాప్

21.19 శాతం వృద్ధిరేటుతో అల్లూరి జిల్లా అగ్రస్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. 'ప్రకృతి వ్యవసాయం, సహజ వనరుల వల్ల సాధించారు. వారికి అభినందనలు. పార్వతీపురం మన్యం 16.9 శాతం వృద్ధిరేటుతో రెండోస్థానంలో ఉంది. మొదటి రెండు స్థానాల్లో గిరిజన ప్రాంతాలే ఉండటం విశేషం. తర్వాతి స్థానాల్లో నెల్లూరు-14.45%, తూర్పుగోదావరి-14.17%, సత్యసాయి- 13.57%, విజయనగరం-13.27%, చిత్తూరు, అన్నమయ్య-13.22%, ఏలూరు-13.19 %, కాకినాడ- 12.86%, శ్రీకాకుళం-12.76%, నంద్యాల- 12.64%, పశ్చిమ గోదావరి-12.21%, తిరుపతి-12.08%, అనంతపురం-12.01%, అంబేడ్కర్ కోనసీమ-12%, కడప-11.79%, కృష్ణా-11.58%, కర్నూలు-11.52%, గుంటూరు-11.21%, బాపట్ల 11%, అనకాపల్లి-11.50%, ప్రకాశం-11.46%, ఎన్టీఆర్-11.09%, విశాఖ-9.73%, పల్నాడు-7.54% ఉన్నాయి. కలెక్టర్లందరూ తమ బాధ్యత తెలుసుకోవాలనే ఈ నెంబర్లు చెప్పాను. అదే బాధ్యత ప్లానింగ్ బోర్డు చైర్మన్లకు కూడా వర్తిస్తుంది. 2024-25లో రూ.2.98 లక్షల తలసరి ఆదాయం, 15.93 లక్షల కోట్లు జీఎస్‌డీపీ నమోదైంది. రాబోయే నాలుగేళ్లలో తలసరి ఆదాయం 2.95 లక్షల నుంచి 5.43 లక్షలకు పెరగాలి' అని చంద్రబాబు అన్నారు.



వాళ్లిద్దరూ సారీ చెప్పారు

చివరగా ఐఏఎస్ అధికారి దినేశ్ జులాయి సినిమాలోని 'అద్భుతం జరిగినప్పుడు ఎవరూ గుర్తించరు.. జరిగాక గుర్తించాల్సిన అవసరం లేదు' అన్న డైలాగ్ చెప్పారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుని మాట్లాడారు. 'దీనికి నేనే సాక్ష్యం. చేసిన పనిని భవిష్యత్‌లో శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారు. అది అద్భుతం కాదు. మన బాధ్యత. గతంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక స్విట్జర్లాండ్ మంత్రి నా విజన్, భారతీయుల సామర్థ్యం గురించి చులకనగా మాట్లాడారు. ఆయన ఆ దేశానికి పీఎం కూడా అయ్యారు. సింగపూర్ పీఎం కూడా ఇలాగే మాట్లాడారు. ఆ తర్వాత వారిద్దరూ నాకు సారీ చెప్పారు. నేను వాస్తవంలో ఉంటాను. 2047 నాటికి ప్రపంచంలో మనదేశం అగ్రస్థానంలో ఉంటుంది. అందులో తెలుగు ప్రజల భాగస్వామ్యం 33% ఉంటుంది' అని ముఖ్యమంత్రి చెప్పారు.

సొంతంగా ఆలోచించండి

ప్రజాప్రతినిధులను కలుపుకొని వెళ్లండి

'నాలా' రద్దు చేస్తున్నాం

కలెక్టర్ల సదస్సు ముగింపులో సీఎం

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): "క్షేత్రస్థాయిలో ఎక్కువగా తిరగండి. ప్రజాప్రతినిధులను కలుపుకొని వెళ్లండి" అని కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించారు. తాను చెప్పింది, సీఎస్, సెక్రటరీలు చెప్పింది కాకుండా... మంచి ఆలోచనలు వస్తే అమలు చేయాలని, మంచి ఫలితాలు వస్తే వాటిని రాష్ట్రం మొత్తం అమలుచేస్తామని అన్నారు. "ఏదైనా ఒక పని కాలేదని తెలిస్తే బాధితుల ఇళ్లకి వెళ్లండి. ఫోన్ చేసి మాట్లాడండి. పీఆర్‌వోల ద్వారా ప్రజలకు తెలియజేయండి. దీనివల్ల ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లోకి ఒక సందేశం వెళ్తుంది. ఆ ఘనత మాత్రం రాజకీయ నాయకులకు ఇవ్వండి. ఎందుకంటే ఐదేళ్ల తర్వాత ఓట్లు అడగాలి కదా. కలెక్టర్లకు పని జరిగిందన్న సంతృప్తి మిగులుతుంది" అన్నారు. కలెక్టర్లు సదస్సు ముగింపు సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. కూచిపూడి మన వారసత్వ కళ అని, దీనిపై అన్ని స్కూళ్లలో, కాలేజీల్లో అవగాహన కలిగించాలన్నారు. "2000 మందికి పైగా పట్టేలా విశాఖ, తిరుపతిలో కల్చరల్ కేంద్రాలు ఏర్పాటు చేయండి. విశాఖలోని కేంద్రానికి గాయని సుశీల పేరు, తిరుపతి కేంద్రానికి గాయకులు ఘంటసాల లేదా బాలసుబ్రహ్మణ్యం పేరు పెట్టాలి. అమరావతిలో అంబేడ్కర్ ఆడిటోరియం ఉంది" అని తెలిపారు. "కొద్దిగా అప్పులు చేసి సూపర్ సిక్స్ పథకాలు ఇస్తున్నాం.. రాష్ట్రానికి 9.77 లక్షల కోట్లకు పైగా అప్పులున్నాయి. అసలు, వడ్డీ రెండూ కట్టాలి. కట్టలేకపోతే మార్కెట్లో రాష్ట్రం పరపతి కోల్పోతుంది. అప్పులు పుట్టవు, అరకొరగా వచ్చినా అధిక వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. పాత అప్పునంతా వడ్డీరేట్లు తగ్గించేలా స్వాపింగ్‌కి వెళ్తున్నాం. దీంతో రూ.2,000- నుంచి 3,000 కోట్లు ఆదా అవుతాయి" అని తెలిపారు. పీ 4ను ఉగాది రోజున ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. ఆర్థిక వ్యవస్థలో పెను మార్పులొస్తున్నాయని, రాయలసీమ ఉద్యానవన హబ్, పంప్డ్ ఎనర్జీ, సోలార్, విండ్ ఎనర్జీలతో పైస్థాయికి వెళ్తుందని తెలిపారు. "పెట్టుబడుల ప్రక్రియలో వేధింపులు ఉండకూడదు. నాలా చట్టం ఎప్పటినుంచో ఉంది. పెద్ద సమస్య అయిపోయింది. నాలా తీసేస్తున్నాం. వచ్చే కేబినెట్‌లో పెట్టి ఆర్డినెన్స్ తెస్తాం. నాలా పాత బకాయిలు వన్ టైమ్ సెటిల్మెంట్ చేస్తాం" అని వివరించారు.

వేసవి కలెక్టర్లకు పరీక్షా కాలం..

నియోజకవర్గానికి 10,000 చొప్పున ఇళ్లపైన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటును లక్ష్యంగా నిర్దేశించామని, ఒక్కో కలెక్టర్‌కు రూ.70,000 ఇళ్ల లక్ష్యంగా ఉంటాయని సీఎం అన్నారు. కుసుమ్, గ్రీన్‌ఎనర్జీ ప్రాజెక్టులు తెస్తున్నామని, సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ అన్నీ వస్తాయని తెలిపారు. శాంతిభద్రతల్లో ఎక్కడా రాజీ పడొద్దని, వేసవి కాలం కలెక్టర్లకు ఒక పరీక్షా కాలమని వ్యాఖ్యానించారు. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలపై కూడా శ్రద్ధ పెట్టాలన్నారు. ఎక్సైజ్, రిజిస్ట్రేషన్లు, జీఎస్టీ, మోటార్ వెహికిల్ పన్నులపై పట్టుసాధించాలని కోరారు. తదుపరి సమావేశంలో ప్రశ్నలు, సమాధానాలే ఉంటాయని, చివరి ర్యాంకులో ఉన్న వారిపై చర్చిద్దామని చెప్పారు. నవోదయం-2 కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది ఆగస్టు చివరి నాటికి ఐడీ లిక్కర్ ఫ్రీ రాష్ట్రంగా ఏపీని ప్రకటించేలా కలెక్టర్లు కృషి చేయాలని మైనింగ్, ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా ఆదేశించారు. ఆగస్టు నుంచి అక్టోబరు 15 వరకు నదుల్లో ఇసుక తవ్వకాలపై నిషేధం ఉంటుందని, 2 నెలలపాటు ఇసుక ఉండదన్నారు. అందువల్ల 60-70 లక్షల టన్నుల ఇసుకను ముందుగానే స్టాక్ పెట్టుకోవాలని సూచించారు.

22 గంటలు.. 600 స్లైడ్స్..

కార్యక్రమం ముగింపులో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్ అందరికీ ధన్యవాదాలు చెప్పారు. 2 రోజులు, 22 గంటలు, 600 స్లైడ్స్, 150 రకాల సమస్యలపై చర్చ. 100 సమస్యల పరిష్కారం జరిగిందని చెప్పారు.



తొలి ఉచిత గ్యాస్ సిలిండర్‌కు 4 రోజులే గడువు

» ఇంకా బుక్ చేసుకోనివారు వెంటనే చేసుకోవాలి

» పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపు



అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): 'తొలి ఉచిత గ్యాస్ సిలిండర్‌ను పొందడానికి ఇక నాలుగు రోజులే అవకాశం ఉంది. ఈనెల 31తో గడువు ముగిసిపోతుంది. ఇప్పటి వరకు మొదటి ఉచిత గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోని అర్హులైనవారందరూ వెంటనే బుక్ చేసుకోవాలి' అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్‌ను పొందారని తెలిపారు. లబ్ధిదారులు గ్యాస్ బుక్ చేసుకొని, యథావిధిగా సొమ్ము చెల్లిస్తే సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు ఆ సొమ్ము తిరిగి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని వివరించారు. ఈ మేరకు బుధవారం ఒక వీడియో సందేశాన్ని మంత్రి విడుదల చేశారు.

పాఠశాలల్లో వాటర్ బెల్

» 10, 11, 12 గంటలకు మోగించాలంటూ ఉత్తర్వులు

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు డీహైడ్రేషన్‌కు గురికాకుండా వాటర్ బెల్ అమలు చేయాలంటూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు ఉత్తర్వులు జారీచేశారు. ప్రతి గంటకు ఒకసారి అంటే 10, 11, 12 గంటలకు వాటర్ బెల్ మోగించి, విద్యార్థులు తప్పనిసరిగా నీరు తాగేలా చూడాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు తరగతి గదుల్లోకి తాగునీటి బాటిళ్లు తెచ్చుకునేందుకు అనుమతివ్వాలని ఆదేశించారు. వాటర్ బెల్ ఉత్తర్వులు అన్ని పాఠశాలలకు వర్తిస్తాయని స్పష్టంచేశారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డికి స్వల్ప గాయం

» ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స... డిశ్చార్జి

తిరుపతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన నివాస గృహంలో ప్రమాదవశాత్తూ స్వల్పంగా గాయపడ్డారు. స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. నాలుగు రోజుల కిందట తిరుపతి నివాసంలో ప్రమాదవశాత్తూ ఆయన జారిపడ్డారు. ఆ సందర్భంలో కుడి చేతి మణికట్టు వద్ద స్వల్పంగా గాయమైంది. రెండు రోజుల తర్వాత నొప్పి ఎక్కువ కావడంతో మంగళవారం రాత్రి తిరుపతిలోని ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రిలో చేరి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. చేయి మైనర్ ఫ్రాక్చర్ అయిందని వైద్యులు నిర్ధారించారు. దీంతో బుధవారం ఆయనకు వైద్యులు సర్జరీ చేసి సాయంత్రం డిశ్చార్జి చేశారు.

బార్జిలు ఎందుకు ఆపారు?

» కాకినాడ పోర్టు అధికారితో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి జనార్దన్‌రెడ్డి

» పోర్టు క్లియరెన్స్ ఇవ్వకపోవడంపై ఆరా

» నేడు మారిటైమ్ బోర్డులో చర్చ .. 'ఆంధ్రజ్యోతి' కథనంపై స్పందన

కాకినాడ, మార్చి26(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో తూర్పు నౌకాదళానికి ఐవోసీ నుంచి ఆయిల్ సరఫరా చేసే బార్జిల కాంట్రాక్టు దక్కించుకున్న కంపెనీలను బెదిరించిన ఘటనపై 'ఆంధ్రజ్యోతి'లో 'కాంట్రాక్టు వదులుకోండి' శీర్షికతో వచ్చిన కథనం సంచలనం సృష్టించింది. బెదిరించిన నేత ఎవరనే దానిపై పెద్దఎత్తున చర్చ జరిగింది. మంత్రి బీసీ జనార్దనరెడ్డి కాకినాడ పోర్టు ఆఫీసర్ ధర్మశాస్త్రతో మాట్లాడారు. కాకినాడకు చెందిన రెండు బార్జిలకు పోర్టు క్లియరెన్స్ ఎందుకు ఇవ్వలేదనే విషయంపై ఆరా తీశారు. జరిగిన నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. పోర్టు క్లియరెన్స్‌కు దరఖాస్తు చేసుకుని ఎన్ని రోజులు అవుతోంది? ఇవ్వడానికి సమస్య ఏంటి? అనేదానిపై చర్చించారు. అమరావతిలో గురువారం ఏపీ మారిటైమ్ బోర్డు సమావేశం జరగనున్న నేపథ్యంలో అక్కడ కూలంకషంగా చర్చిద్దామన్నారు. మరోవైపు యాంకరేజ్ పోర్టులో ఉన్న రెండు ఆయిల్ బార్జిలకు పోర్టు క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉన్నా, జరుగుతున్న జాప్యానికి గల కారణాలు ఏంటనే దానిపై మారిటైమ్ బోర్డు సీఈవో కూడా ఆరా తీశారు. దీనిపై నివేదిక పంపాలని కాకినాడ పోర్టు అధికారిని ఆదేశించారు. దీంతో బార్జిలు ఎప్పటి నుంచి ఉన్నాయి.. పీసీ జాప్యానికి గల కారణాలపై ధర్మశాస్త్ర బుధవారం సీఈవోకు నివేదిక పంపారు.

ఏపీలో పెట్టుబడులు పెట్టండి

» అబుదాబి మంత్రితో సతీశ్‌రెడ్డి భేటీ



(ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి): గల్ఫ్ కూటమిలో కీలకమైన అబుదాబి ఎమిరేట్‌తో ఆర్థిక, వాణిజ్య సంబంధాలు నెలకొల్పే ప్రయత్నాలకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ సతీశ్‌రెడ్డి అబుదాబిలో ఈ నెల 25, 26 తేదీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అబుదాబి మంత్రి షేక్ నహ్యాన్ బిన్ ముబారక్ అల్ నహ్యాన్‌ను ఆయన కోరారు. ఏపీలో వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అవకాశాలను పరిశీలించాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. సమావేశంలో అబుదాబి స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ పాలకమండలి అధ్యక్షుడు డాక్టర్ తయబ్ కమాలీ పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో మాజీ సీఎం జగన్

విజయవాడ గురునానక్ కాలనీలో బుధవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ సీఎం జగన్ పాల్గొని, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. దేవినేని అవినాష్, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ తలశిల రఘురాం తదితరులు పాల్గొన్నారు.

కళ్లు మూసుకుంటారా?

అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అడ్డుకోలేదు.. ఆ అధికారుల పేర్లు ఇవ్వండి.. వారిపై చర్యలకు ఆదేశిస్తాం

» భీమిలి దగ్గర తీరంలో కాంక్రీట్ గోడ కూల్చివేత పనులు కొనసాగించండి

» నష్టం అంచనాకు ఎంవోఈఎఫ్ త్వరగా కమిటీని పంపించాలి

» విజయసాయి కుమార్తె కంపెనీ

అడ్డగోలు నిర్మాణాల కేసులో హైకోర్టు ఆదేశం

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లా భీమిలి పరిధిలో సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా సముద్రానికి అతి సమీపంలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను అధికారులు అడ్డుకోకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె పెనక నేహారెడ్డి కంపెనీ అవ్యాన్ రియల్టర్స్ ఎల్‌ఎల్‌పీ అడ్డగోలుగా కాంక్రీట్ గోడ నిర్మిస్తున్నా కళ్లు మూసుకున్న అప్పటి జీవీఎంసీ, రెవెన్యూ అధికారుల పేర్లను తమ ముందు ఉంచాలని పిటిషనర్లను ఆదేశించింది. వారిపై చర్యలకు ఆదేశిస్తామని పేర్కొంది. కాంక్రీట్ గోడ నిర్మాణం జరిగిన తీరుపై విస్మయం వ్యక్తం చేసింది. అక్రమ కాంక్రీట్ నిర్మాణాలతో ప్రకృతికి జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు సాధ్యమైనంత త్వరగా నిపుణులతో కూడిన కమిటీని అక్కడికి పంపించాలని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖను ఆదేశించింది. జాప్యం చేస్తే జరిగిన నష్టాన్ని అంచనా వేయడం కష్టమవుతుందని వ్యాఖ్యానించింది. తీర ప్రాంతంలో నిర్మించిన రెస్టోబార్ల విషయంలో సర్వే జరిపి అధికారుల కమిటీ ఇచ్చిన నివేదికను తమ ముందు ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. విచారణను జూన్ 18కి వాయిదా వేసింది. బుధవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. కాంక్రీట్ గోడ కూల్చివేత పనులు కొనసాగించాలని అధికారులకు స్పష్టం చేసింది. భీమునిపట్నం పరిధిలోని సీఆర్‌జెడ్-1 ప్రాంతంలో సముద్రానికి అతిసమీపంలో అవ్యాన్ రియల్టర్స్ ఎల్‌ఎల్‌పీ శాశ్వత కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ జనసేన కార్పొరేటర్ పీఎల్‌వీఎన్ మూర్తి యాదవ్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. అలాగే సీఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నాలుగు రెస్టోబార్లను తొలగించడంతో పాటు సహజ ఆవాసాలను పునరుద్ధరించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు గంటా నూకరాజు పిల్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం నేహారెడ్డి కంపెనీపై క్రిమినల్ చర్యలు ప్రారంభించేందుకు పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఏపీ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఏపీసీజెడ్ఎంఏ) మెంబర్ సెక్రటరీని ఆదేశించింది. ఈ వ్యాజ్యం బుధవారం మరోసారి విచారణకు వచ్చింది.



ఎన్నడూ జరగనంత విధ్వంసం

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జీపీ) ప్రణతి వాదనలు వినిపిస్తూ.. కాంక్రీట్ గోడను పునాదులతో సహా తొలగించే పనులు కొనసాగుతున్నాయని, రెస్టోబార్లపై అధికారులు సర్వే నిర్వహించి నివేదిక సిద్ధం చేశారని తెలిపారు. వివరాలను కోర్టు ముందు ఉంచుతామన్నారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి వాదనలు వినిపిస్తూ.. తొమ్మిది అడుగుల లోతు నుంచి భూమి ఉపరితలం వరకు 10 అడుగులు వెడల్పుతో కాంక్రీట్ గోడ నిర్మాణం చేశారన్నారు. తీర ప్రాంతంలో ఈ స్థాయిలో విధ్వంసం గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. చట్టనిబంధనలు ఉల్లంఘించి ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్నా జీవీఎంసీ, రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని, వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేహారెడ్డి తరఫు న్యాయవాది స్పందిస్తూ... నిర్మాణాలు 1990కి ముందు చేపట్టినవన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని నేహారెడ్డి తరఫు న్యాయవాదిని ఆదేశించింది.

నేడు విజయవాడలో ఇఫ్తార్

» ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు...

75 లక్షలు కేటాయింపు

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని విజయవాడలో గురువారం రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ నిర్వహణకు పటిష్ఠమైన ఏర్పాట్లు చేసినట్లు మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. బుధవారం ఇఫ్తార్ వేదిక... ఏ ప్లస్ కన్వెన్షన్ వద్ద మైనార్టీ సంక్షేమ శాఖ సీఈవో శ్రీధర్, ఎన్టీఆర్ జిల్లా అధికారులు, సిబ్బందితో ఏర్పాట్లపై మంత్రి చర్చించారు. 'రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం రూ.1.50 కోట్లు విడుదల చేసింది.

రాష్ట్ర స్థాయిలో ఇఫ్తార్‌కు రూ.75 లక్షలు మంజూరు చేసింది. ఈ నెల 27, గురువారం విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఇఫ్తార్‌కు అన్ని ఏర్పాట్లు చేశాం. సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారు.' అని మంత్రి ఫరూక్ వివరించారు.

ఉగాది నిర్వహణకు 5 కోట్లు విడుదల

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 30న విశ్వవసు నామ ఉగాది ఉత్సవాల నిర్వహణకు రూ.5 కోట్ల అదనపు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉగాది పండుగకు ఏర్పాట్లు చేయాలని ఆదేశాలిచ్చింది. బుధవారం ఈ మేరకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు విడుదల చేశారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాగ శ్రవణం, విశిష్ఠ వ్యక్తులు, కళలు, కళాకారులకు పురస్కారాలు అందజేస్తారు. ఉగాది సందర్భంగా కవి సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్ర స్థాయితోపాటు, అన్ని జిల్లాలు, ఢిల్లీలోని ఏపీ భవన్, చెన్నైలోని పొట్టి శ్రీరాములు మెమోరియల్‌కు, ఏపీ సచివాలయ అసోసియేషన్‌కూ ఉగాది నిర్వహణకు నిధులు కేటాయించారు.

3దాకా మిథున్ అరెస్టు వద్దు

» పిటిషనర్ తండ్రి పెద్దిరెడ్డి చేతికి శస్త్రచికిత్స

» మెడికల్ సర్టిఫికెట్‌ను పరిశీలించిన హైకోర్టు

» 3 వరకు అరెస్టు చేయొద్దని సీఐడీకి ఆదేశం

» 'ముందస్తు' పిటిషన్‌పై ముగిసిన వాదనలు

» కేసులో పిటిషనర్‌ను నిందితుడిగా చేర్చలేదు

» ఎఫ్ఐఆర్‌లో ఎంపీ పేరు ప్రస్తావించనే లేదు

» మీడియాలో కథనాలు వచ్చాయని చెబుతూ ముందస్తు బెయిల్ కోరడానికి వీల్లేదు

» సీనియర్ న్యాయవాది లూథ్రా వాదనలు

» వాసుదేవరెడ్డి వాంగ్మూలంలో మిథున్‌రెడ్డి పేరు

» అరెస్టు చేస్తారన్న ఆందోళన సహేతుకమైనదే

» వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది

అమరావతి, మార్చి 26(ఆంధ్రజ్యోతి): మద్యం కుంభకోణం వ్యవహారంలో సీఐడీ నమోదు చేసిన కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఇరువైపుల వాదనలు ముగియడంతో ఏప్రిల్ 3న నిర్ణయం వెల్లడిస్తామని న్యాయమూర్తి జస్టిస్ టి. మల్లికార్జునరావు బుధవారం ప్రకటించారు. పిటిషనర్ తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతికి శస్త్రచికిత్స జరిగిందని, ఆయన్ను చూసేందుకు వచ్చినప్పుడు పిటిషనర్‌ను సీఐడీ అధికారులు అరెస్టు చేసే ప్రమాదం ఉందని సీనియర్ న్యాయవాది ఆందోళన వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. శస్త్రచికిత్సకు సంబంధించి వైద్యులు ఇచ్చిన మెడికల్ సర్టిఫికెట్‌ను కోర్టు ముందు ఉంచడంతో దాన్ని పరిశీలించిన న్యాయమూర్తి ఏప్రిల్ 3 వరకూ మిథున్‌రెడ్డిని అరెస్టు చేయొద్దని సీఐడీ అధికారులను ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోని మద్యం కుంభకోణంలో గత సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మిథున్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ అనుబంధ పిటిషన్ వేశారు. ఈ వ్యాజ్యం బుధవారం విచారణకు రాగా సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. కేసులో పిటిషనర్‌ను నిందితుడిగానే చేర్చలేదని, ఆయనకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదని, విచారణకు హాజరుకావాలని కోరలేదని తెలిపారు. ఎఫ్ఐఆర్‌లో ఎంపీ పేరు ప్రస్తావించలేదని, అపరిపక్వ దశలో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రత్యేక అధికారిగా పనిచేసిన సత్యప్రసాద్ ఇచ్చిన 164 స్టేట్‌మెంట్ ఆధారంగా మిథున్‌రెడ్డిని మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా చేర్చబోతున్నారని మీడియాలో కథనాలు వచ్చాయని చెబుతూ ముందస్తు బెయిల్ కోరడానికి వీల్లేదని స్పష్టం చేశారు. నిందితుడిగా ఎవరిని చేర్చాలి, ఎవరిని అరెస్టు చేయాలనేది దర్యాప్తు అధికారి విచక్షణాధికారమని అన్నారు. మద్యం కుంభకోణం రూ.4,000 కోట్లతో ముడిపడి ఉన్న వ్యవహారమని కోర్టుకు నివేదించారు. నిందితుడిగా లేని వ్యక్తి ముందస్తు బెయిల్ పిటిషన్ వేసేందుకు సహేతుకమైన కారణాలు ఉండాలని, కేవలం అరెస్టు చేస్తారనే ఆందోళనతో పిటిషన్లు వేయడానికి వీల్లేదని పేర్కొన్నారు. పిటిషనర్‌కు చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ కంపెనీకి సీఐడీ అధికారులు నోటీసులు ఇచ్చారని చెబుతూ పిటిషనర్ బెయిల్ పొందేందుకు ప్రయత్నిస్తున్నారని, అయితే ఆ కంపెనీలో ఆయన డైరెక్టర్ కాదని తెలిపారు. కోర్టును తప్పుదోవ పట్టిస్తున్న పిటిషనర్‌కు ఖర్చులు విధించాలని లూథ్రా కోరారు. దర్యాప్తు సంస్థపై పిటిషనర్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ముందస్తు బెయిల్ పిటిషన్‌కు విచారణార్హత లేదన్నారు. ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని కోరారు.

అరెస్టు నుంచి రక్షణ కల్పించండి: పిటిషనర్

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది టి. నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఏప్రిల్ 4 వరకు పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయని, 5న పిటిషనర్‌ను అరెస్టు చేసే ప్రమాదం ఉందన్నారు. కేసులో నిందితుడిగా ఉన్న బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డి ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించారని ఉందని చెప్పారు. వాస్తవాలు చెప్పకుండా దర్యాప్తు అధికారి కోర్టును తప్పుదోవపట్టిస్తున్నారని, ఆయనపై కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభించాలని కోరారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులు గత ప్రభుత్వ హయాంలో పెట్టిన కేసుల్లో నిందితులు కాకపోయినా హైకోర్టు నుంచి రక్షణ పొందారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీలోని లోపాలకు ఎంపీని బాధ్యుడిని చేయడం సరికాదన్నారు. అరెస్టు చేస్తారనే పిటిషనర్ ఆందోళన సహేతుకమైనదేనని, ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇరువైపుల వాదనలు ముగియడంతో న్యాయమూర్తి 3న నిర్ణయం వెల్లడిస్తామని ప్రకటించారు.

అవినాశ్‌రెడ్డితో నాకు సంబంధాల్లేవ్!

» ఉన్నట్లు రుజువు చేస్తే తల నరుక్కుంటా

వివేకా పీఏ కృష్ణారెడ్డి స్పష్టీకరణ




పులివెందుల, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి డైరెక్షన్‌లో తాను యాక్షన్ చేస్తున్నానని అంటున్నారని.. ఆయనతో తనకు సంబంధాలు ఉన్నాయని గానీ.. ఆయనతో తాను టచ్‌లో ఉన్నట్లు గానీ నిరూపిస్తే తల నరుక్కుంటానని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి పీఏ ఎంవీ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన పులివెందుల ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. వివేకా హత్య కేసులో సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్ తనను తీవ్రంగా కొట్టారని.. సునీత, రాజశేఖర్‌రెడ్డి చిత్రహింసలు పెట్టారని పులివెందుల కోర్టులో ఇచ్చిన ప్రైవేట్ కంప్లయింట్ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారని.. నాటి పులివెందుల సీఐ రాజు రెండు సార్లు తన వద్దకు వచ్చి 23 పేజీల స్టేట్‌మెంట్ రికార్డు చేస్తే.. ఏఎస్పీ రాజేశ్వర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి రికార్డు చేశారని రాశారని.. వారికేం సంబంధముందని ప్రశ్నించారు. 'నన్ను కొట్టలేదని రామ్‌సింగ్, సునీత, రాజశేఖర్‌రెడ్డి కాణిపాకంలో గానీ, తిరుపతిలో గానీ.. వారు చెప్పే ఏ చర్చిలో అయినా ప్రమాణం చేస్తే ప్రైవేట్ కంప్లయింట్ వెనక్కి తీసుకుంటా..' అని స్పష్టంచేశారు.

నా సెల్‌ఫోన్ పోయింది..!

» 'అవినాశ్ యూత్' వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ పవన్

» సునీల్ యాదవ్ ఫిర్యాదుపై పోలీసుల విచారణ



పవన్‌కుమార్

పులివెందుల,మార్చి 26 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి ఏ-2 సునీల్ యాదవ్ ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి అనుచరుడు, 'వైఎస్ అవినాశ్ యూత్' వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ పవన్‌కుమార్‌ను పులివెందుల పోలీసులు విచారించారు. ఇటీవల విడుదలైన 'హత్య' సినిమాలో తన తల్లిని కించపరిచేలా చిత్రీకరించారని, వాటిని పవన్‌కుమార్ సహా కొందరు వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని సునీల్ యాదవ్ ఫిర్యాదు చేయడం.. పవన్ సహా ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేయడం తెలిసిందే. మంగళవారం రమ్మని అతడికి 41ఏ నోటీసులివ్వగా.. హాజరు కాలేదు. విచారణ సమయంలో తనను పోలీసులు చిత్రహింసలు పెట్టినట్లు పవన్ మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు చెప్పడాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణించి.. తనను టార్చర్ పెడతారన్న భయంతో పవన్ రాలేదని సమాచారం. అయితే బుధవారం రావాలని పోలీసులు నోటీసులివ్వగా, అతడు పులివెందుల అర్బన్ పోలీసుస్టేషన్‌కు వచ్చాడు. పోస్టులు పెట్టడానికి వాడిన మొబైల్ ఫోన్ ఇవ్వాలని పోలీసులు పదేపదే అడిగారు. అది పోయిందని, తన వద్ద లేదని పవన్ చెప్పాడు. అతడిని పంపించి వేశారు. 30న ఇంకోసారి విచారణకు రావాలని చెప్పినట్లు అర్బన్ సీఐ నరసింహులు తెలిపారు.

పోలవరం నిర్వాసితులకు మరో 6,270 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)

తేల్చిచెప్పారు. అటు నిర్మాణ పనులు కొనసాగిస్తూనే.. సహాయ పునరావాస ప్యాకేజీ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగానే ఆయన సారథ్యంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక.. రూ.1,000 కోట్లను నేరుగా నిర్వాసిత లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసింది. ఇప్పుడు 41.15 మీటర్ల కాంటూరులో భూసేకరణ, సహాయ పునరావాసం, నగదు చెల్లింపుల కోసం రూ.6,270 కోట్లు విడుదల చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. 38,060 నిర్వాసిత కుటుంబాలకుగాను ఇప్పటివరకు 14,469 కుటుంబాలకు సహాయ పునరావాసం కల్పించారు. 2027 డిసెంబరులోపు ప్రాజెక్టును పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నందున ఆ లోపు మిగిలిన నిర్వాసిత కుటుంబాలకూ సాయం అందించాలని చంద్రబాబు ఆదేశించారు. దీంతో రూ.6,270 కోట్లను గరిష్ఠంగా మూడు విడతల్లో నేరుగా ఖాతాల్లో జమచేయాలని జలవనరుల శాఖ సంకల్పించింది. మరోవైపు.. సీఎం గురువారం పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. ఉదయం 10.45 గంటలకు హెలికాప్టర్లో ప్రాజెక్టు స్థలికి చేరుకుంటారు. 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అక్కడే ఉంటారు. రూ.990 కోట్ల వ్యయంతో చేపట్టిన డయాఫ్రం వాల్ పనులను, ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలను పరిశీలిస్తారు. సహాయ పునరావాస కార్యక్రమాలపైనే ప్రత్యేకంగా సమీక్షిస్తారు. కాంట్రాక్టు సంస్థలు, ఇంజనీర్లతో సమీక్ష జరుపుతారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లను జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం రాత్రి ప్రాజెక్టు స్థలి వద్ద పరిశీలించారు. అధికారులతో చర్చించారు. వాస్తవానికి 2014-19 కాలంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే పోలవరం పనులు 71.93 శాతం పూర్తికాగా.. నిర్వాసితులకు రూ.6 వేల కోట్లు అందించారు. 2019-24 మధ్య సహాయ పునరావాసాన్ని జగన్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కేంద్రం నిధులిస్తేనే మీకిస్తానంటూ జగన్ నిర్వాసితుల సమక్షంలోనే చేతులెత్తేసిన సంగతి తెలిసిందే.

78.56 శాతం పనులు పూర్తి..

ఐదేళ్లు మూలనపడిన పోలవరం పనులను చంద్రబాబు ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోంది. ఇప్పటిదాకా 78.56 శాతం పూర్తయ్యాయి. 2019 నాటికి 71.93 శాతం మేర పూర్తయిన ప్రాజెక్టు పనులు.. తర్వాతి ఐదేళ్లలో 3.84 శాతమే అయ్యాయి. మళ్లీ చంద్రబాబు సీఎం అయ్యాక 2024 జూన్ నుంచి 2025 ఫిబ్రవరి నాటికి.. అంటే 89 నెలల్లోనే 2.78 శాతం పనులు పూర్తయ్యాయి. హెడ్‌వర్క్స్ పనులు 76 శాతం, కుడి కాలువ పనులు 93 శాతం, భూసేకరణ, సహాయ పునరావాసం 25 శాతం మేర జరిగాయి. ముఖ్యంగా డయాఫ్రం వాల్ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. గత నెల 18న వీటిని ప్రారంభించగా.. డిసెంబరునాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఈ వాల్ మొత్తం పొడవు 1396.60 మీటర్లు కాగా.. ఇప్పటికి 158.20 మీటర్లు నిర్మించారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, **Editor : N.Rahul Kumar,** RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder :** K.L.N. Prasad.